జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 31, డిసెంబర్ 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం



## రాష్ట్రానికి మరో రూ.1,82,162 కోట్ల పెట్టుబడులు

- 2,63,411 మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు
- క్లీన్ ఎనర్జీ పాలసీతో క్యూ కడుతున్న సంస్థలు
- ఎస్ఐపీబీ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదం

**అమరావతి,మహానాడు:** రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు పెద్దఎత్తున వస్తున్న సంస్థలకు భూకేటాయింపులతో సహా మౌలిక వసతులను శరవేగంగా కల్పించాలని, అదేవిధంగా ఒప్పందం ప్రకారం నిర్దిష్ట సమయంలోనే ప్రాజెక్టులు పూర్తయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

మిగతా.. 2లో

# ఆ పేషీలో ఆయనదే 'రెవిన్యూ'

- కీలక శాఖ పేషీలో ఆయనదే ఇష్టారాజ్యం
- కూటమి నేతలకు తలనొప్పి సృష్టిస్తున్న ఓ అధికారి
- కూటమి నేతలపై నోటిదూలతో బుసలుకొడుతున్న 'నాగ'రాజు
- 'యువమంత్రి పేషీ' మద్దతు ప్రచారంతో హవా
- ఎమ్మెల్యే పీఏలపై మర్యాద లేకుండా నోరుపారేసుకుంటున్న వైనం
- మండిపడుతున్న కూటమి నేతలు
- ఓఎస్డీకి ఫిర్యాదు చేస్తున్న నేతలు
- నేతలతో మర్యాదగా మాట్లాడుతున్న ఓఎస్డీ
- మాజీ ఐఏఎస్ అయినా కనిపించని గర్వం
- అందుకు భిన్నంగా అంతా తానై నడిపిస్తున్న ఓ అధికారి
- సబ్ రిజిస్ట్రార్ల బదిలీలో ఆయనదే హవా
- మంత్రిగారికి ఏమీ తెలియదు.. అంతా మనమేనంటున్న అధికారి
- మంత్రి గారి బంధువు మద్దతునే రెచ్చిపోతున్నారన్న విమర్శలు
- మంత్రి గారి 'మంచి చెడ్డా' ఆయనే చూసుకుంటారన్న ప్రచారం
- ఆ పేషీకి వెళ్లాలంటేనే హడలిపోతున్న కూటమి నేతలు
- 'అనగన'గా సచివాలయంలో ఓ పేషీ కథ




(మార్తి సుబ్రహ్మణ్యం)

అది రాష్ట్ర ఖజానాకు కాసులు కురిపించే కీలక శాఖ. బడ్జెట్‌లో సింహభాగం ఆదాయం ఆ శాఖదే. మరి అంత కీలకశాఖ మంత్రి పేషీలో పనిచేసే అధికారులు ఎంత జాగ్రత్తగా వ్యవహరించాలి? వచ్చిన వారితో ఎంత మర్యాదగా మాట్లాడాలి? ఎంత ఒళ్లు దగ్గర పెట్టుకుని బాధ్యతాయుతంగా ఉండాలి? కానీ అందుకు భిన్నంగా.. ఆ శాఖ తన సొంత మామగారి జాగీరులా అనుకుని నోరుపారేసుకుంటే నష్టపోయేది ఎవరు? అప్రతిష్ఠపాలయ్యేది ఎవరు? ప్రభుత్వమే కదా?!.. అవేమీ ఆలోచించకుండా అడ్డగోలుగా వ్యవహరిస్తున్న ఓ అధికారి.. ఇప్పుడు కూటమి ప్రజాప్రతినిధులు, నేతలకు తలనొప్పులు సృష్టిస్తున్నారు.

ఒక్కముక్కలో చెప్పాలంటే సదరు అధికారి, ఆ శాఖకు పెనుభారమయ్యారు. ఏరికోరి తెచ్చుకున్న ఆయన వ్యవహారం, ఇప్పుడు పేనుకు పెత్తనం ఇచ్చిన చందంగా మారింది. చివరాఖరకు అసలు తన శాఖ మంత్రికి ఏమీ తెలియదని, అంతా మనం చెప్పినట్లే నడవాలని చెప్పి సెల్ఫ్ ప్రమోషన్ చేసుకుంటున్నారట. దానితో ఆ నోటిదూల అధికారికి కొనసాగిస్తే మంత్రిగారికి శంక రగిరి మాన్యాలు ఖాయమన్నది సచివాలయ వర్గాల ఉవాచ.

ఏపీ సచివాలయంలో 'అనగన'గా ఓ పేషీ. అది రాష్ట్ర ఖజానాను పరిపుష్ఠం చేసే కీలకశాఖ. పొలం పంచాయతీ నుంచి.. రిజిస్ట్రేషన్ల వరకూ అంతా ఆ శాఖనే చూసుకుంటుంది. అలాంటి కీలకశాఖ పేషీలో అదే శాఖలో మరో విభాగం నుంచి వచ్చి, కీలక అధికారిగా చేరిన ఆయన.. ఇప్పుడు 'యువనేత పేషీ ' అండ ఉందన్న పేరుతో, రెచ్చిపోతుండటం కూటమి ప్రజాప్రతినిధులు, నాయకులకు శిరోభారంగా మారిందట. వివిధ కేసులకు సంబంధించి తలెత్తే సందేహాల నివృతి కోసం ఆ పేషీకి వచ్చి, ఆయనను సంప్రదించే కూటమి ప్రజాప్రతినిధులు, వారి పీఏలు, నాయకులను.. సదరు అధికారి తన నోటిదురుసుతో హడలెత్తిస్తున్నారట.

ప్రధానంగా రిజిస్ట్రేషన్, భూములకు సంబంధించి స్థానిక అధికారులు వేసే కొర్రీలపై తమ సందేహాలు వ్యక్తం చేసి, వాటికి పరిష్కారమార్గం సూచించమంటూ సహజంగా ఎమ్మెల్యేలు, పార్టీల నాయకులు.. ఆ శాఖ పేషీలోని ఓఎస్డీ, పీఏ, పీఎస్‌లను సంప్రదిస్తుంటారు. తమ వద్దకు వచ్చిన వారి సమస్య అంత క్లిష్టమైనది కాదు. అది జిల్లా, డివిజన్ స్థాయిలోనే పరిష్కారమయ్యేదయితే.. వారే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి, ఫలానా సెక్షన్, ఫలానా చట్టం ప్రకారం ఆ పనిచేయమని సూచిస్తుంటారు. ఇది సహజంగా ఏ ప్రభుత్వంలో అయినా జరిగే ప్రక్రియనే.

ఎమ్మెల్యేలు స్వయంగా మంత్రి వద్దకు వచ్చి, ఆ సమస్యలను ప్రస్తావించినప్పటికీ, మంత్రులు స్పందించి.. పేషీలోని అధికారులను పిలిచి, అదేదో చూడమని చెబుతుండం కూడా అంతే సహజం. విధాన నిర్ణయమైతే దానిని మంత్రికూడా ఏమీ చేయలేరు. అది ప్రభుత్వ స్థాయిలో తీసుకోవలసిన నిర్ణయమని చెప్పి పంపించేస్తుంటారు.

మిగతా.. 2లో



## ప్రజాభిప్రాయానికి తగ్గట్టే రాష్ట్రంలో పాలన

- అధికారులు తమ పనితీరుతో మెప్పించాలి
- ఆర్టీజీఎస్ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**అమరావతి,మహానాడు:** ప్రజాభిప్రాయానికి పెద్దపీట వేస్తూ రాష్ట్రంలో పాలన కొనసాగించాలని, అధికారులు తమ పనితీరుతో ప్రజల్ని మెప్పించాలని, అప్పుడే ప్రజారంజక పాలన సాకారమవుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల అమలుపై ఎప్పటికప్పుడు ప్రజాభిప్రాయ సేకరించి అందుగుతగ్గట్టు అధికారులు తమ పనితీరును మెరుగుపరుచుకోవాలని సూచించారు. సోమవారం

మిగతా.. 9లో



## అన్ని కార్యక్రమాల్లో ప్రభుత్వ భాగస్వామిగా ఉంటాం

- మైక్రోసాఫ్ట్ కార్పొరేషన్ ప్రెసిడెంట్ సత్య నాదెళ్ల
- నైపుణ్యాభివృద్ధి.. మౌలిక వసతుల పెంపుపై సీఎం దార్శనికతకు కితాబు
- సత్య నాదెళ్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ

**హైదరాబాద్,మహానాడు:** తెలంగాణ ప్రభుత్వం చేపట్టే అన్ని కార్యక్రమాల్లో భాగ స్వామిగా ఉండాలనే తమ నిబద్ధతను కొనసాగిస్తామని మైక్రోసాఫ్ట్ కార్పొరేషన్ ప్రెసిడెంట్ సత్యనాదెళ్ల తెలిపారు.

మిగతా.. 9లో

# గోదావరి జలాలతో తెలుగుతల్లికి జలహారతి


- నదుల అనుసంధానం ఏపీకి గేమ్ ఛేంజర్
- మూడేళ్లలో బనకచర్లకు గోదావరి జలాలు
- మూడు నెలల్లో డీపీఆర్, టెండర్లు - హైబ్రీడ్ విధానంలో పనులు
- ముఖ్యమంత్రి చంద్రబాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్

**అమరావతి,మహానాడు:** గోదావరి జలాలను బనకచర్లకు తరలించి తెలుగుతల్లికి జలహారతి ఇవ్వడం తన జీవితాశయమని, ఇది పూర్తైతే ఏపీకి గేమ్ ఛేంబర్ అవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. చరిత్ర తిరగరాసే ఈ ప్రాజెక్టు పూర్తయితే రాష్ట్రంలో కరవు అనే మాట వినబడదన్నారు. నదుల అనుసంధానంతో భావి తరాలకు నీటి సమస్య ఉండదని చెప్పారు.

గోదావరి జలాలను బనకచర్లకు తరలించే అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. స్వర్ణాంధ్ర విజన్-2047 డాక్యుమెంట్‌లో పది సూత్రాల్లో నీటి భద్రతకు ప్రాధాన్యత ఇచ్చామన్నారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయ్యేవరకూ సీమకు నీళ్లివ్వాలనే ఆలోచన ఎవరూ చేయలేదు.

నాటి ప్రధాని ఇందిరాగాంధీ సమక్షంలో ఒక ఒప్పందం జరిగిందని, ఆ సందర్భంలో శ్రీశైలం నుంచి తెలుగుగంగ ప్రాజెక్టు ద్వారా తమిళనాడుకు కెనాల్ నీరివ్వడానికి తాను సిద్ధంగా ఉన్నామని అన్నారని గుర్తు చేశారు. తెలుగుగంగ ద్వారా రాయలసీమ, తమిళనాడుకు నీరిచ్చిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు.


మిగతా.. 2లో





03

కేంద్ర నిధులతో పోలీస్ శాఖ అభివృద్ధి



03

కాంగ్రెస్ శవ రాజకీయాలు సిగ్గుచేటు



10

అల్లు అర్జున్‌ను ఒంటరిని చేశారు



## ఫిబ్రవరి 1వ తేదీ నుండి భూమి రిజిస్ట్రేషన్ విలువలు పెంపు

- గ్రోత్ సెంటర్ల ఆధారంగానే పెంపుదల
- సగటున 15 నుండి 20 శాతం వరకు పెంపు
- చరిత్రలో మొదటిసారిగా కొన్ని ప్రాంతాల్లో తగ్గింపు
- రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్

**తాడేపల్లి,మహానాడు:** ఫిబ్రవరి 1వ తేదీ నుండి భూమి రిజిస్ట్రేషన్ విలువలు పెరుగుతాయని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఏఏ ప్రాంతంలో ఎంతెంత పెంచాలి, ఎక్కడ తగ్గించాలి అనే అంశాలపై పూర్తి నివేదికను జనవరి 15వ తేదీ కల్లా ఇవ్వాల్సిందిగా అధికారులను ఆదేశించినట్లు చెప్పారు.

రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖపై తాడేపల్లి ఐజీ కార్యాలయంలో సోమవారం మంత్రి అనగాని సత్యప్రసాద్ సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన విచ్చల విడి అప్పుల భారం నుండి రాష్ట్రంఇప్పుడిప్పుడే కోలుకోం టోందని, అయితే రాష్ట్రానికి

మిగతా.. 9లో

## థ్యాంక్స్.. బాబుగారూ!

- తెలంగాణ ప్రజాప్రతినిధుల టీటీడీ సిఫార్సు లేఖలపై ఏపీ సర్కారు సానుకూల నిర్ణయం
- చంద్రబాబుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృతజ్ఞతలు

**హైదరాబాద్, మహానాడు:** కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామివారి దర్శనానికి తిరుమల తిరుపతి దేవస్థానంలో తెలంగాణ ప్రజాప్రతినిధుల విజ్ఞాపన లేఖలను అనుమతించడానికి ఆదేశాలి




చ్చిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలియజేశారు. తిరుమల శ్రీవారి ఆలయంలో దర్శనాలకు

మిగతా.. 2లో

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ మంగళవారం 31, డిసెంబర్ 2024

# నింగికెగసిన పీఎస్ఎల్వీ- సీ 60

### ప్రయోగం విజయవంతం



శ్రీహరికోట: పీఎస్ఎల్వీ సీ 60 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. శ్రీహరికోటలోని సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ నుంచి పీఎస్ఎల్వీ సీ 60ని సోమవారం రాత్రి 10 గంటల 15 సెకన్లకు మొదటి ప్రయోగ వేదిక నుంచి నింగిలోకి దూసుకు వెళ్లింది. అంతరిక్షంలోనే వ్యోమనౌకలను డాకింగ్, అన్ డాకింగ్ చేయగల సాంకేతిక అభివృద్ధే లక్ష్యంగా ఈ ప్రయోగం చేపట్టారు.

భూ ఉపరితలం నుంచి 470 కిలోమీటర్ల ఎత్తున వృత్తాకార కక్ష్యలో 2 వ్యోమ నౌకలు స్వతంత్రంగా ఏకకాలంలో డాకింగ్ అయ్యేలా ప్రణాళిక సిద్ధం చేశారు. చంద్రుడిపై వ్యోమగామిని దించడం, జాబిల్లి నుంచి మట్టిని తీసుకురావడం, సొంత అంతరిక్ష కేంద్రం నిర్మించాలన్న భారత్ కల సాకారం కావాలంటే, వ్యోమనౌకల డాకింగ్, అన్ డాకింగ్ సాంకేతికత ఎంతో అవసరమని ఇస్రో పేర్కొంది. ఈ ప్రయోగం విజయవంతమైతే, ఈ సాంకేతికతను కలిగిన నాలుగో దేశంగా భారత్ నిలవనుంది. ఇప్పటికే అమెరికా, రష్యా, చైనా దేశాలు ఈ సాంకేతికతను కలిగి ఉన్నాయి. పీఎస్ఎల్వీ సీ 60 రాకెట్ బరువు 229 టన్నులు, ఎత్తు 44.5 కిలోలు. 440 కిలోల బరువు ఉండే ఛేజర్, టార్గెట్ ఉపగ్రహాలతో పాటు, 24 బుల్లి ఉపగ్రహాలని నింగిలోకి పీఎస్ ఎల్వీసీ – 60 రాకెట్ చేర్చనుంది.

ఛేజర్, టార్గెట్ ఉపగ్రహాలు రెండేళ్ల పాటు సేవలు అందించనున్నాయి. డాకింగ్ సంక్లిష్ట సాంకేతిక పరిజ్ఞానంతో రోధసీలో ఛేజర్, టార్గెట్ ఉపగ్రహాలని అనుసంధానం చేసేలా శాస్త్రవేత్తలు వీటిని డిజైన్ చేశారు.

# ఆ పేషీలో ఆయనదే 'రెవిన్యూ'

(మొదటిపేజీ తరువాయి..)

ఇది రెగ్యులర్‌గా సెక్రటేరియేట్‌కు వెళ్లి, మంత్రుల పేషీకి వెళ్లేవారికి నిరంతరం ఎదురయ్యే అనుభవమే. కానీ రాష్ట్ర ఖజానాకు కాసులు కురిపించే ఆ శాఖ మంత్రి పేషీలోని ఓ అధికారి మాత్రం.. అడ్డగోలుగా మాట్లాడి కూటమి ప్రజాప్రతినిధుల ఆగ్రహానికి, అసంతృప్తికి గురవుతున్నారు. తన వద్దకు వచ్చే ఎమ్మెల్యేలు, వారి పీఏలు, పార్టీ నాయకులతో కటువుగా మాట్లాడుతూ, ఇక్కడకెందుకు వస్తున్నారని నోరు పారేసుకోవడంతో ప్రజాప్రతినిధులు మనస్తాపానికి గురవుతున్నారట. ఇటీవల సంస్థ రిజిస్ట్రేషన్‌కు సంబంధించి ఎదురయిన ఓ సమస్యను ఆయన దృష్టికి తీసుకువెళ్లి..పరిష్కారమార్గం కోరిన సందర్భంలో, సదరు అధికారి వారిపై ఇంతెత్తున ఎగిరిపడి నోరు పారేసుకున్నారట. 'వాడెవడో ఏదో చెబితే మీరు వచ్చి నన్ను అడిగితే నాకేం సంబంధం? ఆవిధంగా నేనెందుకు రాసిస్తాను? వాడికి చట్టం తెలియకుండానే మిమ్మల్ని నా దగ్గరకు పంపించాడా' అంటూ నోరుపారేసుకున్నారట.

సీన్ కట్ చేస్తే.. అదే పేషీలో రిటైరయిన ఓ ఐఏఎస్ అధికారి ఓఎస్డీగా ఉన్నారు. ఆయన మాత్రం నిదానంగా మాట్లాడి, తన వద్దకు వచ్చే ప్రతినిధులు, వారి పీఏలు, నాయకుల సందేహాలు సావధానంగా విని, వాటిని పరిష్కస్తారన్న పేరుంది. వీలైతే తన స్థాయిలోనే ఆ సమస్యలను పరిష్కరించి పంపిస్తున్నారు. అయితే చాలామంది తెలియక.. ముందు సదరు 'నోటిదూల అధికారి' వద్దకు వెళ్లి, అవమానాల పాలవుతున్నారన్న ప్రచారం సచివాలయ వర్గాల్లో జోరుగా వినిపిస్తోంది.

నిజానికి ఆయన అదే శాఖకు చెందిన మరో విభాగంలో, గుంటూరు జిల్లాలో పనిచేసిన అధికారి. కూటమి అధికారంలోకి రావడంతో కులాన్ని అడ్డుపెట్టుకుని, రాష్ట్రానికి రెవిన్యూ కురిపించే శాఖ పేషీలో చేరారు. పైగా తనకు 'యువమంత్రి పేషీ' మద్దతు ఉందని ప్రచారం చేసుకుంటున్నారట. దానితో ఎమ్మెల్యేలు,నాయకులు కూడా.. మనకెందుకొచ్చిన పంచాయితీలే అని ఆయనకు భయపడి, ఫిర్యాదు చేసేందుకు భయపడు తున్నారట. అయితే ఆయన నోటిదూల వ్యవహారంపై ఎమ్మెల్యేలు, తమ పార్టీ నాయకుల ముందు బాహాటంగానే చర్చిస్తున్నాని తెలుస్తోంది. అటు సచివాలయ వర్గాలు మాత్రం ఆయన నోటి దూలపై వింతగా చర్చించుకుంటున్నారు.

ప్రభుత్వంలో ఉన్న కులాన్ని అడ్డుపెట్టుకుని ఆ స్థానంలోకి వచ్చిన ఆయన.. దానిని కాపాడుకునే బదులు, ప్రభుత్వానికే అప్రతిష్ఠ తెచ్చే చర్యలకు పాల్పడుతుండటం అటు సొంత సామాజిక వర్గ నాయకులకూ రుచించడం లేదట. కానీ సదరు శాఖ మంత్రి ఇమేమీ పట్టకుండా నాన్ సీరియస్‌గా వ్యవహరిస్తున్నారని, అన్నీ లైట్ తీసుకుని బిందాస్‌గా తన పని తాను చేసుకుపోతున్నారన్న విమర్శలు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకుల నుంచి వినిపిస్తున్నాయి.

పైగా తన శాఖ మంత్రికి ఏమీ తెలియదని, తాను ఏది చెబితే అదే ఫైనల్ అంటూ తన పరువు తీస్తున్నా.. సదరు మంత్రి గారు నిమ్మకునీరెత్తినట్లు ఉంటున్నారట. శాఖకు సంబంధించిన సర్వీస్ మ్యాటర్లు, బదిలీల ఫైళ్లు మంత్రికి చేరే ముందు.. సదరు అధికారిని కలసి సంతృప్తి పరిస్తేగానీ, ఆ ఫైలు మంత్రిగారి వద్దకు చేరదన్న ప్రచారం సచివాలయ వర్గాల్లో లేకపోలేదు. మంత్రి దృష్టికి వచ్చిన సమస్యలకు సంబంధించిన ఫైలు పరిష్కరించకుండా, తనను 'సంతృప్తి పరిస్తేనే' ఫైలుపై కొర్రీలు వేయకుండా పంపుతారన్న ప్రచారం కూడా జోరుగా సాగుతోంది.

మంత్రికి సంబంధించిన కీలక వ్యక్తులు, ఆయన నియోజక వర్గ వ్యవహారంలో చక్రం తిప్పే బంధువుల సహకారంతోనే, సదరు అధికారి రెచ్చిపోతున్న వైనం.. ఓటమి ఎరుగని ఆ మంత్రికి తెలుసో, తెలియదో అర్థంకావడం లేదంటున్నారు. పైగా మంత్రికి సంబంధించిన 'మంచి చెడ్డ'లన్నీ తానే చూసు కుంటానన్న ప్రచారం, సచివుడికి సమస్యలు సృష్టించక మానదని హెచ్చరిస్తున్నారు. గుంటూరులో పనిచేసినప్పుడు ఓ మహిళా అధికారితో అమర్యాదగా వ్యవహరించిన వైనం రచ్చవ దంతో చల్లగా సచివాలయానికి చేరారని సచివాలయ వర్గాలు చెబుతున్నాయి. ఇటీవల జరిగిన సబ్ రిజిస్ట్రార్ల బదిలీలో సారు గారు 'సెపరేటు'గా వ్యవహరించి, తనను 'సంతృప్తి'పరిచిన వారికి కావలసిన చోట పోస్టింగు ఇప్పించారన్న ప్రచారం కూడా లేకపోలేదు.

# థ్యాంక్స్.. బాబుగారూ!

(మొదటిపేజీ తరువాయి..)

తెలంగాణ రాష్ట్ర ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలను అనుమతించాలని నిర్ణయం తీసుకున్నామని తెలియజేస్తూ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలంగాణ ముఖ్యమంత్రి కి ప్రత్యుత్తరం రాశారు. తెలంగాణ ప్రజలకు తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారితో వందల సంవత్సరాలుగా విడదీయరాని ఆధ్యాత్మిక అనుబంధం ఉందని, తెలంగాణ నుంచి ప్రతి రోజూ వేలాది భక్తులు స్వామివారిని దర్శించుకుంటున్నారని, ఈ సంఖ్య ప్రతి ఏటా పెరుగుతూనే ఉందని రేవంత్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి రాసిన లేఖలో గుర్తుచేశారు. గత సంప్రదాయం ప్రకారం తెలంగాణకు చెందిన ప్రజాప్రతినిధులు ఇచ్చే విజ్ఞాపనల మేరకు స్వామి వారి దర్శనానికి, ఆర్జిత సేవలకు అవకాశం కల్పించాలని రేవంత్ రెడ్డి చంద్రబాబు నాయుడు కి రాసిన లేఖలో కోరారు.

శ్రీవారి దర్శనానికి అనేక రాష్ట్రాల నుంచి వచ్చే సామాన్య భక్తుల సౌకర్యం, రద్దీ, సులభంగా దర్శనం కలిగించడం వంటి అంశాలను పరిగణలోకి తీసుకుని, తెలుగు జాతి సత్సంబంధాల నేపథ్యంలో తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలపై అనుమతులు మంజూరు చేయాలని ఆదేశాలు ఇచ్చినట్టు చంద్రబాబు నాయుడు రాసిన లేఖలో పేర్కొన్నారు.

ప్రతి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ నుంచి ప్రతివారం ఏదైనా రెండు రోజుల్లో (సోమవారం నుంచి గురువారం వరకు) వీఐపీ బ్రేక్ దర్శనం (రూ.500/– టికెట్) కొరకు రెండు లేఖలు, స్పెషల్ ఎంట్రీ దర్శన్ (SED) (రూ.300/– టికెట్) కొరకు రెండు లేఖలు స్వీకరించబడతాయని పేర్కొన్నారు. ప్రతి లేఖతో ఆరుగురు భక్తుల వరకు దర్శనానికి సిఫారసు చేయొచ్చని చంద్రబాబు నాయుడు రాసిన లేఖలో పేర్కొన్నారు.

# గోదావరి జలాలతో తెలుగుతల్లికి జలహారతి

(మొదటిపేజీ తరువాయి..)

### 90 శాతం ప్రాజెక్టులు నిర్మించిన ఘనత టీడీపీదే

ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ, ఏపీలో ఉన్న 90 శాతం ప్రాజెక్టులు ప్రారంభించి పూర్తిచేసిన ఘనత టీడీపీది. గండికోట, కండలేరు, సోమశిల ఇలా అనేక ప్రాజెక్టులు నిర్మించాం. 2014 రాష్ట్ర విభజన సమయంలో నాటి కేంద్ర ప్రభుత్వం పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించింది. తెలంగాణలోని 7 మండలాలను ఏపీకి ఇస్తేనే నేను ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తానని ప్రధాని మోదీకి చెప్పగా 7 మండలాలను ఏపీలో కలుపుతూ ఆర్డినెన్స్ తెచ్చారు. నీటి విషయంలో ఎన్టీఆర్ ముందుచూపుతో ఆలోచన చేశారు. వెలుగొండ ప్రాజెక్టుకు పునాదిరాయి వేశాను. ఉత్తరాంధ్రలో తోటపల్లి ప్రారంభించి పూర్తిచేశాను.



### 80 లక్షల మందికి తాగునీరు...
### 7.5 లక్షల ఎకరాలకు నీరు

గోదావరి నుంచి సముద్రంలోకి వృధాగా పోయే 3 వేల టీఎంసీల నీటిలో 300 టీఎంసీల నీటిని ఒడిసిపట్టడమే ఈ ప్రాజెక్టు చేపట్టడం వెనుక ముఖ్య ఉద్దేశం. ఈ ప్రాజెక్టు పూర్తైతే 80 లక్షల మందికి తాగునీరు, 7.5 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు సాగులోకి వస్తుంది. మూడు దశల్లో బనకచర్ల ప్రాజెక్టు పూర్తి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాము. పోలవరం నుంచి కృష్ణా నదికి నీరు మళ్లించడం మొదటి దశ కాగా, రెండోదశలో బొల్లాపల్లి జలాశయం నిర్మించి నీళ్లు తరలిస్తాము.

మూడోదశలో బొల్లాపల్లి రిజర్వాయర్ నుంచి బనకచర్లకు నీటిని మళ్లిస్తాము. గోదావరి నీటిని కృష్ణా నదికి దాని నుంచి నాగార్జున సాగర్ కుడి కాలువ ద్వారా బొల్లాపల్లి రిజర్వాయర్‌కు అక్కడి నుంచి బనకచర్ల హెడ్ రెగ్యులేటర్‌కు తరలిస్తాము. ఈ ప్రాజెక్టు పూర్తైతే రాయలసీమ రతనాలసీమగా మారుతుంది. పెన్నా నది ద్వారా నెల్లూరుకు నీరు ఇవ్వొచ్చు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేసి ప్రకాశం జిల్లాలో కరవును అరికట్టవచ్చు.

### రిజర్వాయర్‌ల నిర్మాణంతో నీటి సమస్యకు చెక్

ఉత్తరాంధ్రలో వర్షపాతం ఎక్కువగా ఉన్నా నీటి కొరత ఉంది. రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో కరవు వల్ల సాగు దెబ్బతింది. సకాలంలో నీళ్లు ఇవ్వగలిగితే రాయలసీమను రతనాలసీమగా మార్చవచ్చు. గతంలో అనంతపురంలో అతి తక్కువ తలసరి ఆదాయం ఉండేది. మా ప్రభుత్వంలో ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించడంతో తలసరి ఆదాయం 4–5 శాతానికి చేరింది. పట్టిసీమ రాకతో సకాలంలో పంట చేతికి అందుతోంది. 1970లో 371 టీఎంసీల నీరు 1994లో 5,959 టీఎంసీ నీరు 2024లో 4,114 టీఎంసీల నీరు సముద్రంలోకి పోయింది.

ఈ 50 ఏళ్లలో సగటున యేడాదికి 3 వేల టీఎంసీల నీరు గోదావరి నుంచి వృధాగా సముద్రంలోకి వెళ్తోంది. ఈసారి వరుణుడు కరుణించడం, ప్రభుత్వ యంత్రాంగం సమర్థవంతగా పనిచేయడంలో రాష్ట్రంలోని అన్ని రిజర్వాయర్లలో కలిపి 983 టీఎంసీలు నీటి నిల్వ ఉంది. ప్రస్తుతం రిజర్వాయర్ల నీటి సామర్థ్యం 729 టీఎంసీలుగా ఉంది. జనవరికి రిజర్వాయర్లలో 74 శాతం నీరు ఉండటం ఒక చరిత్ర. వర్షపు నీటిని సకాలంలో రిజర్వాయర్లకు పంపడంతో నీటిని నిల్వ చేయగలిగాము. నదుల అనుసంధానం చేసి ఎక్కడికక్కడ రిజర్వాయర్లు కడితే రాష్ట్రంలో నీటి సమస్య అనేదే ఉండదు.

### విధ్వంసమైన వ్యవస్థలను పునరుద్ధరిస్తున్నాం

గత పాలకుల అసమర్థత, అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రానికి తీరని నష్టం జరిగింది. విధ్వంసమైన వ్యవస్థలను పునరుద్ధరిస్తున్నాము. భావితరాలకు ఉపయోగపడే గోదావరి–బనకచర్ల ప్రాజెక్టుపై ప్రజల్లో చర్చ జరగాలి. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పాటు హైబ్రీడ్ విధానంలో ప్రైవేటు పార్టనర్ షిప్‌ను చేర్చే అంశాన్ని ఆలోచిస్తున్నాము. ఇప్పటికే ప్రాజెక్టు గురించి కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్‌కు వివరించాను. డీపీఆర్ పూర్తి చేసి 2–3 నెలల్లో టెండర్లు పిలుస్తాము. సకాలంలో నిధులు అందితే మూడేళ్లలో ఈ ప్రాజెక్టు పూర్తవుతుంది.

# రాష్ట్రానికి మరో రూ.1,82,162 కోట్ల పెట్టుబడులు

(మొదటిపేజీ తరువాయి..)

అధికారులను ఆదేశించారు

రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక రంగానికి ఇస్తున్న రాయితీలు, ప్రోత్సాహకాల ద్వారా మరింతగా పెట్టుబడులను ఆకర్షించాలని సూచించారు. సోమవారం సచివాలయంలో జరిగిన ఎస్ఐపీబీ సమావేశంలో రాష్ట్రంలో వివిధ సంస్థలు ఏర్పాటు చేయదలిచిన ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. మొత్తం 9 ప్రాజెక్టులు రాష్ట్రానికి కొత్తగా వస్తున్నాయని, వీటి ద్వారా రూ.1,82,162 కోట్ల పెట్టుబడులు రావడంతో పాటు రూ. 2,63,411 మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలుగుతాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.



### బీపీసీఎల్‌తో సహా ప్రతిష్టాత్మక సంస్థల రాక

భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బీపీసీఎల్) నెల్లూరు జిల్లా రామయ్యపట్నంలో 6 వేల ఎకరాల్లో రూ. 96,862 కోట్ల పెట్టుబడితో భారీ రిఫైనరీ ఏర్పాటు చేయనుందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. దీంతో 2,400 మందికి ఉపాధి కలుగనుందని చెప్పారు.

మొత్తం 9 మిలియన్ మెట్రిక్ టన్నులు సామర్థ్యంతో ఐదు బ్లాకుల్లో రానున్న ఈ ప్రాజెక్టులో టౌన్‌షిప్, లెర్నింగ్ సెంటర్, రిఫైనరీ, పెట్రోకెమికల్స్ యూనిట్స్, క్రూడ్ ఆయిల్ టెర్మినల్, గ్రీన్ హెచ్2, అడ్మినిస్ట్రేషన్ బ్లాకులు నిర్మిస్తారని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వచ్చే 20 ఏళ్లలో ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రానికి రూ. 88,747 కోట్ల ఆదాయం రానుందని తెలిపారు. అయితే 2029లోగా మొత్తం ప్రాజెక్టు పూర్తయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులకు నిర్దేశించారు.

### టీసీఎస్

విశాఖపట్నంలోని మిలీనియం టవర్స్‌లో 2,08,280 చదరపు అడుగుల విస్తీర్ణంలో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) రూ. 80 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. దీంతో 2 వేల మందికి ఉద్యోగాలు రానున్నాయి.

### ఆజాద్ మొబిలిటీ ఇండియా లిమిటెడ్

శ్రీ సత్యసాయి జిల్లా గుడిపల్లిలో ఆజాద్ మొబిలిటీ ఇండియా లిమిటెడ్ 70.71 ఎకరాల్లో మూడు దశల్లో వచ్చే ఆరేళ్లలో పూర్తయ్యేలా ఎలక్ట్రిక్ త్రీ వీలర్ ట్రక్కులు, బస్సులు, బ్యాటరీ ప్యాక్‌ల గ్రీన్ ప్రాజెక్టు ఏర్పాటు చేయనుంది. ఇందుకోసం ఈ సంస్థ రూ. 1,046 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. 2,381 మందికి ఉపాధి కలుగుతుంది.

### బాలాజీ యాక్షన్ బిల్డ్‌వెల్ ప్రైవేట్ లిమిటెడ్

అనకాపల్లి జిల్లా రాంబిల్లిలోని 106 ఎకరాల్లో రూ.1,174 కోట్లతో 1,500 మందికి ఉపాధి కలిగేలా బాలాజీ యాక్షన్ బిల్డ్‌వెల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఎండీఎఫ్/పర్టికల్ బోర్డు ప్లాంట్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ నెలకొల్పనుంది.

### క్లిక్ అయిన క్లీన్ ఎనర్జీ పాలసీ

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన క్లీన్ ఎనర్జీ పాలసీతో పలు సంస్థలు భారీ పెట్టుబడులతో రాష్ట్రానికి వస్తున్నాయి. కొత్తగా ఐదు సంస్థలు రూ. 83 వేల కోట్ల పెట్టుబడితో వివిధ ప్రాజెక్టులను రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్నాయి.

దీంతో కేవలం క్లీన్ ఎనర్జీ రంగంలోనే రెండున్నల లక్షల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలుగుతున్నాయి.

### ఏఎం గ్రీన్ అమ్మోనియా(ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్

ఏఎం గ్రీన్ అమ్మోనియా(ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ కాకినాడలో 592 ఎకరాల్లో 1 మిలియన్ మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో గ్రీన్ హైడ్రోజన్ ఆధారిత అమ్మోనియా మాన్యుఫాక్చరింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తోంది. రూ. 12,000 కోట్ల పెట్టుబడితో 2,600 మందికి ఉపాధి కలుగుతుంది.

### జాన్ కోకిరిల్ గ్రీన్‌కో హైడ్రోజన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్

జాన్ కోకిరిల్ గ్రీన్‌కో హైడ్రోజన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కాకినాడలో 40 ఎకరాల్లో 2 గిగావాట్ల సామర్థ్యం కలిగిన ఎలక్ట్రోలైజర్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్‌ను రూ. 2,000 వేల కోట్లతో స్థాపించనుంది. దీంతో 500 మందికి ఉపాధి కలుగుతుంది.

### టాటా పవర్ రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్

400 మెగావాట్ల సోలార్ పవర్ ప్రాజెక్టును టాటా పవర్ రెన్యూవబుల్‌ఎనర్జీ లిమిటెడ్ కర్నూలు జిల్లాలోని హొసూరు, పెద్ద హుల్తిలో 1,800 ఎకరాల్లో ఏర్పాటు చేయనుంది. ఇందుకోసం రూ. 2,000 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. 1,380 మందికి ఉపాధి కలుగుతుంది.

### క్లీన్ రెన్యూవబుల్ ఎనర్జీ హైబ్రిడ్ త్రీ ప్రైవేట్ లిమిటెడ్

వైఎస్సాఆర్ జిల్లాలోని మైలవరం, కొండాపురం అలాగే నంద్యాల జిల్లాలోని కొలిమిగుండ్లలో మొత్తం 1,080 ఎకరాల్లో 119 మెగావాట్ల విండ్ పవర్, 130 మెగావాట్ల సోలార్ హైబ్రీడ్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ ప్లాంట్ల ఏర్పాటుకు క్లీన్ రెన్యూవబుల్ ఎనర్జీ హైబ్రిడ్ త్రీ ప్రైవేట్ లిమిటెడ్ రూ. 2,000 కోట్ల పెట్టుబడులు పెడుతోంది. 650 మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు రానున్నాయి.

### రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్

రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ రాష్ట్రంలో తాజాగా 65 వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. రాష్ట్రమంతటా 5 లక్షల ఎకరాల్లో రెండున్నర లక్షల మందికి ఉపాధి కలిగేలా 11 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో 500 కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్లు ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్టు మొత్తం 2028 కల్లా పూర్తి కానుంది. దీని ద్వారా రాష్ట్రానికి రూ. 4,095 కోట్ల ఆదాయం రానుంది. నవంబర్ 19న జరిగిన ఎస్ఐపీబీ సమావేశంలో ఆమోదం తెలిపిన వివిధ ప్రాజెక్టుల పురోగతి గురించి కూడా ముఖ్యమంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు.

# వాహ్.. హుస్సేన్!

- దేవాలయానికి డైమండ్ కిరీటం ఇచ్చిన ముస్లిం కళాకారుడు
- 600 వజ్రాలతో అలంకరించబడిన వజ్ర కిరీటం
- 3,169 క్యారెట్ల బరువున్న ఒకే రూబీ స్టోన్‌తో తయారు చేయబడిన ప్రత్యేకమైన తలపాగా
- ఇది విష్ణువు 108 భూలోక నివాసాలలో ఒకటి
- ప్రపంచంలో ఇదే తొలి కిరీటం



శ్రీరంగం: హిందూ–ముస్లిం మతాల మధ్య ఘర్షణ, వాదనలు జరుగుతున్న ఈ విద్వేష కాలంలో.. ఓ ముస్లిం మతానికి చెందిన భరతనాట్య కళాకారుడు, ప్రపంచంలోని అత్యంత అరుదైన.. ఖరీదైన డైమండ్ రూబీని.. 600 వజ్రాలతో అలంకరించబడిన వజ్ర కిరీటాన్ని శ్రీరంగం రంగనాథ స్వామికి భక్తితో బహుకరించారంటే ఎవరైనా నమ్మగలరా? నె వ్వర్! కానీ ఇది నిజం. కావాలంటే మీరే చూడండి. హిందూమతం గొప్పతనం చాటే ఈ అద్భుతాన్ని విని తరించండి.

200 ఏళ్లుగా ఇలాంటి బహుమతిని ఎవరు ఇవ్వలేదు. తమిళనాడు తిరుచిరాపల్లి లోని శ్రీరంగం రంగనాథర్ ఆలయానికి భరతనాట్య కళాకారుడు జహీర్ హుస్సేన్.. 600 వజ్రాలతో అలంకరించబడిన వజ్ర కిరీటాన్ని విరాళంగా ఇచ్చారు.ఆలయ పూజారుల ప్రకారం, ఇది విష్ణువు యొక్క 108 భూలోక నివాసాలలో ఒకటి. ఈ కిరీటాన్ని అదే రోజు (డిసెంబర్ 11) ఆలయ ప్రధాన అర్చకుడు సుందర భట్టాకు అందజేశారు. 'ఇది 3,169 క్యారెట్ల బరువున్న ఒకే రూబీ స్టోన్‌తో తయారు చేయబడిన ప్రత్యేకమైన తలపాగా మరియు బంగారం మరియు పచ్చలు పొదిగినది. అలాగే దాదాపు 200 ఏళ్లుగా ఇలాంటి కిరీటాన్ని ఎవరూ ఆఫర్ చేయలేదని సమాచారం. కిరీటం మొత్తం ఒకే రూబీతో తయారు చేయబడింది. ప్రపంచంలో ఇదే తొలి కిరీటం' అని కళాకారుడు హుస్సేన్ అన్నారు. ఎనిమిదేళ్ల సుదీర్ఘ ప్రక్రియ తర్వాత ఈ తలపాగాను కళాకారుడు గోపాల్‌దాస్ తయారు చేశారు. అలాగే, ఈ రూబీ రాయిని కనుగొనడానికి మూడు సంవత్సరాలు పట్టింది. చివరకు రాజస్థాన్‌లో దొరికింది. ఇది సున్నితంగా సిద్ధం చేయాలి.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 31, డిసెంబర్ 2024

## డిజిటల్ మీడియాలో ..

# జయహో "మహానాడు"

# 2,85,450

## ఈ-పేపర్ పాఠకులకు సగర్వంగా సవినయంగా సెల్యూట్



మార్చి 1న ప్రారంభమైన మన
మహానాడు ప్రస్థానంలో కలిసి నడుస్తున్న,
మా అభిమాన పాఠకుల
అనుబంధానికి వందనం





సీనియర్ జర్నలిస్ట్
మార్తి సుబ్రమణ్యం
సంపాదక సారధ్యంలో





బోడపూడి సుబ్బారావు (BSR)
సారధ్యంలో



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 31, డిసెంబర్ 2024





# కేంద్ర నిధులతో పోలీస్ శాఖ అభివృద్ధి

- గ్రేహౌండ్స్, ఆక్టోపస్, సైబర్ సెక్యూరిటీ సంస్థలు నెలకొల్పుతాం
- పోలీస్ అకాడమీ(అప్పా) శాశ్వత భవనాల నిర్మాణానికి భూసేకరణ పూర్తి
- నేర నియంత్రణే లక్ష్యం.. పోలీసుల వసతులకు ప్రాధాన్యం
- జనవరి మొదటి వారంలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షాతో భేటీ
- పోలీసులకు అత్యాధునిక శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు
- రాష్ట్ర సచివాలయంలో ఎంపీ కేశినేని శివనాథ్‌తో కలిసి హెూంమంత్రి వంగలపూడి అనిత సమీక్ష

**అమరావతి:** కేంద్ర ప్రభుత్వ నిధులు రాబట్టి పోలీస్ శాఖ అభివృద్ధికి బాటలు వేస్తామని హెూంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రావలసిన బకాయిలు, నిధుల గురించి చర్చించినట్లు ఆమె పేర్కొన్నారు. పోలీస్, అగ్నిమాపక సేవలు, జైళ్లు, విపత్తునిర్వహణ, జిల్లా సైనిక సంక్షేమానికి సంబంధించిన కేంద్ర పథకాల నిధులు రాబట్టడంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించినట్లు స్పష్టం చేశారు.

కేంద్ర హెూంశాఖ పార్లమెంటరీ కమిటీలో సభ్యుడైన విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని)తో కలిసి సోమవారం రాష్ట్ర సచివాలయంలో హెూం, విపత్తు నిర్వహణ శాఖకు సంబంధించిన ఉన్నతాధికారులతో హెూంమంత్రి అనిత సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...టెక్నాలజీ పెరుగుతూ నిరంతరం నేర స్వరూపం మార్చుకుంటోన్న నేపథ్యంలో పోలీసులకు తగిన సదుపాయాలు, శిక్షణ కేంద్రాల ఏర్పాటుపై సమాలోచనలు జరిపినట్లు హెూంమంత్రి తెలిపారు. అందులో భాగంగా సాంకేతికతతో కూడిన గ్రేహౌండ్స్,ఆక్టోపస్,సైబర్ సెక్యూరిటీ వంటి కీలక సంస్థలను నెలకొల్పేందుకు కృషి చేస్తామన్నారు.

**కేంద్ర నిధులు, పోలీస్ శిక్షణ సంస్థలు రాబట్టడంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలం**

కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు సేకరించడం, పోలీసులకు కనీస సదుపాయాలు కల్పించడంపై గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం కనీసం దృష్టి పెట్టలేదని హెూంమంత్రి వంగలపూడి అనిత విమర్శించారు. ఏపీ పోలీస్ అకాడమీ (అప్పా)కు సంబంధించి కూటమి ప్రభుత్వంలో వేగంగా అడుగులు పడుతున్నాయని హెూంమంత్రి అన్నారు. శాశ్వత భవనాలు నిర్మించేందుకు వీలుగా స్థల సేకరణ ప్రక్రియను పూర్తి చేశామన్నారు. ఆక్టోపస్ ట్రైనింగ్ సెంటర్ నిర్మాణం కోసం ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం గొండపల్లి వద్ద 76 ఎకరాల భూమిని కేటాయించామన్నారు.

పోలీస్ ట్రైనింగ్ సెంటర్ (గ్రే హౌండ్స్) నిర్మాణ ప్రతిపాదన కోసం విజయనగరం జిల్లా కొత్తవలస మండలం రెల్లి గ్రామంలో 498.23 ఎకరాల భూమిని సేకరించామన్నారు. రాష్ట్ర పోలీసులకు శిక్షణనిచ్చే పీటీసీ లేకపోవడం వలన అనంతపురం జిల్లాలోని పోలీస్ ట్రైనింగ్ సెంటర్ (పీటీసీ)లో ఎస్ఐ స్థాయి ఆపై స్థాయి ఉద్యోగులకు శిక్షణనిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రూ హౌండ్స్ శిక్షణ కేంద్రాన్ని సైతం విశాఖ పట్నంలో తాత్కాలికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హెూం, విపత్తు నిర్వహణ శాఖలకు అవసరమైన సంస్థలు, శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి ఏపీలో నేర రహిత సమాజాన్ని



నిర్మించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని హెూంమంత్రి అనిత స్పష్టం చేశారు.

తెలుగు రాష్ట్రాలు రెండుగా విడిపోయి పది సంవత్సరాలు కావస్తోన్నప్పటికీ కేంద్రం నుండి రావాల్సిన 118 కీలక శిక్షణ సంస్థల ఏర్పాటు జరగలేదని ఎంపీ కేశినేని శివనాథ్ వెల్లడించారు. కేంద్ర హెూంశాఖ కమిటిలో సభ్యుడిగా ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను హెూంమంత్రి అనిత నేతృత్వంలో జనవరి 8,9 తేదీల్లో కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షాని కలిసి త్వరలో వివరిస్తామన్నారు. విపత్తు నిర్వహణకు సంబంధించి కేంద్రం నుంచి రావాల్సిన రూ.1150 కోట్ల తాత్కాలిక నిధులను కూడా రాబట్టాల్సి ఉందన్నారు. పోలీస్ స్టేషన్లు, జైళ్ళ ఆధునికీకరణకు కృషి చేస్తామన్నారు.

ఈ సమీక్షా సమావేశంలో హెూంశాఖ ప్రత్యేక కార్యదర్శి, ఐజీ విజయకుమార్, 'ఈగల్' చీఫ్ ఆకే రవికృష్ణ, ఎస్పీ ఎస్ఐబీ, గీతాదేవి, జైళ్ల శాఖ అడిషనల్ ఎస్పీ రఘు, డీజీ ఫైర్ మాదిరెడ్డి ప్రతాప్, విపత్తునిర్వహణ సంస్థ ఎండీ కూర్మనాథ్, రాష్ట్ర సైనిక్ వెల్ఫేర్ బోర్డు డైరెక్టర్ బ్రిగేడైర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో పది మంది ఐపీఎస్‌ల బదిలీ



**హైదరాబాద్:** తెలంగాణలో పదిమంది ఐపిఎస్‌లను ప్రభుత్వం బదిలీ చేసింది. ఉట్నూరు అదనపు ఎస్పీగా కాజల్, దేవరకొండ అదనపు ఎస్పీగా మౌనిక, భువనగిరి అడిషనల్ ఎస్పీగా రాహుల్‌రెడ్డి, ఆసిఫాబాద్ అడిషనల్ ఎస్పీగా చిత్తరంజన్, కామారెడ్డి అడిషనల్ ఎస్పీగా బొక్కా చైతన్య, జనగామ అడిషనల్ ఎస్పీగా చేతన్ నితిన్, భద్రాచలం అడిషనల్ ఎస్పీగా విక్రాంత్‌కుమార్, కరీంనగర్ రూరల్ అడిషనల్ ఎస్పీగా శుభమ్ ప్రకాష్, నిర్మల్ అడిషనల్ ఎస్పీగా రాజేష్ మీనా, డీజీపీ కార్యాలయానికి అంకిత్‌కుమార్ అటాచ్ చేసింది.

# 'బసవతారకం' ఆస్పత్రికి రూ.కోటి విరాళం

- వంశీకృష్ణ, ప్రతిభ దంపతులను అభినందించిన సీఎం

**అమరావతి, మహానాడు:** రాష్ట్ర రాజధాని అమరావతిలో నిర్మించనున్న బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రికి ఎన్ఆర్ఐ, డాక్టర్ సూరపనేని వంశీకృష్ణ, డాక్టర్ ప్రతిభ దంపతులు భారీగా విరాళం ఇచ్చారు. పల్నాడు జిల్లా, అమరావతి మండలం, అత్తులూరు గ్రామానికి చెందిన ఈ దంపతులు సోమవారం సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడిని కలిసి ఈ మేరకు రూ.1 కోటి చెక్కును అందించారు.



పేదల వైద్యం కోసం పెద్ద మనసుతో ముందుకొచ్చిన వంశీకృష్ణ, ప్రతిభ దంపతులను సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా అభినందించారు. రాజధాని అమరావతి నిర్మాణంలోనూ ఎన్ఆర్ఐలు పాలుపంచుకోవాలని సీఎం పిలుపునిచ్చారు. ఈ చెక్కును హిందూపురం ఎమ్మెల్యే, బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి చైర్మన్ బాలకృష్ణకి సీఎం చంద్రబాబు తన చేతుల మీదుగా అందజేయనున్నారు. సీఎంను కలిసిన వారిలో డాక్టర్ ప్రతిభతో పాటు ఆమె తండ్రి నూతలపాటి సురేంద్రబాబు, ఇతర కుటుంబ సభ్యులు, ఇంకా ఎమ్మెల్యే భాష్యం, తదితరులు ఉన్నారు.

# నూతనంగా వితంతువులకు పింఛన్లు మంజూరు

- సామాజిక భద్రత పింఛన్ల పంపిణీలో ప్రభుత్వం కీలక నిర్ణయం.
- స్పౌజ్ కేటగిరి కింద కొత్తగా 5,402 మందికి పింఛన్లు మంజూరు చేసిన ప్రభుత్వం
- రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**అమరావతి:** ఎన్టీఆర్ భరోసా పథకం కింద అందించే సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ ఎక్కువ మందికి లబ్ది చేకూర్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సరళీకృతం చేసిందని రాష్ట్ర సూక్ష్మ చిన్న, మద్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధి కారిక సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఆరేడు నెలలకు ఒకసారి కొత్తగా పింఛన్లు మంజూరు చేసే ధోరణికి స్వస్తి పలికామని అన్నారు. ఇప్పటికే పింఛను తీసుకుంటున్న భర్త చనిపోతే వెంటనే భార్యకు ఏ నెలకు ఆ నెలే పింఛను ఇచ్చే విధానాన్ని అమలులోకి తెచ్చామని తెలిపారు. దీన్నే స్పౌజ్ క్యాటగిరీగా గుర్తిస్తూ పింఛను మంజూరు చేస్తోందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గత నెల నవంబరు 1వ తేదీన శ్రీకాకుళం జిల్లా పర్యటన సందర్భంగా స్పౌజ్ క్యాటగిరీ కింద ఎప్పటికప్పుడు వితంతువులకు పింఛను మంజూరు చేస్తామని ప్రకటించారని, ఈ నెల నుంచి పంపిణీ చేస్తున్నామని ఆయన తెలిపారు.

అందులో భాగంగా 5,402 మందికి కొత్తగా ఫించన్లు ఇస్తున్నామని తెలిపారు. నవంబరు 1వ తేదీ నుంచి డిసెంబరు 15వ తేదీ వరకు కొత్తగా 5,402 మందికి వితంతువు (ఇప్పటికే పింఛను తీసుకుంటున్న భర్త చనిపోయిన వారికి) క్యాటగిరీలో పింఛను మంజూరు చేశామన్నారు. వీరికి డిసెంబర్ 31వ తేదీన రూ.4 వేల చొప్పున పింఛను పంపిణీ చేయనున్నామని తెలిపారు.

గత మూడు నెలల వ్యవధిలో వివిధ రకాల కారణాలతో పింఛను తీసుకోని 50 వేల మందికి సైతం బకాయిలతో సహా అందించనున్నామని ఆయన అన్నారు. వీరికి రెండు, మూడు నెలల మొత్తాన్ని కలిపి ఒకేసారి డిసెంబరు 31వ తేదీన పంపిణీ చేస్తామని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఈ ప్రకటనలో తెలియజేశారు.

# కాంగ్రెస్ శవ రాజకీయాలు సిగ్గుచేటు

- మన్మోహన్ స్మారకకేంద్రంపై రాహుల్ విమర్శలు దారుణం
- మేం ఏడురోజులు సంతాపదినాలు ప్రకటిస్తే రాహుల్ న్యూయర్ సెలబ్రేషన్స్‌కు వియత్నాం వెళ్లారు
- పివి, ప్రణబ్‌ను అవమానించిన చరిత్ర కాంగ్రెస్‌ది
- పివి శవాన్ని కూడా పార్టీ ఆఫీసులో పెట్టలేదు
- ఢిల్లీలో ఆయన సంస్మరణకు గజం జాగా ఇవ్వలేదు
- పివికి భారతరత్న ఇచ్చి గౌరవించింది మోదీ మాత్రమే
- భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కేంద్రమంత్రి, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి

**హైదరాబాద్:** దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరనిలోటు. నేను కేంద్రమంత్రిగా పదవి చేపట్టిన తర్వాత రాజ్యసభలో అనేకసార్లు మన్మోహన్ సింగ్ వీల్‌చైర్‌లో వచ్చేవారు. వారిని కలిసి నమస్కరించుకునే అవకాశం అనేక సార్లు లభించింది. మన్మోహన్ సింగ్ మరణం పట్ల సోనియా కుటుంబం, కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు చేయడం చూసి దేశ ప్రజలు బాధపడుతున్నారు.

మన్మోహన్ సింగ్.. దేశ ప్రజలందరూ గౌరవించుకునే వ్యక్తి. అలాంటి వ్యక్తిపై కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు చేయడం చాలా సిగ్గుచేటు, అమానవీయం. ఇది కాంగ్రెస్ పార్టీ సంస్కార హీనానికి అద్దం పడుతున్నది. మన్మోహన్ సింగ్ దేశానికి పదేళ్ల పాటు అనేక ఒత్తిళ్లు ఉన్నప్పటికీ, అనేక అవమానాలను ఎదుర్కొని సేవలు అందించిన విషయాన్ని దేశ ప్రజలెవ్వరూ మర్చిపోరు. మన్మోహన్ సింగ్ మరణించారని తెలియగానే వెంటనే ప్రధానమంత్రి నిర్ణయం తీసుకున్నారు.

అటల్ బిహారీ వాజ్‌పేయికి ఏవిధంగా అంతిమ సంస్కారాలు నిర్ణయించారో.. మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి అదే విధంగా అంత్యక్రియలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్వహించింది. ఆ బాధ్యతను కేంద్ర హెూంమంత్రి అమిత్ షాకి అప్పగించడం జరిగింది. అందుకు అనుగుణంగా మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు ఏర్పాట్లు జరిగాయి. అటల్ బిహారీ వాజ్‌పేయి కి స్మారక కేంద్రాన్ని నిర్మించినట్లుగానే.. మన్మోహన్ సింగ్ గారికి కూడా స్మారక కేంద్రాన్ని నిర్మించాలని.. మన్మోహన్ స్వర్గస్తులైన మూడు గంటల్లోనే నిర్ణయం తీసుకోవడం జరిగింది.

గతంలో ట్రస్టుల ద్వారానే స్మారక కేంద్రాలు నిర్మించారు. అదేవిధంగానే ట్రస్టు ఏర్పాటు చేసేందుకు మన్మోహన్ సింగ్ సతీమణితో మాట్లాడటం జరిగింది. ట్రస్ట్ పేరుతో భూమిని ట్రాన్స్ఫర్ చేసి స్మారక కేంద్రాన్ని భారత ప్రభుత్వం ఏర్పాటు చేసేలా నిర్ణయం తీసుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వయంగా మన్మోహన్ కుటుంబసభ్యులను ఓదార్చడంతో పాటు, కేబినెట్ మంత్రులు అంతిమసంస్కార కార్యక్రమాల్లో పూర్తిస్థాయిలో పాల్గొన్నారు. దేశ మాజీ ప్రధానులందరికీ ఏ నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టారో.. అదేవిధంగా మన్మోహన్ సింగ్ స్మారక కట్టడం విషయంలో ప్రధాని మోదీ కేంద్ర ప్రభుత్వం తరఫున నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల కాలంలో రాహుల్ గాంధీ ప్రతి విషయాన్ని రాజకీయం చేయడం, దుందుడుకుతనంతో వ్యవ హరించడం, చివరికి బోర్లా పడటం ఆయనకు అలవాటైంది. ఒక మహానుభావుడి విషయంలో అలానే వ్యవహరించడం చూసి ప్రజలందరూ బాధపడ్డారు.

మొదటి నుంచి నెహ్రూయేతర కుటుంబాలకు సంబంధించిన వారు ప్రధానమంత్రులుగా, రాష్ట్రపతులుగా బాధ్యతలు నిర్వహించినా.. వారిపట్ల నెహ్రూ కుటుంబం, కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా అవమానించింది. మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు పట్ల, కాంగ్రెస్ పార్టీ ట్రబుల్ షూటర్ గా వ్యవహరించిన ప్రణబ్ ముఖర్జీ పట్ల కాంగ్రెస్ పార్టీ అవమానకరంగా వ్యవహరించింది. మన్మోహన్ సింగ్ పట్ల కూడా కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేస్తూ మొసలికన్నీరు కారుస్తోంది.

మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు సోనియా కుటుంబం ఏ విధంగా అవమానపర్చారో, అవహేళన చేశారో ప్రజలందరికీ తెలుసు. గతంలో ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ ఆమోదించిన ఆర్డినెన్స్ ను... రాహుల్ గాంధీ మీడియా సమక్షంలో "బక్వాస్" అంటూ ఆర్డినెన్స్ కాపీని మీడియా ముఖంగా చించివేశారు. స్వర్గస్థులైన మన్మోహన్ సింగ్ పట్ల.. రాహుల్ గాంధీ రాజకీయం కోసం దొంగప్రేమను ఒలకబోస్తున్నారు. దేశంలో విద్యావంతులు, మేధావులు, మీడియా, పార్టీలు.. రాహుల్ గాంధీ అహంకార పూరిత, దివాళాకోరుతనాన్ని ఖండిస్తున్నారు. పదేళ్ల పాటు ప్రధానమంత్రిగా పదవీకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా మన్మోహన్ సింగ్ గౌరవార్థం టెన్ జనపథ్ లో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన విందును రాహుల్ గాంధీ ఎందుకు బహిష్కరించారో సమాధానం చెప్పాలి.

2007లో ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ 2 జీ స్పెక్ట్రం వేలం వేయాలని టెలికాం మంత్రి ఏ. రాజాకు ఉత్తరం రాశారు. కానీ, మన్మోహన్ సింగ్ నిర్ణయానికి విరుద్ధంగా, సోనియా గాంధీ ఆదేశాలతో 2 జీ స్పెక్ట్రం కుంభకోణానికి తెరలేపారు. దీంతో టెలికం మంత్రి ఏ.రాజా జైలుకెళ్లారు. గతంలో పాకిస్తాన్



ప్రధాని నవాజ్ షరీఫ్ మన్మోహన్ సింగ్‌ని అనేక రకాలుగా అవమానించారు. ఆరోజు ఏ కాంగ్రెస్ నాయకుడు ఖండించలేదు.

కానీ, గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న నరేంద్ర మోదీ నవాజ్ షరీఫ్ వ్యాఖ్యల పట్ల ఖండించారు. యూపీఏ ప్రభుత్వంలో పూర్తి నిర్ణయాధికారాలు యూపీఏ చైర్ పర్సన్ గా ఉన్న సోనియా గాంధీ చేతుల్లోనే ఉండేవి. తమ కనుసైగల్లోనే ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ పనిచేయాలనే భావనతో, బలవంతంగా ఆదేశాలిచ్చి ఫైళ్ల మీద సంతకాలు పెట్టించారనడానికి ఒక ఉదాహరణ 2జీ స్పెక్ట్రం కుంభకోణం.

షాడో ప్రైమ్ మినిస్టర్స్‌గా సోనియా గాంధీ- రాహుల్ గాంధీ ప్రవర్తించారు. మన్మోహన్ సింగ్‌ని అడుగడుగునా అవమానించే విధంగా వ్యవహరించారు. 2008లో బీజింగ్‌లో ఒలింపిక్స్ క్రీడలు ప్రారంభమైతే అనేక దేశాల అధినేతలను, ప్రపంచస్థాయి నాయకులందరినీ ఒలింపిక్స్ కమిటీ ఆహ్వానించింది. కానీ, భారత ప్రధానమంత్రికి ఆహ్వానం అందలేదు. సోనియా గాంధీ-రాహుల్ గాంధీ గారికి ఆహ్వానాలు వచ్చాయి. అలా ఆహ్వానాలు తెచ్చుకుని మన్మోహన్ సింగ్‌ని అవమానించారు. చైనా ఒలింపిక్స్ క్రీడల సమయంలో విదేశాంగ శాఖ అనుమతి లేకుండానే పాకిస్థాన్ మాజీ ప్రధాని బెనజీర్ భుట్టోతో యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీతో పాటు రాహుల్ గాంధీ సమావేశమయ్యారు. చైనాకు సంబంధించిన జిన్ పింగ్‌ను కలిసి భారత్-చైనా మధ్య సమాచార మార్పిడిపై ఒప్పందం కుదుర్చుకున్నారు. అంతర్జాతీయ వ్యవహారాల్లోనూ నాటి భారత ప్రధాని మన్మోహన్ సింగ్‌ని దూరంగా పెట్టిన చరిత్ర నెహ్రూ కుటుంబానిది. మన్మోహన్ సింగ్ ప్రధానిగా పదేళ్ల కాలంలో సాధించిన ప్రభుత్వ ఘనతలను సోనియా-రాహుల్ గాంధీ అకౌంట్‌లో వేసుకున్నారు. ప్రభుత్వ ఫెయిల్యూర్స్ ఉంటే మన్మోహన్ సింగ్‌పై నెట్టారు. ఎలాంటి అవినీతి ముద్రలేకుండా ప్రధానిగా మన్మోహన్ సింగ్ మంచిపేరు తెచ్చుకున్నారు. ప్రధానిగా ఆయన ఉన్న సమయంలో జరిగిన కుంభకోణాలకు సోనియా గాంధీ, కాంగ్రెస్ పార్టీయే కారణం. సర్దార్ వల్లభాయ్ పటేల్, రాజేంద్ర ప్రసాద్‌తోపాటు అనేకమంది గొప్ప నాయకులను అవమానిం చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది, నెహ్రూ కుటుంబానిది. సర్దార్ వల్లభాయ్ పటేల్ కూతురు ఢిల్లీలో నివాసం ఉండేందుకు అనుమతి కోరితే.. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం ఇల్లు కూడా కేటాయించలేదు.

2004లో తెలుగుబిడ్డ, దేశానికి ఎనలేని సేవలు చేసిన మాజీ ప్రధాని పీవీ నరసింహారావుని అవమానపర్చింది, అగౌరవపర్చింది. పీవీ ఢిల్లీలో మరణిస్తే.. కాంగ్రెస్ పార్టీ సాధారణ నాయకులకు దక్కిన గౌరవాన్ని కూడా పీవీకి దక్కకుండా అవమానపర్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. సోనియాగాంధీ బెదిరింపులతో.. పీవీ అంతిమయాత్ర తర్వాత ఆయన పార్థివదేహాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోకి కూడా తీసుకుపోనివ్వలేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా.. పీవీ స్మారక కేంద్రాన్ని నిర్మించలేదు.

పీవీ నరసింహారావుకు భారతరత్న అవార్డు 2024లో నరేంద్ర మోడీ నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీ (బిజెపి) ప్రభుత్వం గౌరవించింది. పీవీకి భారతరత్న అవార్డు ఇస్తున్న సమయంలో కనీసం కాంగ్రెస్ నాయకులు ప్రశంసించిన పాపాన కూడాపోలేదు. రాష్ట్రపతి భవన్‌లో మల్లిఖార్జున్ ఖర్గే వంటి కాంగ్రెస్ నాయకులు వచ్చినా చప్పట్లు కొట్టలేదు. కాంగ్రెస్ పార్టీ.. తమ సొంత పార్టీకి సంబంధించిన ప్రధానమంత్రుల పట్ల కూడా అగౌరవంగా, అవమానపర్చింది.

నరేంద్ర మోదీ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఢిల్లీలోని యమునా నది ఒడ్డున ఏక్తా స్థల్ పేరిట ప్రముఖ స్మారకాన్ని ప్రారంభించారు. భారతదేశ ప్రధానమంత్రులకు సంబంధించిన జీవిత చరిత్రను తెలియజేసేలా నిర్మాణాలను ఏర్పాటు చేశారు. పీవీ నర్సింహారావు - మన్మోహన్ సింగ్ ఇద్దరూ కలిసి దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టారు. సొంత పార్టీకి సంబంధించిన ప్రధానమంత్రులను కూడా అగౌరవపర్చిన వక్రబుద్ధి కాంగ్రెస్ పార్టీది. కాంగ్రెస్ అంటే నెహ్రూ కుటుంబం తప్ప మరెవరూ కాదన్నట్లుగానే ఒరవడిని ప్రదర్శిస్తున్నారు. యూపీఏ పాలనలో దేశంలో అనేక రహదారులు, యూనివర్సిటీలు, విమానాశ్రయాలు, పరిశోధన సంస్థలు, ప్రభుత్వ పథకాలకు నెహ్రూ కుటుంబానికి సంబంధించిన పేర్లు మాత్రమే పెట్టారు. దేశంలో ప్రముఖులు, నాయకుల పేర్లు పెట్టలేదు. క్రీడలకు కూడా రాజీవ్ గాంధీ పేరిట ఖేల్ రత్న అవార్డులు ప్రకటించారు. మన్మోహన్ సింగ్ మరణం పట్ల ఏడు రోజులు రాష్ట్ర ప్రభుత్వాలు సంతాప దినాలుగా ప్రకటిస్తే ఆ పార్టీ అధినాయకుడు రాహుల్ గాంధీ మాత్రం, నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొనేందుకు వియత్నాం వెళ్లాడు. మన్మోహన్ సింగ్ ని, పీవీని అవమానించిన రాహుల్ గాంధీ లాంటి వ్యక్తులు నీతులు వల్లించడం సిగ్గుచేటు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 31, డిసెంబర్ 2024

- అబద్ధాలు చెప్పడంలో సీఎం,మంత్రులు పోటీ
- భూసేకరణకు 100 కోట్ల రూపాయలు కేంద్రం వద్ద డిపాజిట్ చేశాము
- రీజినల్ రింగ్ రోడ్డు అలైన్ మెంట్ చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వం
- రీజినల్ రింగ్ రోడ్డును తమ భూముల చుట్టూ అలైన్ మెంట్ మార్చే యత్నం
- మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి



## రీజినల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టు కేసీఆర్ మానస పుత్రిక

హైదరాబాద్: ఉత్తర రీజినల్ రింగ్ రోడ్డుపై మంత్రి కోమటిరెడ్డి దుష్ప్రచారం చేస్తున్నారు. అబద్ధాలు చెప్పడంలో సీఎం, మంత్రులు పోటీ పడుతున్నారు. కేసీఆర్ హయాంలో చేసిన పనులను తాము చేసినట్లు గొప్పలు చెప్పుకుంటున్నారు. రీజినల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టు కేసీఆర్ మానస పుత్రిక. దూరదృష్టితో రీజినల్ రింగ్ రోడ్డుకు కేసీఆర్ రూపకల్పన చేశారు. 27 వేల కోట్లతో రీజినల్ రింగ్ రోడ్డును ఏర్పాటు చేయాలని భావించారు. హైదరాబాద్ చుట్టూ వున్న 14 నేషనల్ హైవేస్ ను కలుపుకుని రీజినల్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేయాలని అన్నారు.

కేంద్ర ప్రభుత్వం నుండి అంగీకారం తీసుకుని, భూసేకరణకు 50 శాతం రాష్ట్రం నుండి ఇస్తామని కేసీఆర్ కేంద్రానికి చెప్పారు. 2017 లో కేంద్రం అంగీకారం తెలిపింది. కేంద్రం ఆలస్యం చేస్తుంటే, 2018లో కేసీఆర్ కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిశారు. 2019లో నేను రాష్ట్ర మంత్రిగా రీజినల్ రింగ్ రోడ్డుపై కేంద్ర మంత్రి గడ్కరీని కలిశాను. భారతమాల పేజ్1 లో ఉత్తర రీజినల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టును చేపడుతున్నట్లు కేంద్రం ప్రకటించింది. 2021 కరోనా సమయంలో మళ్లీ కేసీఆర్,మేము కేంద్ర మంత్రి గడ్కరీని కలిసి రీజినల్ రింగ్ రోడ్డు అలైన్ మెంట్ అప్రూవ్ చేయాలని కోరాము 2021 డిసెంబర్ 6వ తేదీన కేంద్రం రీజినల్ రింగ్ రోడ్డు అలైన్ మెంట్ అప్రూవల్ చేసింది.

భూసేకరణకు 100 కోట్ల రూపాయలు మేము కేంద్రం వద్ద డిపాజిట్ చేశాము. కేంద్రం 2వేల కోట్లు డిపాజిట్ చేయాలని చెప్పింది. ఓ.ఆర్.ఆర్ వెళ్లే నాలుగు జిల్లాల్లో 76 శాతం భూసేకరణ పూర్తి చేశాము. భూసేకరణ కోసం ప్రతి జిల్లాకు స్పెషల్ ఆఫీసర్ ను పెట్టాము. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 13 నెలల కాలంలో మేము భూసేకరణ కోసం పెట్టిన వంద కోట్లలో ఒక్క రూపాయి ఖర్చు చేయలేదు.

రీజినల్ రింగ్ రోడ్డు అలైన్ మెంట్ చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వం. రీజినల్ రింగ్ రోడ్డుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క రూపాయి ఖర్చు చేసిందా చెప్పాలి. ఢిల్లీకి వెళ్లి బ్రతిమిలాడుకొని నేషనల్ హైవే వాళ్ళతో టెండర్లు పిలిపించుకున్నారు. టెండర్లు పిలిచాక 161 కిలోమీటర్ల రీజినల్ రింగ్ రోడ్డుకు నేషనల్ హైవే నెంబర్ లేదు. పర్యావరణ అనుమతులు లేవు. పర్మిషన్లు లేకపోతే టెండర్లు అనుమతి పొందవు. దక్షిణ భాగం రీజినల్ రింగ్ రోడ్డుపై దోపిడీ వ్యవస్థ నడుస్తోంది.

దక్షిణ భాగం రీజినల్ రింగ్ రోడ్డుకు బిఆర్ఎస్ హయాంలోనే సూత్రప్రాయంగా కేంద్రం అంగీకారం తెలిపింది. దక్షిణ భాగం రీజినల్ రింగ్ రోడ్డు అలైన్ మెంట్ మార్పులు చేయాలని చూస్తున్నారు. దక్షిణ భాగం రీజినల్ రింగ్ రోడ్డుకు 15 వేల కోట్లు అవుతాయి. కేంద్రం అంగీకారం తెలిపిన దక్షిణ భాగం రీజినల్ రింగ్ రోడ్డును తమ భూముల చుట్టూ అలైన్ మెంట్ మార్చే యత్నం చేస్తున్నారు. దక్షిణ భాగం రీజినల్ రింగ్ రోడ్డుతో తెలంగాణపై 12 వేల కోట్ల భారం మోపాలని చూస్తున్నారు.

దక్షిణ భాగం రీజినల్ రింగ్ రోడ్డును అలైన్ మెంట్ మార్చకుండా కేంద్రం నిర్మించే విధంగా చర్యలు తీసుకోండి. కేసీఆర్ ఆర్.వి.ఆర్ సొసైటీకి బుద్వేల్ లో పది ఎకరాల భూమి,పది కోట్ల ఫండ్ ఇచ్చారు. ఇంతమంది ముఖ్యమంత్రులు పాలించినా ఆర్.వి.ఆర్ సొసైటీకి ఒక్క రూపాయి ఇవ్వలేదు. నారాయణగూడలో 1200 గజాల స్థలాన్ని కేసీఆర్ ఆర్.వి.ఆర్ సొసైటీకి ఇచ్చారు. ప్రెస్ మీట్ లో కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, బీఆర్ఎస్వి అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

## జగన్‌మోహన్ రావుతో యూఎస్ఏ క్రికెట్ చైర్మన్ భేటీ

- అమెరికా-హైదరాబాద్ జట్ల పర్యటనపై చర్చలు



హైదరాబాద్: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్షుడు అధ్యక్షుడు అర్శనపల్లి జగన్‌మోహన్ రావుతో అమెరికా క్రికెట్ సంఘం చైర్మన్ పి.వేణురెడ్డి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. సోమవారం మాదపూర్‌లోని జగన్‌మోహన్ రావు క్యాంప్ కార్యాలయంలో ఆయన్ని వేణురెడ్డి కలిశారు.

ఈ సందర్భంగా ఇరువురి మధ్య క్రికెట్ అభివృద్ధిపై విస్తృతమైన చర్చ జరిగింది. అమెరికా పురుషుల, మహిళల అండర్-19 టీమ్‌లతో పాటు జాతీయ జట్లతో హైదరాబాద్ టీమ్‌లు స్నేహపూర్వక మ్యాచ్‌లు ఆడేందుకు ప్రణాళిక రూపొందించాలని ఒక నిర్ణయానికి వచ్చారు. అలానే భవిష్యత్‌లో హైదరాబాద్ జట్లు కూడా అమెరికా పర్యటనకు వెళ్లేందుకు వీలుగా ఇరు క్రికెట్ సంఘాల టూర్ క్యాలెండర్‌ను తయారు చేయాలని చర్చించారు. దీనిపై హెచ్‌సీఏ అపెక్స్ కౌన్సిల్‌లో త్వరలో చర్చించి అధికారికంగా ప్రకటన చేస్తామని జగన్‌మోహన్ రావు తెలిపారు.

## సంబర జాతరకు విస్తృత ఏర్పాట్లు

- మంత్రి గుమ్మిడి సంధ్యారాణి సమీక్షా సమావేశం



శంబర (పార్వతీపురం మన్యం): వచ్చే జనవరి నెలలో 27, 28, 29 తేదీల్లో మూడు రోజుల పాటు నిర్వహించే శంబర పొలమాంబ జాతరకు పార్వతీపురం మన్యం జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. ప్రధాన వేడుకల అనంతరం, పండుగ తొమ్మిది వారాల పాటు కొనసాగుతుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దీనిని రాష్ట్ర కార్యక్రమంగా ప్రకటించింది.

జిల్లా నలు మూలల నుండి అలాగే పొరుగు జిల్లాలు, ఒడిశాలోని కొన్ని ప్రాంతాల నుండి సుమారు మూడు లక్షల మంది భక్తులు వస్తారని జిల్లా యంత్రాంగం అంచనా వేస్తోంది. శంబర పోల మాంబ జాతర అనేది ఉత్తరాంధ్ర జిల్లాలలో ప్రసిద్ధి చెందిన పండుగ. చాలా మంది యాత్రికులు ఆరాధ్య దేవత దర్శనం కోసం వస్తారు. ఉత్తర ఆంధ్రాలో జరిగే అతి పెద్ద పండుగలలో ఇది ఒకటి.

సోమవారం మక్కువ మండలం శంబర వద్ద శంబర పొలమాంబ జాతర ఏర్పాట్లపై మహిళా శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, జిల్లా కలెక్టర్ ఎ శ్యామ్ ప్రసాద్‌తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. జాతరను విజయవంతం చేసేందుకు ప్రతి అడుగు పకడ్బందీగా వేయాలని అధికారులను ఆదేశించారు. "సిరిమాను ఉత్సవం"లో ముఖ్యంగా విద్యుత్ సరఫరా సమయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని హెచ్చరించారు. పారిశుధ్యం అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని ఆమె అన్నారు. తాగునీరు ఏర్పాటు చేయాలని, వైద్య శిబిరాలు నిర్వ హించాలని ఆమె కోరారు. ప్రజలు పోలమాంబ దర్శనం చేసుకునేందుకు ప్రజా రవాణా శాఖ తగినన్ని బస్సులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఏర్పాట్లకు ప్రజలు సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. క్యూలైన్లు, దుస్తులు మార్చుకునే గదులు, మరుగుదొడ్లు సక్ర మంగా ఏర్పాటు చేయాలని, ఆలయానికి ఆనుకుని ఉన్న గోముఖి నది వద్ద స్నానాలు, వంటలు చేపట్టడంపై దృష్టి సారించాలని ఆమె తెలిపారు. పోలీసులు సరైన బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆమె అన్నారు. 2.50 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. రోడ్డు నిర్వహణ పనులు పూర్తి చేయాల్సి ఉందన్నారు.

## నిజమైన దేశభక్తికి జెండాలాంటి నాయకుడు మన్మోహన్ సింగ్

- అసెంబ్లీలో డాక్టర్ మన్మోహన్ సింగ్ సంతాప తీర్మానం సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



హైదరాబాద్: సభ్యులు చెప్పినట్టు.. డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రపంచం మెచ్చిన ఆర్థికవేత్త, సంస్కరణలతో దేశాన్ని అభివృద్ధి బాట పట్టించిన గొప్ప నాయకుడు.ఎన్నో అద్భుతమైన చట్టాల రూపకర్త, ఇవన్నీ ఒకెత్తయితే.. రాజకీయాల్లో ఉండే నాయకులు ఎంతహుందాగా వ్యవహరించాలో చెప్పిన అరుదైన నాయకుడు.

ఆయన సిక్కుగా తలపాగా ధరించినా.. ఈ దేశమంతా ఆయన మా ప్రధాని అని భావించింది తప్పితే..ఆయనలో ఈ దేశం మతం చూడలేదు. అది నిజమైన భారతీయత. ఒక్కమాటలో చెప్పాలంటే.. స్వర్గీయ డాక్టర్ మన్మోహన్ సింగ్ గారు.. నిజమైన దేశభక్తికి జెండాలాంటి నాయకుడు. ప్రధాని పదవిలో ఉన్నా ఇంటి నుంచి సద్ది తెచ్చుకొన్న సామాన్యుడు.

నేను యాక్సిడెంటల్ ప్రధానినే కాదు, యాక్సిడెంటల్ ఆర్థిక మంత్రినికూడా అని తనపై తానే చలోక్తులు విసురుకున్న నిగర్వి డాక్టర్ మన్మోహన్ సింగ్. పార్లమెంట్ సాక్షిగా నేను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి ధర్నాలో పాల్గొంటే స్వయంగా వారు మా మధ్యలో కూర్చొని మాతో ఫోటో దిగారు. తెలంగాణ సాధనలో వారు అందించిన సహకారం ఎప్పటికి మరచిపోలేము.. అలాంటి నాయకుని విగ్రహం తెలంగాణ వ్యాప్తంగా ఏర్పాటు చేయాలని కోరు కుంటున్నాను. అయన స్వర్గస్తులైన తర్వాత నేను, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పార్లమెంట్ ముందు ధర్నా చేస్తుంటే.. 90 యేండ్ల వయసులోను మా మధ్యన కూర్చుండి నిరసన తెలిపిన ఫోటో చూస్తే కన్నీళ్లు వచ్చాయి.

## మంత్రి సీతక్క చొరవ.. కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్ల దస్త్రంపై సీఎం సంతకం



హైదరాబాద్: గిరిజన సంక్షేమశాఖ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న మూడు వేల మంది కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెన్యువల్ చేసింది. రెన్యువల్‌కు సంబంధించిన ఫైలు గతకొంతకాలంగా పెండింగ్లో ఉన్న నేపథ్యంలో.. పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ తీసుకొని కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్ల రెన్యువల్‌పై అసెంబ్లీలోని సీఎం ఛాంబర్ లో సీఎం రేవంత్ రెడ్డి తో మంత్రి సీతక్క భేటీ అయ్యి చర్చించారు. కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్ల రెన్యువల్ అంశాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో గిరిజన విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్ల రెన్యువల్ ఫైల్‌పై వెనువెంటనే సీఎం రేవంత్ రెడ్డి సంతకం చేశారు. గిరిజన సంక్షేమశాఖ విద్యాసంస్థల్లో మూడు వేల మంది కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్లను రెన్యువల్ చేసినందుకు మంత్రి సీతక్క సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

## రేవంత్ రెడ్డి తాతకు కూడా భయపడను

- సినిమా వాళ్ళ నుంచి సెటిల్మెంట్ చేసుకొని సైలెన్స్
- ఔటర్ రింగ్ రోడ్ లీజ్ రద్దు చేయాలి
- అసెంబ్లీలో కూడా అబద్ధాలు మాట్లాడుతున్న నీచపు ముఖ్యమంత్రి రేవంత్
- త్రీడీ ఫార్ములాని అమలు చేస్తుంది కేడి ముఖ్యమంత్రి
- అవినీతి జరిగిందని ఆరోపించినప్పుడు ప్రభుత్వం లీజును ఎందుకు రద్దు చేయట్లేదు ?
- ధోకా నామ సంవత్సరంగా చెప్పుకుంటే బాగుంటుంది
- సివిల్ సప్లైస్, అమృత్ కుంభకోణాలపై కేంద్రం ఎందుకు స్పందించలేదు?
- తెలంగాణ భవన్లో మీడియాతో కేటీఆర్ చిట్ చాట్



హైదరాబాద్: పసలేని కేసులు పనికిమాలిన కేసులను ప్రభుత్వం పెడుతుంది. అవినీతి జరగనే లేనప్పుడు అవినీతి నిరోధక శాఖ పేరుతో కేసులు పెడుతుంది. ఎన్ని అక్రమ కేసులు పెట్టిన న్యాయపరంగా ఎదుర్కొంటాం. ప్రభుత్వం తమ అధికార యంత్రాంగం చేతిలో ఉందని అడ్డగోలుగా కేసులు పెట్టినా ఎదుర్కొంటాం. నేను మొదటి రోజు చెప్పిన మాటకే కట్టుబడి ఉన్నా. ప్రభుత్వ నిర్ణయంగా ఒక మంత్రిగా నిర్ణయం తీసుకున్న అదే మాటకు నేను కట్టుబడి ఉన్నాను.

రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పిన మాటల్లోనే అవినీతి జరగలేదని చెప్పారు. అవినీతి ఎక్కడ ఉందని ముఖ్యమంత్రినీ అడిగితే చెప్పలేని పరిస్థితి ఉంది. ముఖ్యమంత్రి ఫార్ములా ఈ ప్రతినిధులతో కలిసిన ఫోటో బయట పెట్టడంతో ముఖ్యమంత్రి అధికారులను బ్లాక్ మెయిల్ చేస్తున్నాడు. సస్పెండ్ చేస్తాను క్రమశిక్షణ చర్యలు తీసుకుంటానని బెదిరిస్తున్నాడు. మరి ఫార్ములా ఈ వాళ్లతో కలిసిన రేవంత్ రెడ్డి వాళ్లపైన ఎందుకు కేసు పెట్టలేదు?

వాళ్లతో జరిగిన సమావేశాన్ని ఒక సంవత్సరం పాటు దాచి ఉంచాడు. వాళ్లతో డబ్బులు తీసుకున్నాడని అనుమానం ఉంది. అనుచిత లబ్ధి పొందింది ఫార్ములా ఈ సంస్థ వాస్తవమైతే వాళ్లపైనే ఎందుకు కేసు పెట్టలేదు? ముఖ్యమంత్రి 600 కోట్లు అంటూ అడ్డగోలుగా అబద్ధాలు మాట్లాడుతున్నాడు. అదానీతో కాంటాక్ట్ రద్దు చేసుకోలేము అని చెబుతున్న ముఖ్యమంత్రి, ఫార్ములా ఈని ఏ విధంగా రద్దు చేసుకున్నాడు. దీనికి ఏమన్నా క్యాబినెట్ అప్రూవల్ ఉన్నద? ప్రొసీజర్ పొరపాట్లు ఉంటే సంబంధిత సంస్థల దగ్గరికి వెళ్ళాలి. కానీ అవినీతి కేసులు అని పెట్టడం వృథా.

హైదరాబాద్ పేరు ప్రతిష్ట తెలంగాణ రాష్ట్రాన్ని అంతర్జాతీయ స్థాయిలో నిలిపేందుకు, హైదరాబాద్ నుంచి ఫార్ములా ఈ రేసు పోవద్దన్న ఉద్దేశంతోనే డబ్బులు కట్టాం. ఈ మొత్తం వ్యవహారంలో ఒక్క రూపాయి అవినీతి కూడా అవకాశమే లేదు.ఒక పైసా అవి జరగలేదు కోర్టులో విచారణ జరుగుతున్న నేపథ్యంలో ఈ అంశంలో మరిన్ని విషయాలు చెప్పలేను. ఏసిబి ఎఫ్ఐఆర్‌ని కొట్టివేయలని హైకోర్టులో కేసు నమోదు చేశాను. అయితే ఇదే అంశం పైన ఇది ఏసీబీ ఆధారంగా కేసు నమోదు చేసింది. ఈడీ నోటీసులు వచ్చిన మాట వాస్తవమే. కానీ ఈ ఎఫ్ఐఆర్ హైకోర్టు కొట్టి వేస్తే ఏం జరుగుతుందో చూడాలి. ఇతర కేసుల్లో మాదిరి కాకుండా ఈ కేసులో ఈడీ దూకుడుగా వ్యవహరిస్తుంది. ఏం జరుగుతుందన్నది చూడాలి.

ఔటర్ రింగ్ రోడ్డు పైన ఆరోపణ చేస్తున్న ప్రభుత్వం వెంటనే ఔటర్ రింగ్ రోడ్ రిలీజ్ రద్దు చేయాలి. అవినీతి జరిగిందని ఆరోపించినప్పుడు ప్రభుత్వం లీజును ఎందుకు రద్దు చేయట్లేదు ముఖ్యమంత్రి చెప్పాలి. నా పైన ఇప్పటికే అనేక కేసులను రాష్ట్రవ్యాప్తంగా నమోదు చేసింది. రేవంత్ రెడ్డి ఇప్పటికే అనేకసార్లు వివిధ రకాల కేసులు పెట్టి జైలుకు పంపాలని ప్రయత్నం చేసిందు. అనేక రకాల అంశాలు లేవనెత్తుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం.. ఈ మొత్తం వ్యవహారంలో నాకు డబ్బులు ఎట్లా వచ్చినయో చెప్పాలి.

అనుమానాలపైనకేసులు ఉండవు. కేవలం ఆధారాలపైన మాత్రమే కేసులు ఉంటాయి. రేవంత్ రెడ్డి చెప్తున్న అబద్దాలను అసత్యాలను మీడియా యధాతథంగా ప్రచురితం చేస్తుంది. అసెంబ్లీలో కూడా అబద్ధాలు మాట్లాడుతున్న నీచపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.

మంత్రివర్గంలో ఉన్న మంత్రులు కూడా రాష్ట్ర అప్పుల పైన ఒక్కొక్క అబద్ధాన్ని అసెంబ్లీలో మాట్లాడారు. రేవంత్ రెడ్డికి కాదు రేవంత్ రెడ్డి తాతకు కూడా భయపడను.

మరోవైపు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయలేమని, ముఖ్యంగా రుణమాఫీ రైతు భరోసాను ప్రజలకు ఇవ్వలేకపోయమని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. ఒకవైపు రైతు భరోసాను ఎత్తకొట్టడం.. బీసీలను మోస పుచ్చడం అనే రెండు ప్రయత్నాలతో నూతన సంవత్సరాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రారంభించబోతున్నది. కాంగ్రెస్ పార్టీ ఈ సంవత్సరాని ధోకా నామ సంవత్సరంగా చెప్పుకుంటే బాగుం టుంది. ఎవరికి రైతు భరోసా ఇస్తారు అని విషయంలో ప్రభుత్వానికి స్పష్టత లేదు. ఎవరు పంట వేస్తున్నారు ఎవరు గుర్తుపట్టి రికార్డులకెక్కిస్తారు?

బీసీలకు ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండానే స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ పోతున్నది. కోర్టు కేసులపేరు చెప్పి బీసీలకు స్థానిక సంస్థల రిజర్వేషను ఆపే ప్రయత్నం చేస్తుంది. తెలంగాణ బిడ్డ పివికి స్మారక చిహ్నం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశాం.

డిస్ట్రక్షన్ డిస్ట్రక్షన్ డైవర్షన్ (3D) ఇదే త్రీడి రేవంత్ రెడ్డి ప్రభుత్వం. హైడ్రా పేరుతో విధ్వంసం అటెన్షన్ డైవర్షన్ ఇదే రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ విధానం. ఈ త్రీడీ ఫార్ములాని అమలు చేస్తుంది కేడి ముఖ్యమంత్రి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల కోసం కాకుండా అల్లుడి కోసం, అన్నదమ్ముల కోసం బావమరిది కోసం పనిచేసేది అయితే కేంద్ర ప్రభుత్వం మాత్రం సివిల్ సప్లై కుంభకోణం అమృత్ టెండర్ల కుంభకోణం మంత్రులపై పొంగులేటిపై జరిగిన ఈడి దాడి వంటి అంశాల నుంచి బిజెపి ప్రభుత్వం కాపాడుతుంది

కచ్చితంగా బిజెపి పార్టీ బిజెపి పార్లమెంటు సభ్యులు, బిజెపి కేంద్ర మంత్రులు రేవంత్ రెడ్డికి రక్షణ గోడ లెక్క నిలబడ్డారు. మేము లేవనెత్తిగా సివిల్ సప్లైస్, అమృత్ కుంభకోణాలపై కేంద్రం ఎందుకు స్పందించలేదు? పొంగులేటి ఇంటి పైన జరిగిన ఈడి దాడుల పైన ఎందుకు స్పందించలేదనే రాష్ట్ర ప్రజలకు తెలియ చెప్పాలి. రాష్ట్ర ప్రభుత్వ అవినీతి కార్యక్రమాల్లో బిజెపి పార్థ పరోక్షంగా ఉన్నదని అర్థమవుతుంది. 2025సంవత్సరంలో పార్టీని మరింత బలోపేతం చేస్తాం. పార్టీ శిక్షణ కార్యకలాపాలను సభ్యత్వ నమోదు కార్యకలాపాలు చేపడతాం. ఇదే సమయంలో పార్టీ అధ్యక్ష ఎన్నిక కూడా ఉంటుంది.

### సినిమా వాళ్ళ నుంచి సెటిల్మెంట్ చేసుకొని ఇప్పుడు సైలెన్స్‌గా ఉన్నాడు

కొంత ప్రచారం కావాలి. ప్రజా సమస్యలపై నుంచి అటెన్షన్ డైవర్షన్‌లో భాగంగానే సినిమా వాళ్ళ పైన రేవంత్ రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో జరిగిన మరణాలపైన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే చనిపోయిన గురుకుల పాఠశాల విద్యార్థులకు ఆటో డ్రైవర్ల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా ప్రభుత్వం చెల్లించాలి.. వీళ్ళందరూ చనిపోయిన వాళ్ళు.. కుటుంబాలు కాదు. మనుషులు కాదు అన్నట్టు.. సినిమా వాళ్లపైన పడి అటెన్షన్ డైవర్షన్ కోసం ముఖ్యమంత్రి పాకులాడారు. సినిమా వాళ్ళ నుంచి సెటిల్మెంట్ చేసుకొని ఇప్పుడు సైలెన్స్‌గా ఉన్నాడు. సినిమా వాళ్ళతోపాటు ఆత్మహత్యలు చేసుకున్న గురుకుల విద్యార్థులు, ఆటో డ్రైవర్లు, రైతన్నలు, నేతన్నల మరణాల పైన స్పందించాలి. వీళ్ళకి కూడా కనీసం 25 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలి.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ మంగళవారం 31, డిసెంబర్ 2024



# 2024 రాష్ట్రానికి గొప్ప సంవత్సరం!

● **ఎమ్మెల్యే యరపతినేని**



**పిడుగురాళ్ల, మహానాడు:** అరాచక వైసీపీ పాలనకు చరమ గీతం పాడి ఎన్డీఏ ప్రభుత్వానికి ఒక చారిత్రాత్మకమైన విజయాన్ని అందించిన గొప్ప సంవత్సరం 2024 అని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. అమలు కాని హామీలతో అధికారంలోకి వచ్చి, ఒక్క ఛాన్స్ అంటూ రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేసి, జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని 20 ఏళ్ళ వెనక్కి తీసుకువెళ్లారన్నారని విమర్శించారు. పల్నాడు జిల్లా, పిడుగురాళ్లలోని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కార్యాలయంలో యరపతినేని సోమవారం మీడియా సమా వేశం నిర్వహించి, మాట్లాడారు. తొలుత ఆయన ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

మూడు పార్టీల కలయికతో రాష్ట్ర అభివృద్ధి కావాలని 175 సీట్లు 164 సీట్లు కూటమి ప్రభుత్వానికి ప్రజలు కట్టబెట్టారన్నారని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనకున్న అనుభవంతో కేంద్రం సహకారంతో రాష్ట్రాన్ని ఇప్పుడిప్పుడే గాడిలో పెడుతున్నారని శ్రీనివాసరావు తెలిపారు. గత ఎన్నికల నాటికి రాష్ట్రంలోని ప్రధాన రహదారులన్నీ గుంతలమయమయ్యాయని ఈరోజు చూస్తే కొన్ని వందల కోట్లు వెచ్చించి గుంతలు లేని రహదారులుగా తయారయ్యాయన్నారు.

# రాహుల్ గాంధీ ఎక్కడకు పోయారు?

● **తెలంగాణలో క్షీణించిన శాంతిభద్రతలు**
● **డీపీలు లేవు.. ఏక్ పోలీసింగ్ ఎటు పోయింది?**
● **సాయి రెడ్డి సూసైడ్ నోట్ పై ఎందుకు కేస్ పెట్టలేదు?**
● **బీఆర్ఎస్ నేత డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్**

**హైదరాబాద్:** సంవత్సరం కాలంలో శాంతి భద్రతలపై ఇవాళ మీడియా సమావేశం పెట్టడం జరిగింది. తెలంగాణ వచ్చినప్పటి నుండి 2023 చివరి వరకు ఎంతో మంది మాటలు ,అంచనాలను పటాపంచలు చేస్తూ నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాధాన్యత ఇచ్చారు. శాంతి భద్రతల విషయంలో కేసీఆర్ మొదటి నిర్ణయంలోనే 700 కోట్ల రూపాయల నిధులు ఇచ్చారు. దేశంలోనే శాంతిభద్రతల విషయంలో దేశానికి ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం నిలిచింది.

నిన్న డిజిపి వార్షికమీడియా సమావేశంలో అన్ని అంశాలు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు రాష్ట్రానికి హోమ్ మంత్రి లేడు. ఇద్దరు డిజిపిలు మారారు. అప్పుడు ఉన్న అధికారులే ఇప్పుడు ఉన్నారు. పోలీస్ నియామకాలు దాదాపు ఎస్సైలు, కానిస్టేబుల్ 40 వేల నియామకాలు చేపట్టారు. ఒక్క సంవత్సరంలోనే శాంతిభద్రతల ఇంత దారుణంగా క్షీణించాయి.

నిన్న డీజీపీ కొన్ని లెక్కలు మాత్రమే మీడియా ముందు పెట్టారు. జగిత్యాలలో పెట్రోల్ బంక్‌లో పోలీస్‌లపై కాంగ్రెస్ వాళ్లు దాడి చేస్తే కూడా కేస్ పెట్టలేని పరిస్థితి. మీడియాలో సోషల్ మీడియాలో పోలీస్‌లపై వార్తలు రావడంతో అప్పుడు



జగిత్యాల ఎస్పీ కేసు నమోదు చేశారు. డబ్బుల కోసం హత్యలు 40 శాతం పెరిగాయి.అత్యాచారాలు పెరిగాయి. 82 శాతం 18 సంవత్సరాలలోపు ఉన్న మహిళలపై అత్యాచారాలు పెరిగాయి.

ఆనాడు కేసీఆర్ షి టీమ్స్ పెట్టారు మహిళల కోసం.ఎక్కడ పోయాడు ముఖ్యమంత్రి, హోమ్ మంత్రి. రాజ్యాంగం ను రక్షిస్తాను అంటాడు రాహుల్ గాంధీ. మరి ఎక్కడకు పోయారు గంజాయి స్మగ్లింగ్ పెరిగింది. ఎక్కడ పోయారు? సైబర్ క్రైమ్ కేస్ లు 50 శాతం పెరిగాయి.ఎక్కడ పోయారు సైబర్ క్రైమ్ పోలీసులు?

సైబర్ క్రైమ్ పోలీసులు కేవలం బీఆర్ఎస్ నాయకులు, సోషల్ మీడియా వాళ్ళ మీద మాత్రమే నిఘా పెట్టారు తప్ప బెట్టింగులు, లోన్ అప్స్,డిజిటల్ అరెస్టులపై దృష్టి పెట్టడం లేదు. గాంధీ భవన్ నుండి ఏ ఫిర్యాదు తీసుకోవాలని చెప్తే , అదే ఫిర్యాదు మీద బీఆర్ఎస్ నాయకులపై కేసులు పెడుతున్నారు పోలీసులు.

లగచర్లలో తిరుపతి రెడ్డి నేతృత్వంలో కరెంట్ బంద్ చేసి, ఇంటర్నెట్ తీసేసి గిరిజన మహిళల ను వేదించారు. వాళ్ళు స్వయంగా నేషనల్ హుమెన్ రైట్స్ ముందు చెప్పారు. పోలీసులు ఇవాళ ధర్నా చేస్తున్న పరిస్థితి వచ్చింది. డీపీ లు లేవు. ఏక్ పోలీసింగ్ ఎటు పోయింది? స్వయంగా ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు ఇవాళ ఏమైంది. పోలీసుల ఆత్మహత్యలు పెరిగాయి వాటిపై మాట్లాడడం లేదు.

కొండారెడ్డిపల్లిలో సాయి రెడ్డి అనే మాజీ సర్పంచ్ సూసైడ్ నోట్ రాసి చనిపోయాడు దానిపై మాట్లాడలేదు డీజీపీ. కొండా రెడ్డి పల్లిలో రుణమాఫీ గురించి కవరేజ్ కు వెళ్తే, మహిళ జర్నలిస్టులపై దాడి చేశారు దానిపై మాట్లాడడం లేదు. తిరిగి జర్నలిస్టులపైననే కేసులు పెట్టారు. సాయి రెడ్డి సూసైడ్ నోట్ పై ఎందుకు కేస్ పెట్టలేదు? ఎమ్మెల్యేలపై కూడా పోలీస్ పట్టించుకోలేదు కాకపోగా తిరిగి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కేసు పెట్టారు. పోలీసుల ఆత్మహత్యలపై ఎందుకు ఎవరు స్పందించడం లేదు? ముఖ్యమంత్రి అంతర్ భద్రతలో స్పెషల్ పోలీస్‌లను తీసివేసి, ఎఆర్ వాళ్ళను పెట్టారు.దీనిపై ఎందుకు మాట్లాడడం లేదు?

ప్రెస్‌మీట్‌లో బీఆర్ఎస్ నేతలు కురవ విజయ్ కుమార్, అభిలాష్ రంగినేని, తుంగ బాలు, వీరబాబు పాల్గొన్నారు.



## చంద్రబాబు నేతృత్వంలో
# బీసీలకు అందలం

● **సీఎస్‌గా బీసీ బిడ్డ విజయానంద్ నియామకంపై మంత్రి సవిత హర్షం**

**అమరావతి:** బీసీల పట్ల నిబద్ధతను సీఎం చంద్రబాబు నాయుడును మరోసారి చాటుకున్నారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత కొనియాడారు. నూతన సీఎస్‌గా బీసీ బిడ్డ విజయానంద్‌ను నియమించినందుకు సీఎం చంద్రబాబుకు మంత్రి ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. టీడీపీ ఆవిర్భావ నుంచి బీసీలకు పెద్దపీట వేస్తూ వస్తోందన్నారు.

అన్న ఎన్టీఆర్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు... బడుగు బలహీన వర్గాల వారిని రాజ్యాధికారంలో భాగస్వాములను చేస్తూ వస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా విజయానంద్ కు సీఎం చంద్రబాబుకు అవకాశమిచ్చారన్నారు. ఏపీ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా ఓ బీసీ అధికారి సీఎస్ నియమితులవ్వడం గర్వంగా ఉందన్నారు. బీసీ బిడ్డకు కీలకమైన బాధ్యతలు అప్పగించినందుకు సీఎం చంద్రబాబుకు మంత్రి ధన్యవాదాలు తెలిపారు.

**బీసీలకు కీలక బాధ్యతలు**

చంద్రబాబు నాయకత్వంలో బీసీ నేతలకు, అధికారులకు ఎప్పుడూ సమున్నత గౌరవం లభిస్తోందని మంత్రి సవిత తెలిపారు. తన కేబినెట్‌లో మంత్రులుగా ఎనిమిది మందికి అవకాశమిచ్చారన్నారు. మరో బీసీ సీనియర్ నేత చింతాలయ అయ్యన్న పాత్రుడిని శాసన సభ స్పీకర్‌గా నియమించారన్నారు. కింజరాపు రామ్మోహన్ నాయుడుకు కేంద్ర మంత్రిగా అవకాశమిచ్చారన్నారు. తెలుగుదేశం రాష్ట్ర పార్టీ అధ్యక్షునిగా బీసీ నేత పల్లా శ్రీనివాస్ నిమియతులయ్యారన్నారు. సీఎస్‌తోపాటు డీజీపీ ద్వారకా తిరుమలరావు, టీటీడీ చైర్మన్ శ్యామలరావు కూడా బీసీలు కావడం గర్వకారణమన్నారు. అయిదేళ్ల జగన్ పాలనలో ఏనాడూ బీసీలను పట్టించుకున్న పాపానలోలేదన్నారు. కీలకమైన పదవులన్నీ ఒకే సామాజిక వర్గానికి కట్టబెట్టారన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు బడుగు బలహీన వర్గాల వారిని రాజ్యాధికారంలో భాగస్వాములు చేస్తున్నారని మంత్రి సవిత కొనియాడారు.

# మన్మోహన్ సింగ్‌ని దేశ రాజకీయాలకు పరిచయం చేసింది మన పీవీ

● **శాసనసభలో మాజీ మంత్రి హరీశ్ రావు**

**హైదరాబాద్:** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కి సంతాపం తెలిపేందుకు సభా నాయకులు రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బీఆర్ఎస్ పార్టీ పక్షాన సంపూర్ణంగా బలపరుస్తున్నం. వారు పెద్దల సభలో 33 సంవత్సరాలు పని చేశారు. ఈరోజు మన పెద్దల సభ శాసనమండలిలో కూడా వారికి నివాళులర్పిస్తే మరింత బాగుండేది. ఎందుకు మండలిలో పెట్టలేదని చాలా మంది అడుగుతున్నారు.

మన్మోహన్ సింగ్ మన మధ్య లేకపోయినా, వారి సేవలు చరిత్ర ఉన్నంతకాలం ఉంటాయి. సామాన్య కుటుంబంలో పుట్టి, వీధి దీపాల మధ్య, లాంతర్లు పెట్టుకొని, స్కాలర్ షిప్ మీద ఆధారపడి చదువుకొని అసమాన్య వ్యక్తిగా ఎదిగారు. ఆర్థిక శాస్త్రాన్ని బోధించే అధ్యాపకుడిగా, దేశ ఆర్థిక విధానాలను నిర్దేశించే స్థాయికి వెళ్లారంటే, వారి క్రమశిక్షణ గలిగిన వ్యక్తిత్వం, దేశం కోసం కష్టపడి పనిచేయాలనే పట్టుదలే కారణం.

విదేశాల్లో కూడా వారికెన్నో గొప్ప అవకాశాలొచ్చాయి. విదేశాల్లో పెద్ద ఉద్యోగాలను తిరస్కరించి, ఈ దేశం నాకు ముఖ్యం అని మాతృభూమి కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయులు వారు. వారేనాడూ పదవుల కోసం ఆయన ప్రాకులాడలేదు, పదవులే ఆయన దగ్గరకు వచ్చాయి.

యూజీసీ చైర్మన్‌గా, ఆర్బీఐ గవర్నర్‌గా, ఆర్థికశాఖ ముఖ్య సలహా దారుగా, ప్లానింగ్ కమిషన్ డిప్యూటీ చైర్మన్‌గా, ఆటమిక్ ఎనర్జీ, స్పేస్ కమిషన్ సభ్యుడిగా,దేశ ఆర్థిక మంత్రిగా, ప్రధానిగా ఎన్నో గొప్ప పదవుల్ని అంకితభావంతో నిర్వహించిన గొప్ప వ్యక్తి మన్మోహన్ సింగ్ . మన్మోహన్ సింగ్ ని దేశ రాజకీయాలకు పరిచయం చేసింది మన తెలంగాణ ముద్దుబిడ్డ పీవీ నర్సింహరావు.

పీవీతన కేబినెట్లో మన్మోహన్ సింగ్‌ని ఆర్థికశాఖ మంత్రిగా తీసుకున్నారు. పీవీ ఏ నమ్మకాన్ని వమ్ము చేయకుండా దేశ ఆర్థికరంగానికి తనదైన శైలిలో దశ దిశను చూపిన వ్యక్తి మన్మోహన్ సింగ్. పారిశ్రామిక విధానాలను మార్చి పీవీ గొప్ప పేరు తెచ్చుకుంటే, ఆర్థిక విధానాలను సవరించి ఆర్థిక మంత్రిగా మన్మోహన్ సింగ్ పేరు తెచ్చుకున్నారు.

దేశాన్ని దివాళా పరిస్థితుల నుంచి గట్టెక్కించిన పీవీకి మన్మోహన్ సింగ్ ఒక చోదకశక్తిగా పనిచేశారు. మన్మోహన్ మిక్స్ అనే స్థాయికి దేశ ఆర్థిక విధానాలను ప్రభావితం చేశారు. మన్మోహన్ సింగ్ మచ్చలేని నాయకుడు, అత్యంత ఉన్నతంగా సాధాసీదా జీవితం గడిపిన మహనీయులు. యూపీఏ -2లో చాలా కుంభకోణాలు, కేసులు, అరెస్టులు జరిగినట్లుగా వార్తలు వచ్చాయి.

అయినా మన్మోహన్ సింగ్‌కి ఒక చిన్న మచ్చకూడా రాలేదంటే వారి గొప్పతనమే. అకడమిషియన్‌గా, అడ్మినిస్ట్రేటర్‌గా,



రాజ్యసభ సభ్యుడిగా, ఆర్థిక మంత్రిగా, ప్రధానిగా మన్మోహన్ దేశంపై తనదైన ముద్ర వేశారు. ఆర్బీఐ గవర్నర్‌గా కరెన్సీ నోట్లపై సంతకం చేసిన మన్మోహన్ సింగ్ ఆర్థికమంత్రిగా, ప్రధానమంత్రిగా దేశంపై చెరగని సంతకం చేశారు. తరతరాలు గుర్తుంచుకునేలా ఆయన జీవితం దేశ సేవలో ధన్యమైంది.

రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా బీఆర్ఎస్ పార్టీ స్వాగతిస్తుంది, సంపూర్ణ మద్దతిస్తుంది. మన్మోహన్ సింగ్ విగ్రహం పెట్టడానికి మేం మద్దతు పలుకుతున్నం. కారణాలేమోగానీ పీవీ మరణించిన రోజు పట్టించుకోలేదు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు పీవీ ఘాట్ ను ఏర్పాటు చేశారు. పీవీ పేరిట యూనివర్సిటీ ఏర్పాటు చేసి, పీవీ నిలువెత్తు విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. నెక్లెస్ రోడ్డుకు పీవీ పేరును పెట్టి, వారి జయంతి, వర్థంతులను అధికారికంగా జరిపించారు.

పీవీశతజయంతి ఉత్సవాలను ఘనంగా జరిపి, మన పీవీ, మన ఠీవి అని వారి ఖ్యాతిని చాటారు బీఆర్ఎస్ ప్రభుత్వ అధినేత కేసీఆర్. కొత్తగా ఏర్పాటు చేసే స్కిల్ యూనివర్సిటీకి మన్మోహన్ సింగ్ పేరు పెట్టాలని కోరుతున్నాను. మన్మోహన్ సింగ్ కి భారత రత్న ఇవ్వాలని ఈ రోజు సభలో పెట్టిన తీర్మానాన్ని మేం సమర్థిస్తున్నం. ఇదే సభలో కేసీఆర్ పీవీకి భారత రత్న ఇవ్వాలని తీర్మానం చేసి కేంద్రానికి పంపితే, వారికి భారత రత్న ఇచ్చారు.

మన్మోహన్ సింగ్ లాయలిస్టు. వారికి ఎన్నో చేదు అనుభవాలు జరిగాయి. వారిని మౌన ముని అన్నారు. గాడితప్పిన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి ఐదేండ్ల మైనారిటీ ప్రభుత్వాన్ని నడిపారు పీవీ, మన్మోహన్. ఐదేండ్ల తర్వాత కాంగ్రెస్ ఓడిపోతే, ఆ ఓటమికి మన్మోహన్ సింగ్, పీవీ ఆర్థిక విధానాలు కారణమని ఏఐసీసీ ఆంటోనీ కమిటీ రిపోర్టు ఇచ్చింది.

దీనిపై ఏఐసీసీలో చర్చపెడితే కంట తడి పెట్టారే తప్ప, తనను తప్పుపట్టారని కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఒక్క మాట మాట్లాడలేదు మన్మోహన్. అందుకే ఆయన్ను లాయలిస్టు అన్నారు. ఆనాడు మన్మోహన్ కంటతడి పెట్టిన వార్తపై దేశమంతా చర్చ జరిగింది. మరో సందర్భంలో యూపీఏ భాగస్వామి లాలూ ప్రసాద్ యాదవ్‌కి 2 ఏండ్ల జైలు శిక్ష పడితే, వారిని రక్షించేందుకు ఒక ఆర్డినెన్స్ తెచ్చారు.

అపుడు మన్మోహన్ ప్రధానిగా ఉన్నారు. తమ నిర్ణయం సరైందేనని చెప్పాలని ఏఐసీసీ కార్యాలయంలో ప్రెస్ మీట్ పెట్టారు. అక్కడికి రాహుల్ గాంధీ వచ్చి ఆర్డినెన్స్ కాపీలను చింపివేశారు. ఒక ప్రధానిగా మన్మోహన్ సింగ్, వారి క్యాబినెట్ నిర్ణయం తీసుకుంటే, రాహుల్ గాంధీ తప్పుపట్టారు. అయినా, మన్మోహన్ మౌన మునిలాగానే ఉన్నారు తప్ప, నోరు తెరవని లాయలిస్టు, గొప్ప వ్యక్తి.

ఎన్ని ఇబ్బందులు ఎదుర్కున్నా కాంగ్రెస్ పార్టీ పట్ల మన్మోహన్ సింగ్ లాయలిటీ గొప్పది. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నపుడే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. 2004లో కాంగ్రెస్ పార్టీ టీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకున్నపుడు, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేస్తామని స్వయంగా సోనియా గాంధీ కరీంనగర్ సభలో ప్రకటన చేశారు. రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అపుడు మన్మోహన్ సింగ్ పిలిచి, కేంద్ర క్యాబినెట్లో చేరండి అని కేసీఆర్ ని అడిగారు.

అపుడు కేసీఆర్ తాము మంత్రి పదవుల కోసం ఢిల్లీకి రాలేదని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం మాత్రమే వచ్చామని బదులిచ్చారు. అపుడు మేం తెలంగాణ తప్పకుండా ఏర్పాటు చేస్తాం అని సోనియా, మన్మోహన్ హామీ ఇవ్వగా, కామన్ మినిమమ్ ప్రోగ్రాంలో తెలంగాణ అంశాన్ని చేర్చాలని కోరిన తర్వాతే కేబినెట్లో చేరేందుకు అంగీకరించారు. కేంద్ర నౌకాయాన మంత్రిగా కేసీఆర్ కిస్తే, డీఎంకే పార్టీ కోసం ఆ శాఖను తిరిగి ఇచ్చేశారు కేసీఆర్. ఆ సమయంలో 6 నెలల పాటు ఏశాఖ లేని కేంద్రమంత్రిగా ఉన్నారు. కేసీఆర్ తెలంగాణ కోసమే శాఖలేని మంత్రిగా ఉండాల్సి వచ్చింది. ఆరోజు కేసీఆర్‌ని మన్మోహన్ సింగ్ ప్రశంసించారు.



## ప్రజారోగ్యానికి కూటమి
# ప్రభుత్వం పెద్దపీట

● **గుడివాడ ఎమ్మెల్యే రాము**

**గుడివాడ, మహానాడు:** ప్రజారోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ... పేద వర్గాలందరికీ వైద్య సేవలు అందించేలా కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందని గుడి వాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. పట్టణం ఏలూరు రోడ్డులోని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కార్యాలయం ప్రజా వేదికలో గుడివాడ, గుడ్లవల్లేరు, నందివాడ మండలాలకు చెందిన 25 మందికి మంజూరైన రూ.56,95,837 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సోమవారం ఉదయం పంపిణీ చేశారు.

# రాష్ట్రంలో రెండు లక్షల రుణమాఫీ పథకానికి స్ఫూర్తి ప్రదాత మన్మోహన్

● **అసెంబ్లీలో దివంగత ప్రధాని మన్మోహన్ సింగ్ సంతాప తీర్మానం సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**హైదరాబాద్:** ఎందరో పుడతారు మాయం అవుతారు. కొందరు మాత్రమే ఈ భూమిపై మానవీయ పరిమళాలు వెదజల్లుతారు. అందులో దివంగత నేత మన్మోహన్ సింగ్ ఒకరు. తెలంగాణ రాష్ట్రం ఉన్నంతకాలం మన్మోహన్ పేరు చిరస్థాయిగా ఉంటుంది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు పార్లమెంట్లో అవసరమైన బలం లేకున్నా, ప్రతిపక్షాలను ఒప్పించి యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ, ప్రధాని మన్మోహన్ తెలంగాణ బిల్లును ఆమోదింప చేశారు.

దేశంలో మొట్టమొదటిసారి రైతు రుణమాఫీ చేసిన ప్రధాని, నేడు రాష్ట్రంలో రెండు లక్షల రుణమాఫీ పథకానికి స్ఫూర్తి ప్రదాత మన్మోహన్. హైదరాబాదులో మన్మోహన్ సింగ్ విగ్రహం ఏర్పాటు, ఆయనకు భారతరత్న ఇవ్వాలన్న సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన తీర్మానానికి సంపూర్ణ మద్దతు వ్యక్తం చేస్తున్నాను. మన్మోహన్ సింగ్ ప్రతి పదవికి వన్నె తెచ్చారు. ప్రతి బాధ్యతలో కఠిన నిర్ణయాలు తీసుకున్నారు.

దేశ ఆర్థిక పరిస్థితులే కాదు సామాజిక పరిస్థితులు అర్థం చేసుకొని అనేక చట్టాలు తెచ్చిన ఘనత మన్మోహన్ సింగ్ దే. సామాన్యుడు సమాచారాన్ని తెలుసుకునే సమాచార హక్కు చట్టాన్ని తీసుకువచ్చారు. దేశగతినే మార్చిన ఉపాధి హామీ పథకం చట్టాన్ని ఆయన తీసుకువచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సంక్షోభంతో ఇబ్బందులు ఏర్పడగా, ఈ చట్టం ద్వారా



దేశ ప్రజలు ఆర్థిక మాధ్యం బారిన పడకుండా కాపాడగలిగారు. ఆత్మగౌరవం లేకుండా అడవుల్లో పలికే వారి కోసం అటవీ హక్కు చట్టాన్ని తీసుకువచ్చారు. భూసేకరణ చట్టం తీసుకువచ్చి దేశంలో ప్రగతిశీల వాదుల మన్ననలు పొందారు. అమానవీయమైన స్కావెంజర్స్ చట్టాన్ని పూర్తిగా రద్దు చేసి, వారికి భద్రత కల్పిస్తూ ప్రపంచంలో భారతదేశంపై గౌరవం పెంచారు.

## బియ్యం కేసులో
# జయసుధకు ముందస్తు బెయిల్

**మచిలీపట్నం, మహానాడు:** రేషన్ బియ్యం మాయం కేసులో మాజీమంత్రి పేర్ని నాని భార్య జయసుధకు ముందస్తు బెయిల్ మంజూరు అయింది. తొమ్మిదో అదనపు జిల్లా సెషన్స్ జడ్జి బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. విచారణలో పోలీసులకు సహకరించాలని ఉత్తర్వుల్లో న్యాయమూర్తి పేర్కొన్నారు.



జనం గుండె చప్పుడు
# మహానాడు
6
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 31, డిసెంబర్ 2024

# తెలంగాణకు ఆత్మబంధువు మన్మోహన్ సింగ్

- ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహం ఏర్పాటు
- అసెంబ్లీలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- మన్మోహన్ సింగ్‌కు భారత రత్న ఇవ్వాలని తీర్మానం



**హైదరాబాద్:** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం ఈ దేశానికి తీరని లోటు. మౌనముని అంటూ ఎన్ని విమర్శలు వచ్చినా ఆయన తన సహనాన్ని కోల్పోలేదు. దేశాన్ని ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేయడంపైనే ఆయన దృష్టిసారించారు. ఆర్థిక, రాజకీయ అంశాల్లో ఆదర్శంగా తీసుకునే వారిలో మన్మోహన్ సింగ్ మొదటి వరుసలో ఉంటారు.

ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఆనాడు పార్లమెంటు సభ్యులుగా మాతో పాటు ఆయన ఢిల్లీలో నిరసనలో పాల్గొన్నారు. ఇది మాకు జీవిత కాలం గుర్తుండిపోయే సంఘటన. పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని నిరసనలో పాల్గొనడం వారి నిరాడంబరతకు నిదర్శనం. ఉపాధి హామీ పథకం తెచ్చి పేదలకు 100 రోజుల పని కల్పించిన వ్యక్తి మన్మోహన్ సింగ్. ఫుడ్ సెక్యూరిటీ, సమాచార హక్కు చట్టాలను తీసుకువచ్చిన గొప్ప వ్యక్తి ఆయన.

2013 భూసేకరణ చట్టం తెచ్చి భూమి లేని పేదలకు మేలు జరిగేలా చేశారు. 2006 అటవీ హక్కుల చట్టాన్ని తీసుకొచ్చిన వ్యక్తి మన్మోహన్ . అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగిస్తూ ఆయన చట్టాలు తీసుకొచ్చారు. అలాంటి గొప్ప మానవతావాదిని కోల్పోవడం దురదృష్టకరం ఆయన తీసుకొచ్చిన సరళీకృత విధానాలు దేశం దశ-దిశను మార్చాయి.

దేశానికి ఆయన మాజీ ప్రధాని, మాజీ ఆర్థిక మంత్రి...కానీ తెలంగాణకు ఆయన ఆత్మబంధువు. తెలంగాణకు పురుడుపోసిన వ్యక్తిగా అయన్ను ఇక్కడి ప్రజలు గుండెల్లో పెట్టుకుంటారు. దేశానికి మన్మోహన్ చేసిన సేవలు చిరస్మరణీయం. దేశానికి ఆయన చేసిన సేవలకు మన్మోహన్ సింగ్ కు భారత రత్న ఇవ్వాలని తీర్మానం చేస్తున్నాం. పార్టీలకు అతీతంగా మన్మోహన్ పట్ల ఏకాభిప్రాయం వ్యక్తం చేయాల్సిన అవసరం ఉంది.

మన్మోహన్ సింగ్తో జైపాల్ రెడ్డికి ఎంతో సన్నిహిత సంబంధం ఉంది. ఆయన నాయకత్వంలో తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన గొప్ప వ్యక్తి మన్మోహన్ సింగ్. అలాంటి ఆయనకు హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లో మన్మోహన్ సింగ్ విగ్రహం ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించుకున్నాం. ఆయన విగ్రహం ఎక్కడ ఏర్పాటు చేస్తే బాగుంటుందో సభ్యుల సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరుతున్నాం. తెలంగాణ గడ్డపై మన్మోహన్ సింగ్ విగ్రహం పెట్టడం సముచితం అని మేం భావిస్తున్నాం.

# సీఎస్‌గా 'బీసీ' నియామకం చంద్రబాబు నిబద్ధతకు నిదర్శనం

- మంత్రి కొల్లు రవీంద్ర




**అమరావతి, మహానాడు:** రాష్ట్ర పాలనా యంత్రాంగంలో అత్యంత కీలక స్థానంలో బీసీ వ్యక్తిని నియమించడం బీసీల పట్ల ముఖ్యమంత్రికి ఉన్న నిబద్ధతకు నిదర్శనం. బలహీన వర్గాలను బలమైన వర్గంగా గుర్తించే ఏకైక నాయకుడు చంద్రబాబేనని మరోసారి నిరూపించుకున్నారని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర సోమ వారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీసీ నాయకులకు, అధికారులకు ఎప్పుడూ సమున్నత గౌరవం కల్పించడంలో తనకు తానే సాటి అని మరోసారి చాటి చెప్పారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో తొలిసారి బీసీ వ్యక్తిని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమించడం సంతోషంగా ఉంది. డీజీపీగా బీసీ, పార్టీ అధ్యక్ష బాధ్యతలు బీసీ నాయకులకు ఇచ్చి బీసీల పట్ల తనకున్న ప్రేమా భిమానాలను చాటుకున్నారు. ఒక బీసీ నాయకునిగా సాటి బీసీ వ్యక్తికి ఇంతటి గొప్ప గౌరవం కల్పించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు హృదయపూర్వ ధన్యవాదాలు. ప్రధాన కార్యదర్శిగా కూటమి ప్రభుత్వ అంచనాలను అందుకుంటారని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు.



# బీసీ, ఎస్సీ వర్గాల ప్రతినిధి 'కూటమి'

- మంత్రి అనగాని సత్య ప్రసాద్

**అమరావతి:** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన విజయానంద్ కి మంత్రి అనగాని సత్య ప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీసీ సామాజిక వర్గం నుంచి వచ్చిన విజయానంద్‌కి రాష్ట్రంలోని కీలక పదవిని అప్పగించిన చంద్రబాబు బడుగు బలహీన వర్గాల పట్ల తన చిత్తశుద్ధిని మరోసారి నిరూపించుకున్నారు. కూటమి ప్రభుత్వం అంటేనే బీసీ, ఎస్సీ వర్గాల ప్రతినిధి అని మరోసారి రుజువయింది.. చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపించడంలో సిఎస్‌గా విజయానంద్ విజయవంతంగా పనిచేయగలరని ఆకాంక్షిస్తున్నట్టు సత్యప్రసాద్ తెలిపారు.

# చెల్లని గాంధీగిరి

## - చరిత్ర చెప్పని పాఠాలు!


గాంధీగిరి, నెహ్రూయిజంలు 1947 వ సంవత్సరంలో భారతీయులకు స్వేచ్ఛావాయువులు ప్రసాదించాయి అనుకుంటే పెద్ద తప్పులో కాలేసినట్లే! కేవలం వాళ్లిద్దరు వల్లించిన అహింస, శాంతివచనాలకు భీతిల్లి ఆంగ్లేయులు భారతదేశానికి స్వాతంత్ర్యం ఇచ్చి వెళ్లారని ఎవరైనా భావిస్తే, అంతకంటే ఘోరం మరొకటి ఉండదు! ఓవైపు, అధర్మం రాజ్యం ఏలుతుంటే, మరోవైపు శాంతి కాముకత్వం ప్రదర్శించుమని ఏ ఇతిహాసం చెప్పలేదు! అన్యాయాన్ని ఎదిరించడానికి అహింసా మార్గాన్ని అనుసరించడం మాత్రమే పరమధర్మమని ఏ ప్రాచీనవ్యాయమూ నొక్కి వక్కాణించ లేదు!

ఆ మాటకొస్తే, లంకలో శ్రీరాముడు శాంతిజపం చేస్తూ కూచుని ఉంటే, ఆనాడు రావణాసురుడు సీతను వదిలేసే వాడా? కురుక్షేత్ర సంగ్రామం జరపకుండా అహింసా మార్గాన్ని అనుసరించి ఉంటే, మహాభారతంలో పాండవులు తమ న్యాయమైన రాజ్యభాగాన్ని సాధించే వాళ్లా? నెవర్, అలా ఎన్నటికీ సాధ్యమయ్యేది కాదు! అందుకే, దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కోసం, అధర్మాన్ని, అన్యాయాన్ని నిలువరించడం కోసం సామ, దాన, బేధ, దండోపాయాలను ఉపయోగించాలని మన పెద్దలు ఏనాడో చెప్పారు!

ఇక, శతాబ్దాల విదేశీపాలనకు చరమగీతం పాడుతూ భారతీయులు బానిస సంకెళ్లను తెంచుకునే క్రమంలో 1857 విప్లవమే తొలి అడుగు! వినాయక్ దామోదర్ సావర్కర్ ప్రకారం మీరట్లో ఉవ్వెత్తున ఎగసిన ఆ సిపాయిల తిరుగుబాటును మొదటి స్వతంత్ర్య సంగ్రామంగా పరిగణిస్తే, 1946 వ సంవత్సరం బాంబేలో రాజుకున్న నేవీ మ్యుటినీని ఆఖరిపోరాటంగా ఉటంకించవచ్చు!

ఆనాటి ఆ ఇండియన్ రెబెలియన్ను ఝాన్సీ లక్ష్మీబాయి, నానా సాహెబ్, తాంతియా తోపే లాంటి వాళు నడిపిస్తే, రాయల్ ఇండియన్ నేవీకి చెందిన సలీల్ శ్యాం, బీసీ దత్, మదన్ సింగ్ లాంటి వాళ్లు చివరిదైన నేవీ రెబెలియన్లో తిరుగుబాటు బావుటా ఎగురవేశారు! ఇదిలా ఉంటే, బెంగాల్ మాజీ గవర్నర్ పీబీ చక్రవర్తి అడిగిన ప్రశ్నలకు స్పందిస్తూ, క్లెమెంట్ అట్లీ చెప్పిన కొన్ని సమాధానాలు భారతీయులు స్వేచ్ఛా వాయువులు పీల్చడం వెనక ఉన్న అసలు కారణాలను ఆ తరవాత క్రమంలో తేటతెల్లం చేశాయి!

నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఇండియన్ నేషనల్ ఆర్మీ మాంచి దూకుడుపై ఉండటం, అప్పటి బ్రిటిష్ ఆర్మీలో అధిక శాతంగా ఉన్న ఇండియన్స్ లో పెద్దఎత్తున రివోల్ట్ రావడం, బాంబే నేవీ మ్యుటినీ, వలస పాలకుల గుండెల్లో



రైళ్లు పరిగెత్తించి, తీవ్ర కలవరపాటుకు గురిచేశాయి! అంతకుముందు 1939 నుంచి 1945 వరకు జరిగిన రెండవ ప్రపంచ యుద్ధంలో సాంకేతికంగా ఇంగ్లాండ్ గెలిచినా, వాళ్ల ఆర్థిక పరిస్థితి చిద్రం ఐంది!

దీంతో, వెనకడుగు వేసిన సామ్రాజ్యవాద ప్రభుత్వం, భారతదేశం లాంటి అతిపెద్ద కాలనీని ఇకపై భరించలేమని ఒక నిర్ధారణకు వచ్చింది! ఆ తరవాతే 1947, ఆగస్టు 15 వ తేదీన స్వాతంత్ర్యం ప్రకటించింది! సరిగ్గా ఇవే విషయాలను ఆ సమయంలో బ్రిటన్ ప్రధానిగా ఉన్న క్లెమెంట్ అట్లీ చేసిన వ్యాఖ్యలు ధృవీకరిస్తున్నాయి!

కాగా, ఈ కారణాలన్నిటినీ కప్పి పుచ్చుతూ, కేవలం అహింసామార్గంలో మోహన్ దాస్ కరంచంద్ గాంధీ నడిపిన శాంతియుత ఉద్యమం ద్వారానే భారత్ కు స్వాతంత్ర్యం సిద్ధించిందనేది మన చరిత్ర పుస్తకాలు చెప్తున్న




పాఠం! గాంధీ చేపట్టిన సహాయ నిరాకరణ, పౌరుల శాసనోల్లంఘన , క్విట్ ఇండియా ఉద్యమాలు మనకు స్వాతంత్ర్యాన్ని సాధించి పెట్టాయనేది సోకాల్డ్ హిస్టరీ పాఠ్యాంశాల ఉవాచ!

కానీ, కొంచెం లోతుగా పరిశీలిస్తే, ఇవి వట్టి డొల్ల అని ఇట్టే తెలిసిపోతుంది! స్వతహాగా కాస్త చంచల స్వభావం కలిగిన గాంధీ, ఈ మూడు ఉద్యమాలనూ స్వయంగా నిర్వీర్యం చేశాడు! 1919-21 ల మధ్య పిలుపిచ్చిన సహాయ నిరాకరణ ఉద్యమం ఉచ్ఛ స్థాయికి చేరుతున్న దశలో, ఉత్తరప్రదేశ్ గోరఖ్ పూర్ జిల్లాలోని చౌరీ చౌరా గ్రామంలో ఉద్యమకారులు పోలీస్ స్టేషన్ కు నిప్పంటించిన ఒక చిన్నఘటనకు వెరసి, దాన్ని విరమింపజేశాడు! 1930 లో శాసనోల్లంఘనలో భాగంగా ఉప్పు చట్టాలకు వ్యతిరేకంగా చేపట్టిన దండిమార్చ్ ది అదే పరిస్థితి!


కొన్ని మినహాయింపుల కోసం రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొనేందుకు ఒప్పుకుంటూ వైస్రాయ్ లార్డ్ ఇర్విన్ తో గాంధీ దొంగచాటుగా చేసుకున్న ఒప్పందంతో ఉప్పుసత్యాగ్రహం చతికిలబడింది! ఇదే అంశంపై నెహ్రూ నిలదీసినప్పుడు తన చంచల స్వభావాన్ని గాంధీ స్వయంగా ఒప్పుకున్నాడు!

ఇక, 1942 వ సంవత్సరంలోని క్విట్ ఇండియా నినాదం కేవలం రెండంటే రెండే నెలలకు మూగబోయింది! గాంధీ ప్రకటనలో నిర్దిష్ట కార్యాచరణ లేకపోవడం, ఆయన నిర్ణయంపై కాంగ్రెస్లోనే భిన్నాభిప్రాయాలు వ్యక్తమవడం, ఇండియన్ ముస్లింలీగ్ , కమ్యూనిస్టు పార్టీ, హిందూ మహాసభలు, ఆ మూవ్మెంటును తీవ్రంగా వ్యతిరేకించడం, అనేక మంది స్వాతంత్రోద్యమకార్లు జైళ్ల పాలవడం ఇందుకు ప్రధాన కారణాలు!

అందుకే, భారత్ కు స్వాతంత్ర్యం ఇవ్వాలనే తమ నిర్ణయంపై మోహన్ దాస్ కరంచంద్ గాంధీ చేసిన అహింసాయుత పోరాటం ప్రభావం ఏమాత్రం లేదంటారు ఆనాటి బ్రిటన్ ప్రైమ్ మినిస్టర్ క్లెమెంట్ అట్లీ! ఈ నేపథ్యంలో, ఆనాటి ఆ పోరులో చోటు చేసుకున్న అనేక పరిణామాలు, వందల మంది విప్లవకారుల ప్రాణ త్యాగాలన్నిటినీ తోసిరాజని కేవలం గాంధీ, నెహ్రూలు అనుసరించిన అహింస, శాంతియుత విధానాల వల్ల మాత్రమే స్వాతంత్ర్యం వచ్చిందని రాజ్యప్రేరేపిత మార్క్సిస్టు చరిత్రకారులు పుస్తకాలు రాయడం నిజంగా మన దౌర్భాగ్యం!

తొలి ప్రధానమంత్రిగా దేశ అధికార పీఠాన్ని ఎక్కిన జవహర్ లాల్ నెహ్రూ బెదిరింపులకు దాసోహం అంటూ, ఇలాంటి నిజాలేవీ భవిష్యత్తరాల కు తెలియకుండా, వాటిని కాలగర్భంలో కలుపుతూ, పూర్తి ఉద్దేశపూర్వకంగా ప్రస్తుతం మనం చదువుతున్న చరిత్రరచన జరిగింది! ప్రజలను, విద్యార్థులను తప్పుదోవ పట్టించేలా, ఆనాటి కుహనా చరిత్రకారులు చరిత్రను వక్రీకరించి లిఖించారు!

దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన క్రెడిట్ అంతా ఒక్క భారత జాతీయ కాంగ్రెస్ కే ధారాదత్తం చేసేశారు! పైపెచ్చు, హోరాహోరీగా సాగిన స్వతంత్ర సంగ్రామంలో ప్రాణాలొడ్డిన విప్లవకారులపై ఉగ్రవాదులనే ముద్రవేశారు! భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురు లాంటి ఎందరో స్వతంత్ర సమరయోధుల కు సరైన గుర్తింపు ఇవ్వకుండా, మన పాఠ్యపుస్తకాలు ఇప్పటికీ వాళ్లను టెర్రరిస్టులుగా పేర్కొనడం శోచనీయం!



**- సూరజ్ వి. భరద్వాజ్**

# తెలంగాణ పాలిట శనిలా దాపురించిన కాంగ్రెస్

- అన్ని వర్గాల ప్రజలు అన్యాయానికి గురవుతున్నారు
- రుణమాఫీలో మోసం.. రైతు భరోసా పేరిట దగా
- రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదు
- మహిళా భద్రతను గాలికొదిలేసిన సీఎం రేవంత్ రెడ్డి
- మహిళా భద్రతపై సీఎం ప్రత్యేకంగా సమీక్షించాలి
- కాంగ్రెస్ పాలనలో నిజామాబాద్ అనాథగా మారింది
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలు

**నిజామాబాద్,మహానాడు:**

తెలంగాణ పాలిట కాంగ్రెస్ పార్టీ శనిలా దాపురించిందని, కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు అన్యాయానికి, మోసానికి గురవుతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. కల్లిబొల్లి మాటలు చెప్పి, ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ దుష్టపరిపాలనకు తెరతీసిందని ధ్వజమెత్తారు.

రైతు రుణమాఫీ పూర్తిగా చేయకుండా రైతులను మోసం చేసిన సీఎం రేవంత్ రెడ్డి... ఇప్పుడు రైతు భరోసాకు అనేక షరతులు విధించే ప్రయత్నం చేస్తూ దగా చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదన్న విషయం డీజీపీ వెల్లడించిన గణాంకాలు స్పష్టం చేస్తున్నాయని ప్రస్తావించారు. అక్రమ కేసులు బనాయిస్తూ సీఎం రేవంత్ రెడ్డి రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని తెలిపారు.

సోమవారం నాడు ఎమ్మెల్సీ కవిత బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. పదేళ్ల పాటు ప్రజలను కేసీఆర్ కన్నబిడ్డలను చూసుకున్నట్లుగా చూసుకున్నారని, కానీ కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని చెప్పారు. రైతు బంధు ఇవ్వాలన్న సోయి ప్రభుత్వానికి లేదని, రైతు కూలీలకు కూడా సాయం చేస్తామన్న ప్రభుత్వం ఇప్పటికీ ఏం చేయలేదని ఎండగట్టారు.

మహిళలకు నెలకు రూ.2500 ఇవ్వడం, కళ్యాణ లక్ష్మీలో భాగంగా తులం బంగారం ఇవ్వడం ఏమైందని ప్రశ్నించారు. హామీల అమలులో నిర్లక్ష్యం వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయాలని, ప్రశ్నించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.




రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రతీ మూడు గంటలకు మహిళలపై ఒక అత్యాచారం జరుగుతోందని, ప్రతీ ఐదు గంటలకు ఒక మహిళా కిడ్నాప్ అవుతోందని డీజీపీ వెల్లడించిన గణాంకాలు తెలియజేస్తున్నాయని గుర్తు చేశారు. మహిళా భద్రత కోసం కేసీఆర్ షీటీమ్స్ ఏర్పాటు చేస్తే... సీఎం రేవంత్ రెడ్డి మాత్రం మహిళా భద్రతను గాలికొదిలేశారని విమర్శించారు.

పోలీసులు కాంగ్రెస్ నేతలు చుట్టూ తిరగడం తప్పా ఏం చేయడం లేదని, కేసీఆర్ హయాంలో పోలీసులు పీపుల్స్ ఫ్రెండ్లీగా ఉండేది... ఇప్పుడు కాంగ్రెస్ ఫ్రెండ్లీ పోలీసింగ్ జరుగుతోందన్నారు. రాష్ట్రంలో మహిళలకు కనీస భద్రత లేకపోవడం దారుణని, సీఎం రేవంత్ రెడ్డి మహిళా భద్రతపై ప్రత్యేకంగా సమీక్షించాలిని డిమాండ్ చేశారు.

రాహుల్ గాంధీ ప్రజాస్వామ్యం, రాజ్యాంగమంటూ తిరుగుతుంటే... సీఎం రేవంత్ రెడ్డి మాత్రం రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని విమర్శించారు. తెలంగాణ వచ్చిన తర్వాత ఎప్పుడూ లేనట్లు కాంగ్రెస్ హయాంలో రెండు పెద్దఎన్ కౌంటర్లు జరిగాయని గుర్తు చేశారు. తుపాకి మోతలు ఉండవద్దన్న లక్ష్యంతో పరిపాలన చేసిన వ్యక్తి కేసీఆర్ అని చెప్పారు. ఇవాళ రేవంత్ రెడ్డి శాంతి భద్రతలకు భగ్నం చేసే విధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు.

కాళేశ్వరంపై దుష్ప్రచారం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్టర్లకు బిల్లులు మాత్రం విడుదల చేసిందని అన్నారు. పనులు సాగించని కాంట్రాక్టర్లకు బిల్లులు ఎందుకు చెల్లించిందో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రైతులను నరకయాతన పెట్టడానికే రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని ఆరోపించారు. రాష్ట్రంలో రీసర్వే చేసేముందు భూముల వివరాలు తెలియజేస్తూ ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. భూముల రీసర్వే పేరిట ఒకరి పేరు మీద ఉన్న భూమిని మరొకరి పేరు మీద రాయన్న నమ్మకం ప్రజలకు, రైతులకు లేదని స్పష్టం చేశారు.

కాంగ్రెస్‌పై ప్రజలు నమ్మకం కోల్పోయారని, ప్రజలు బీఆర్ఎస్ పార్టీ వైపు చూస్తున్నారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. రాబోయే రోజులు బీఆర్ఎస్ వేనని తేల్చిచెప్పారు.

## నిజామాబాద్ జిల్లా అనాథగా మారింది

కాంగ్రెస్ పాలనలో నిజామాబాద్ జిల్లా అనాథగా మారిందని ఎమ్మెల్సీ కవిత ఆవేదన వ్యక్తం చేశారు. "జిల్లా నుంచి కనీసం ఒక మంత్రి కూడా లేరు. ఎంపీ ఉన్నా లేనట్లే... ఇద్దరు బీజేపీ ఎమ్మెల్యేలకు పవర్ లేదు. ఓడిపోయిన కాంగ్రెస్ నాయకులే అధికారిక కార్యక్రమాలకు హాజరవుతున్నారు." అని వ్యాఖ్యానించారు. ఆరు నెలల నుంచి నిజామాబాద్‌కు పోలీసు కమిషనర్ లేకపోవడం దారుణమన్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, జాతీయ నాయకుడని చెప్పుకునే షబ్బీర్ అలీ ఇక్కడి నుంచే ఉన్నా... కనీసం కమిషనర్ ను నియమించకపోవడాన్ని ప్రజల గమనించాలని అన్నారు. ఏడాదికాలంలో ఒక్క రూపాయి కూడా మున్సిపాలిటీలకు ఇవ్వలేదని , కాంగ్రెస్ ఏడాది పాలనలో ఒక కొత్త పని చేపట్టలేదని విమర్శించారు.

ఎస్సారెస్పీ నుంచి నిజామాబాద్ రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్లు ఇవ్వలేదని, మేడిగడ్డ విషయంలో కేసీఆర్ ను బద్నాం చేయాలన్న పిచ్చి ప్రయత్నంతో ఎస్సారెస్పీని ఎండబెటారని ధ్వజమెత్తారు. పెండింగ్ ప్రాజెక్టుల గురించి ప్రభుత్వాన్ని నిజామాబాద్ జిల్లా ఎమ్మెల్యేలు ఎందుకు ప్రశ్నించడం లేదని అడిగారు. షబ్బీర్ అలీకి నిజామాబాద్ పై ఆలోచన లేదు, పట్టిలేదని, నిజామాబాద్ జిల్లాలో ఇష్టానుసారంగా ఇసుక దందా జరుగుతోందని విమర్శించారు. ఇప్పుడు మైనింగ్ శాఖ ఆదాయం తగ్గింది.. కాంగ్రెస్ నాయకుల ఆదాయం పెరిగిందని తెలిపారు. ఇసుకు దోపిడీని అడ్డుకుంటామని ప్రకటించారు.

నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో కలిపి 3 లక్షల 79 మంది బీఆర్ఎస్ పార్టీ రుణమాఫీ చేసిందని, కానీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కేవలం 2 లక్షల మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేసిందని వెల్లడించారు. నిజామాబాద్ జిల్లాలో ఇంకా లక్షా 2 వేల మందికి, కామారెడ్డి జిల్లాలో 75 వేల మందికి రుణమాఫీ కాలేదని చెప్పారు. ఈ రైతులకు త్వరగా రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

తెలంగాణ యూనివర్సిటీకి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని, తక్షణమే నిధులు విడుదల చేసి... వర్సిటీ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణపై కమిటీలతో కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు.

హైదరాబాద్‌లో హైడ్రా పెట్టినట్టు నిజామాబాద్‌లో నిడ్రా పెడుతామని పీసీసీ అధ్యక్షుడు చెప్పడం దారుణమని, బుల్డోజర్‌తో ప్రజల ఆస్తులు కూలగొడుతామని హెచ్చరిస్తున్నారని ప్రస్తావించారు. దీంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని, కాబట్టి ప్రజల ఇళ్లపైకి బుల్డోజర్లను తీసుకెళ్తే మేము ఊరుకోబోమని స్పష్టం చేశారు. ఈ పత్రిక సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, మాజీ ఎమ్మెల్యే షకీల్ సతీమణి ఆయేషా, జెడ్పీ చైర్మన్ విఠల్ రావు, నిజామాబాద్ మేయర్ నీతు కిరణ్ పాల్గొన్నారు.



నూతన రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన విజయానంద్‌ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఇరవై సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ లంకా దినకర్



టిడిపి సోషల్ మీడియా కార్యకర్తలకు అభినందన లేఖలను అందించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ మంగళవారం 31, డిసెంబర్ 2024

## కూటమి... చేతల సర్కార్!

- చంద్రబాబు హయాంలో బీసీలకు పెద్ద పీట
- గత ప్రభుత్వంలో బీసీలకు అన్యాయం
- టీటీడీ ఈవో, ప్రభుత్వ సీ.ఎస్ గా బీసీలను నియమించడం హర్షణీయం
- రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి అచ్చెన్నాయుడు



**అమరావతి, మహానాడు:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఎన్డీయే ప్రభుత్వం చేతల ప్రభుత్వం అని, గత ప్రభుత్వంలా మాటల ప్రభుత్వం కాదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బీసీ వ్యక్తి అయిన విజయానంద్ నియామకం చంద్రబాబుకు, ఎన్డీయే ప్రభుత్వానికి బీసీలపై ఉన్న గౌరవాన్ని తెలియచేస్తోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని, బీసీలపై దాడులు జరిగాయని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.
ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

రాష్ట్రంలోనే ప్రధానమైన,బాధ్యతాయుతమైన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా, ప్రపంచ వ్యాప్తంగా కొలిచే అత్యంత పవిత్ర మైన తిరుమల తిరుపతి దేవస్థానం ఈవోగా బీసీ వ్యక్తి శ్యామలా రావును నియమించడం హర్షణీయం అన్నారు. ఎన్డీయే ప్రభుత్వం ముమ్ముందు బీసీలకు మేలు చేకూర్చే పథకాలు మరిన్ని ప్రవేశ పెట్టనున్నట్టు మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## భూ కబ్జాదారులను అణిచివేస్తాం

- ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి

**మర్రిపాలెం, మహానాడు:** వైసీపీ ప్రభుత్వ పాలనలో ఆ పార్టీ నాయకులు పలు గ్రామాలల్లో, పట్టణంలో విచ్చలవిడిగా భూ ఆక్రమణలకు పాల్పడ్డారని, ఈ భూ కబ్జాదారులను అణిచివేయ



డానికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మార్కా పురం శాసనసభ్యుడు కందుల నారాయణ రెడ్డి అన్నారు. మార్కాపురం మండలంలోని నికరంపల్లి గ్రామం, తర్లుపాడు మండలంలోని సీతా నాగులవరం గ్రామం, కొనకనమిట్ల మండలంలోని మర్రిపాలెం గ్రామాల్లో సోమవారం జరిగిన రెవెన్యూ సదస్సులలో ఎమ్మెల్యే పాల్గొని, మాట్లాడారు.

వైసీపీ నాయకులు మార్కాపురం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి భూములు కూడా ఆక్రమించారని వాటిని కూడా త్వరలోనే స్వాధీనం చేసుకొని టెంపుల్‌కు అప్పగిస్తామని చెప్పారు. ప్రజలు ఇచ్చిన అర్జీలలో కొన్ని అదేరోజు పరిష్కరిస్తామని, మిగతా అర్జీ లకు 45 రోజులలో పరిష్కారం అవుతాయని అన్నారు. వైసీపీ ప్రభుత్వం పదిసార్లు కరెంటు చార్జీలు పెంచారని దాదాపు 1,29 వేల కోట్ల విద్యుత్ చార్జీల భారం ప్రజలపై మోపారని దొంగే దొంగ అన్నట్టుగా ఇప్పుడు ధర్నాలు చేయడం సిగ్గుచేటన్నారు.



## అన్నా క్యాంటీన్‌లో అన్నసమారాధన

**జగ్గంపేట, మహానాడు:** ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ (టీడీపీ) ఆధ్వర్యంలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, పార్టీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ నేతృత్వంలో ప్రతి సోమవారం అన్నా క్యాంటీన్ ఏర్పాటుచేసి దాతల సహకారంతో పేదలకు ఉచితంగా భోజనం అందిస్తున్నారు. ఈ సోమవారం గోకవరం సొసైటీ మాజీ అధ్యక్షుడు గాజింగం సత్తిబాబు వల్లి దేవి దంపతుల ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ కు వారి కుమారుడు డాక్టర్ గాజింగం సాయి భోజనం అందించారు.



నిమ్స్ హాస్పిటల్‌లో నాగర్ కర్నూల్ మాజీ ఎంపీ మందా జగన్నాథంని పరామర్శించిన మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, ఎమ్మెల్యే వివేక్.. ఆయన ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్లను అడిగి తెలుసుకున్న మంత్రులు మంచి చికిత్స అందించాలని సూచించారు.

## బాబు దృష్టిలో 'బీసీ'లు గొప్పవారే..

- మంత్రి కొలుసు పార్థసారథి



**అమరావతి, మహానాడు:** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బీసీ నియామకం చంద్రబాబు నిబద్ధతకు నిదర్శనం. నూతన సీఎస్‌గా విజయానంద్ ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయమని రాష్ట్ర గృహ నిర్మాణం, సమాచార పౌర సంబందాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. బలహీన వర్గాలను బలమైన వర్గంగా గుర్తించే ఏకైక నాయకుడు చంద్రబాబేనని మరోసారి నిరూపించుకున్నారు. రాజకీయ పరంగా వెనుకబడిన వర్గాలకు చెందిన వారికి ముఖ్యమంత్రి అధిక ప్రాధాన్యం ఇచ్చారని ఈ సందర్భంగా తెలిపారు.

కేంద్రంలోను, రాష్ట్రంలోను ఉన్నత పదవులను బీ.సీ.లకు ఇచ్చిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుంది. బీసీ నాయకులకు, అధికారులకు ఎప్పుడూ సమున్నత గౌరవం కల్పించడంలో తనకు తానే సాటి అని మరోసారి చాటి చెప్పారు. డీజీపీగా బీసీ, పార్టీ అధ్యక్ష బాధ్యతలు బీసీ నాయకులకు ఇచ్చి బీసీల పట్ల తనకున్న ప్రేమాభిమానాలను చాటుకున్నారు. ఒక బీసీ నాయకునిగా సాటి బీసీ వ్యక్తికి ఇంతటి గొప్ప గౌరవం కల్పించినందుకుముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు హృదయపూర్వ ధన్యవాదాలు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా విజయానంద్ కూటమి ప్రభుత్వ లక్ష్యాలను అమలు చేయగలరని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.





## ఆటోనగర్‌లో ట్రాఫిక్ కష్టాలకు చెక్!

- లారీ, మెకానిక్, ఐలా అసోసియేషన్స్, ట్రాఫిక్ పోలీస్ అధికారులతో సమావేశం
- ప్రత్యామ్నాయ మార్గాలు : ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)
- తాత్కాలిక రహదారుల నిర్మాణానికి ఆదేశించిన ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

**విజయవాడ:** ఆటోనగర్‌లోకి లారీ రాకపోకల సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పిస్తామని, రెండు, మూడు నెలల్లో పలు మార్గాల్లో లారీలు ప్రవేశించే విధంగా రహదారులు సిద్ధం చేసేందుకు ఏర్పాట్లు మొదలైనట్టు ఎంపీ కేశినేని శివనాథ్ వెల్లడించారు. ఆటోనగర్ నుంచి లారీలు వెళ్లే సమయంలో అటు లారీ ఓనర్స్, ఇటు ట్రాఫిక్ పోలీసుల అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించేందుకు ఎంపీ, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తో కలిసి గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో లారీ, మెకానిక్, ఐలా అసోసియేషన్స్, ట్రాఫిక్ పోలీస్ అధికారులతో సమావేశం జరిగింది.

లారీలు ఆటోనగర్ నుంచి బయటికి రాకుండా ఉదయం, సాయంత్రం విధించిన సమయాలు సడలించాలని అసోసియేషన్ నాయకులు ఎంపీని కోరారు. ట్రాఫిక్ ఏడీసీపీ ప్రసన్నకుమార్ తో మాట్లాడి కొంత సడలింపు ఇప్పించారు. అలాగే ట్రాఫిక్‌కి ఇబ్బంది లేకుండా ఆటోనగర్‌లోని బల్లెం వారి వీధి నుంచి శక్తి కల్యాణ మండపంవైపు వెళ్లే రహదారిలో గుంతలు పూడ్చి... అందుబాటులో తీసుకువస్తే కొంత లారీల రాకపోకలకు వెసులుబాటు కల్పించినట్టు ఉంటుందని ఎంపీ అభిప్రాయపడ్డారు. ఇప్పటికే ఆ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని, ఆ కాంట్రాక్టర్ కి ఫోన్ చేసి ముందుగా గుంతలు పూడ్చాలని ఆదేశించారు. నగరంలో మహానాడు జంక్షన్ నుంచి నిడమానురు వరకు ఫైఓవర్ పనులు, తొలిదశలో గన్నవరం నుంచి మెట్రో కారిడార్ పనులు మొదలైనా ఆటోనగర్ లోకి లారీ రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయ మార్గాల అందుబాటులోకి తీసుకురానున్నట్టు తెలిపారు.

ఈ సమావేశంలో ట్రాఫిక్ సి.ఐ రామారావు, లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నాగ మోతు రాజా, సెక్రటరీ అల్లాడ వీర వెంకటసత్యనారాయణ, జాయింట్ సెక్రటరీ రావి శరత్ బాబు, వైస్ ప్రెసిడెంట్ కాజా సత్య వెంకట చలపతిరావు, టెలర్స్ అసోసియేషన్ సెక్రటరీ సురుపునేని సురేష్, ఐలా మాజీ చైర్మన్ సుంకర దుర్గా ప్రసాద్, కోశాధికారి పొట్లూరి చంద్రశేఖర రావు, ఆటో మొబైల్ టెక్నిషియన్ అసోసియేషన్ (ఎ.టి.ఎ) మాజీ అధ్యక్షుడు గొల్లపూడి నాగేశ్వరరావులతోపాటు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## వచ్చే మార్చికి మరో 50 వేల ఇళ్ళ నిర్మాణం

- మంత్రి కొలుసు పార్థసారథి

**అమరావతి, మహానాడు:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తిచేశామని, వచ్చే మార్చి నాటికి మరొక 50 వేల ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయటానికి లక్ష్యాలను నిర్దేశించాలని రాష్ట్ర గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో అమలు అవుతున్న గృహ నిర్మాణలపై మంత్రి సోమవారం సచివాలయంలో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించి, మాట్లాడారు. పూర్తయిన లక్ష ఇళ్ల నిర్మా ణలను త్వరలో ప్రారంభించి లబ్ధిదారులకు అప్పగించే కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణంలో నిర్వహించాలని మంత్రి ఆదేశించారు.



రాష్ట్రంలో ఒక జిల్లాలో నిర్వహించే కార్యక్రమంలో ముఖ్య మంత్రి పాల్గొం టారని, మిగిలిన జిల్లాలలో మంత్రులు, శాసన సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొని లబ్ధిదారులకు ఇంటి తాళాలు అందిస్తారని వివ రించారు. ఇళ్ళు నిర్మాణాలు జరిగిన కాలనీలకు మౌలిక సదుపాయాలు కల్పించ డానికి చర్యలు చేపట్టాలని, పుం పాలక, పట్టణాభివృద్ధి శాఖ, పంచాయితీరాజ్, విద్యుత్ తదితర అధికారులతో సమావేశలు నిర్వహించి ప్రణా ళికలు రూపొందించాలని అధికారులను కోరారు.

అవసరమైతే పంచాయతీరాజ్, రహదారులు, భవనాలు, పురపాలక శాఖ మంత్రులతో సమావేశాలు ఏర్పాటు చేసి నిధుల విడుదలకు మంత్రుల స్థాయిలో సమావేశాలు నిర్వహిద్దామని మంత్రి పార్థసారథి అన్నారు. ప్రతీ రోజు జిల్లా అధికారులతో సమావేశాలు నిర్వహించాలని, ఇళ్ల నిర్మాణాలలో నాణ్యతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి సూచించారు. రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె.రాజబాబు రాష్ట్రంలో లక్ష ఇళ్ల ప్రారంభోత్సవాలకు తీసుకుంటున్న చర్యలను మంత్రికి వివరించారు.

ఈ సమావేశంలో గృహనిర్మాణ సంస్థ చీఫ్ ఇంజినీర్ జీవీ ప్రసాద్, సూపరెంటెండెంట్ ఇంజినీర్లు జయరామాచారి, నాగభూషణం, ఇతర అధికారులు పాల్గొన్నారు.



టేబుల్ టెన్నిస్‌లో జాతీయ స్థాయిలో ప్రతిభ చూపిన హాసిని చదువులోను ముందుంటూ ఆదర్శంగా నిలుస్తుందని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. నగరపాలక సంస్థ ఎన్టీఆర్ స్టేడియంలో టేబుల్ టెన్నిస్ లో శిక్షణ పొంది రాష్ట్ర స్థాయిలో అండర్-19, అండర్-17, ఉమెన్స్ విభాగాల్లో ప్రతిభచాటి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన పి.హాసినిని సోమవారం కమిషనర్ తమ క్యాంప్ కార్యాలయంలో తస్కరించి, అభినందించారు.



## వినుకొండలో లక్ష దాటిన టీడీపీ సభ్యత్వాలు

- చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు వెల్లడి

**వినుకొండ, మహానాడు:** కార్యకర్తల రాజీలేని శ్రమ, ప్రజల్లో రోజు రోజుకీ పెరుగుతున్న ఆదరణ, అభిమానాలకు నిదర్శనమే నియోజక వర్గంలో లక్ష సభ్యత్వాల మార్కు దాటడమని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఏడుగురు రూ.లక్ష చొప్పున చెల్లించి జీవీ చేతుల మీదుగా శాశ్వత సభ్యత్వాలు పొందారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లా డారు. తెలుగుదేశం పార్టీ(టీడీపీ) సభ్యత్వ నమోదు అక్టోబర్ 26వ తేదీన ప్రారంభమైందని, సోమవారం నాటికి నియోజక వర్గంలో సభ్యత్వాల నమోదు లక్షా 4 వేలకు చేరుకుందని వెల్లడించారు. అందులో 25 జీవిత కాల సభ్యత్వాలు కూడా ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, యువనేత మంత్రి లోకేష్ ఇచ్చిన పిలుపు మేరకు ఇంత భారీ ఎత్తున సభ్యత్వాలు నమో దు చేయగలిగినందుకు ఎంతో సంతృప్తిగా ఉందన్నారు.



పల్నాడు జిల్లా, నరసరావుపేట మండలం యల్లమంద గ్రామంలో సీఎం చంద్రబాబు మంగళవారం పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. పనులను కలెక్టర్ అరుణ్ బాబు, ఎస్పీ శ్రీనివాసరావు, ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు, యువ నాయుకులు కడియాల లలిత్ , టీడీపీ రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షుడు కడియాల వెంకటేశ్వరరావు పర్యవేక్షిస్తున్నారు.



## క్రీడాకారులను ప్రోత్సహిస్తాం

- ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**గుడివాడ, మహానాడు:** అన్న ఎన్టీఆర్ ఆకాంక్షలకు అనుగు ణంగా.. ఎన్టీఆర్ స్టేడియం ద్వారా క్రీడాకారులను ప్రోత్సహించే కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు మరియు ఇతర సభ్యులతో కలిసి ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత్సర డైరీను స్టేడియం కమిటీ కార్యాలయంలో ఎమ్మెల్యే రాము సోమవారం ఉదయం ఆవిష్కరించారు. డైరీలో రూపొం దించిన స్పోర్ట్స్ క్యాలెండర్ వివరాలను వైస్‌చైర్మన్ యలవర్తి ఎమ్మెల్యే రాముకు తెలిపారు. ప్రతిభగల క్రీడాకారులను ప్రోత్స హిస్తూ వారు జాతీయ స్థాయిలో సత్తా చాటేలా ఎన్టీఆర్ స్టేడియం చేస్తున్న కృషి ఎనలేనిదని ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కార్యక్ర మంలో స్టేడియం కమిటీ సంయుక్త కార్యదర్శి కిలారపు రంగ ప్రసాద్, సభ్యులు వల్లభనేనిప్రసాద్, దోప్పలపూడి రవి, టీడీపీ నాయ కులు చేకూరు జగన్మోహన్రావు, స్టేడియం ఉద్యోగులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | మంగళవారం 31, డిసెంబర్ 2024

## అమిత్ షాను బర్తరఫ్ చేయాలి

- వామపక్ష పార్టీల డిమాండ్




విజయవాడ: రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను పార్లమెంటు సాక్షిగా అవమానపర్చిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షాని బర్తరఫ్ చేయాలని వామపక్ష పార్టీలు ముక్త కంఠంతో డిమాండ్ చేశాయి. అంబేద్కర్‌పై అమిత్‌షా వ్యాఖ్యలను ఖండిస్తూ వామపక్షాలు దేశవ్యాప్తంగా చేపట్టిన నిరసనల్లో భాగంగా ఇక్కడి 125 అడుగుల అంబేద్కర్ న్యాయ మహాశిల్పం వద్ద సోమవారం నిరసన ప్రదర్శన జరిపారు. సీపీఐ విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, సీపీఎం ఎన్టీఆర్ జిల్లా నాయకులు దోనేపూడి కాశీనాథ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడారు.

అంబేద్కర్‌ను కించపర్చటం ద్వారా బీజేపీ నిజస్వరూపం, ఆర్ఎస్ఎస్ ఉద్దేశ్యం ఏమిటో అర్థమవుతుందన్నారు. అమిత్ షాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనలు తెలుపుతుంటే ఇతర రాష్ట్రాల్లో ప్రభుత్వాలు ముందుకు వస్తుంటే ప్రజలు వేలాదిగా తరలివస్తున్నారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు, పవన్ కల్యాణ్, జగన్‌మోహన్‌రెడ్డి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. 125 అడుగుల ఎత్తైన విగ్రహాన్ని పెట్టిన మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎందుకు స్పందించటం లేదని నిలదీశారు.

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ అమిత్ షాకి కేంద్ర మంత్రిగా కొనసాగే అర్హత లేదన్నారు. ఆయన అంబేద్కర్‌ను అవమానించినందుకు ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పి.ప్రసాద్, మరో సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకుడు కె.పొలారి, తదితరులు మాట్లాడుతూ ప్రజలకు ఉన్న హక్కులను పరిరక్షణకు లౌకిక ప్రజాతంత్రవాదులు నిలబడాలని కోరారు. సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పి.జమలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బాబు నియామకాల వెనక అదే పరమార్థం!

జగన్‌తో.. వైసీపీతో అంటకాగిన అధికారులకి కీలక పదవులు ఇస్తున్నారని తప్పు పట్టాల్సిన అవసరం లేదు. అధికారంలో ఉన్నారు కాబట్టి జగన్, సజ్జల ఆదేశాల మేరకు వాళ్ళు నడుచుకోక తప్పలేదు..




అదే సమయంలో వారు ఆవిధంగా ఎందుకు చెయ్యాల్సి వస్తుందో అలాగే ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతి గురించి అరాచకాల గురించి చంద్రబాబుకి రహస్యంగా సమాచారం అందించి ఉంటారు.. వైసీపీ ప్రభుత్వంలో హైదరాబాద్‌లో చంద్రబాబుని ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు రహస్యంగా కలిసి క్షమాపణలు చెప్పారన్న వార్తలు అప్పట్లో విన్న విషయం మర్చిపోయారా?

ఇప్పుడు సీఎస్‌గా నియమితులైన విజయానంద్ గురించి తీసుకుందాం.. ఆయన 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు తో కలిసి విద్యుత్ శాఖలో కీలకంగా పని చేశారు. ఆయన పనితీరు కారణంగా అప్పట్లో విద్యుత్ శాఖకి అనేక అవార్డులు వచ్చాయి..

ఆయన మీద వైసీపీ ప్రభుత్వంలో జగన్‌కి అనుకూలంగా పని చేశాడని ఆరోపణలు వచ్చాయి. గత టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు తో కలిసి కీలకంగా పని చేసిన అతను, జగన్ ప్రభుత్వంలో ఆవిధంగా ఎందుకు చేయాల్సి వస్తుందో అప్పట్లో చంద్రబాబుకి చెప్పకుండా ఉంటాడా? ఆలోచించండి.. బాబుకి ఆ అవగాహన ఉన్న కారణంగానే కదా వైసీపీ ప్రభుత్వానికి అనుకూలంగా పని చేశాడని తెలిసినా కూడా ఆయనకు సి ఎస్ పదవి ఇచ్చింది.

ఏ పని చేయాలన్నా ఒకటికి పదిసార్లు ఆలోచించే బాబు.. ఆమాత్రం ఆలోచన లేకుండా ఆయనకు చీఫ్ సెక్రటరీ లాంటి కీలక పదవి ఇచ్చేస్తాడా? అంటున్నాను అని కాదు ఒకసారి ఆలోచించండి.

ఈయన ఒక్కరే కాదు. వైసీపీ ప్రభుత్వంలో 90% అధికారాలు జగన్‌కి అనుకూలంగానే పని చేశారు. ఆవిధంగా పని చేసారు కాబట్టి ఆ 90% అధికారులను ప్రభుత్వ విధుల నుండి తప్పించడం సాధ్యం అవుతుందా? తప్పించి ఏం చేస్తారు, ఎవరితో పని చేయిస్తారు? ఆలోచించండి. ఏ అధి కారిని పదవిలో నియమించినా ప్రతీసారి ఇదే లొల్లి అవుతుంది. ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతీ నిర్ణయం వెనుక కారణాన్ని అందరికీ వివరంగా చెప్పలేరు.

సపోజ్ విజయానంద్ వైసీపీ ప్రభుత్వంలో పని చేస్తూనే నన్ను రహస్యంగా కలిసి నాకు కీలక సమాచారం ఇచ్చాడు అని బాబు ఓపెన్‌గా చెప్పగలరా? జస్ట్ ఆలోచించండి. రాష్ట్ర బాగు కోసం తీసుకునే ప్రతీ నిర్ణయంలో బొక్కలు వెతికి విమర్శిస్తే, అభిమానులు కార్యకర్తలుగా మనకి ఉన్న విలువ పోతుంది. మన పరిధి ఏంటో తెలుసుకుని బాబు మీద నిర్ణయాల మీద విమర్శలు చెయ్యండి. ముందువెనుక ఆలోచించకుండా ఆయన తీసుకునే ప్రతి నిర్ణయాన్ని విమర్శించి కార్యకర్తల అభిప్రాయాలకు విలువ లేకుండా చెయ్యకండి దయచేసి.

- రవీంద్ర తీగల




## వైసీపీ నేతల భూ కబ్జాలు, దోపిడీలపైనే ప్రజల్లో ఆందోళన!

- విజయసాయిరెడ్డి, గోరంట్ల మాధవ్ అనుచరులపై ఫిర్యాదు
- చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని బాధితుల వినతి

మంగళగిరి, మహానాడు: వైసీపీ ప్రభుత్వ హయాంలో విశాఖ మహా ప్రాంత అభివృద్ధి సంస్థ(వీఎంఆర్డీఏ) బృహత్తర ప్రణాళికలో అనేక అవకతవకలు జరిగాయని.. దీని వెనుక విజయసాయిరెడ్డి ఆయన అనుచరుల హస్తం ఉందని మాస్టర్‌ప్లాన్ అమలుపై విచారణ చేపడితే జరిగిన అక్రమాలు బయటపడతాయని విశాఖ భీమిలికి చెందిన మాదవ రవికుమార్ అనే వ్యక్తి సోమవారం తెలుగుదేశం పార్టీ




(టీడీపీ) కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు. మాస్టర్ ప్లాన్‌ను ఇష్టానుసారంగా మార్చుకుని వైసీపీ నేతలు ఎలా దోచుకున్నారో తెలుస్తుందని నేతలు మంత్రి వాసం శెట్టి సుభాష్, ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, టీటీడీ బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్ గౌడ్ లకు అర్జీ ఇచ్చి ఫిర్యాదు చేశాడు.

- శ్రీ సత్యసాయి జిల్లా, ధర్మవరం మండలం రుట్టక్రింద పల్లి గ్రామానికి చెందిన ఎం. గంగాధర్ విజ్ఞప్తి చేస్తూ తమకు అనంతపురం టౌన్‌లో ఇల్లు ఉందని తమ ఇంటిని డబుల్ రిజిస్ట్రేషన్ చేయించుకుని ఎస్. ఫక్రూద్దీన్ అనే వ్యక్తి ఇబ్బంది పెడుతున్నాడని.. ప్రస్తుత వైసీపీ నాయకుడు గోరంట్ల మాధవ్ నాడు సీఐగా ఉన్నప్పుడు కబ్జా దారులకే అండగా ఉండి తమను ఇబ్బంది పెట్టాడని, దీనిపై కోర్టుకు వెళ్లగా తమకు కోర్టు సానుకూలంగా తీర్పు ఇచ్చినా.. అధికారులు మాత్రం తమకు సహకరించడంలేదని గ్రీవెన్స్‌లో నేత లకు ఫిర్యాదు చేశారు.
- తమ వద్ద ఆధారాలు అన్నీ పక్కాగా ఉన్న అధికారులు తమ పొలాన్ని నిషేధిత జాబితాలో చేర్చి తొలగించమంటే పట్టించుకోవడం లేదని దయ చేసి తమ భూమిని నిషేధిత జాబితా నుండి తొలగించి న్యాయం చేయాలని కాకినాడ జిల్లా, రౌతులపూడి మండలం ఎ. మల్లవరం గ్రామానికి చెందిన యెాన్ముల చిట్టమ్మ విజ్ఞప్తి చేశారు.
- సెర్ప్ సంస్థలో పనిచేస్తూ.. పదవీ విరమణ పొందినన సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన విధంగా పదవీ విరమణ వయస్సు 60 నుండి 62 ఏళ్ళకు పొడిగించాలని పలువురు సెర్ప్ రిటైర్డ్ ఉద్యోగులు గ్రీవెన్స్‌లో నేతలను కలిసి విజ్ఞప్తి చేశారు.
- అనంతపురం జిల్లా, అనంతపురం టౌన్‌కు చెందిన గోనుగుంట్ల లక్ష్మీ నారాయణ విజ్ఞప్తి చేస్తూ.. చదుల్ల గ్రామంలో ఉన్న తమ భూమిని తమ దాయాదులు ఆక్రమించుకున్నారని దయచేసి తమ భూమిని వారి కబ్జా నుండి విడిపించి న్యాయం చేయాలని వేడుకున్నారు.
- తూర్పు గోదావరి జిల్లా, కడియం మండలం ఎం.ఆర్ పాలెంకు చెందిన ఉండమట్ల శ్రీనివాస్ విజ్ఞప్తి చేస్తూ.. గత ప్రభుత్వం చేపట్టిన రీసర్వే కారణంగా తన భూమి మరోకరి పేరుపైకి మారిందని దాన్ని సరిచేయాలని కోరారు.



- విజయనగరం జిల్లా, విజయనగరానికి చెందిన బంధపు దేముడు విజ్ఞప్తిచేస్తూ.. తన తండ్రి నుండి తనకు రావాల్సిన భూమిని వైసీపీ నేతలు ఆన్ లైన్ లో పేర్లు మార్చి భూమిని కబ్జా చేశారని.. దీనిపై విచా రించి తనకు వారసత్వంగా రావాల్సిన భూమిని కబ్జా నుండి విడిపించి న్యాయం చేయాలని వేడుకున్నారు.



## ప్రపంచ తెలుగు రచయితల మహాసభలో దురహంకారతత్వం

- ప్రభుత్వ స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియమ్‌పై విషం చిమ్ముతున్నారు
- ఇంగ్లీష్ మీడియమ్ వద్దనే వారి పిల్లలు, వారసులు ఏ మీడియంలో చదువుతున్నారు?
- రామోజీరావుకు చెందిన రమాదేవి పబ్లిక్ స్కూల్‌లో ఇంగ్లీష్ మీడియమ్ తొలగించగలరా?
- చంద్రబాబు కుమారుడు, మనవడు తెలుగులో ఒక పేరా రాయగలరా?
- గ్రామీణ విద్యార్థులు మాత్రం తెలుగు మీడియంలోనే చదువుకోవాలా?
- మీ స్కూళ్లలో తెలుగు మీడియం ప్రారంభించాకే ఆ భాషపై మాట్లాడండి
- హైదరాబాద్, ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడిన వైయస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జూపూడి ప్రభాకర్‌రావు

హైదరాబాద్: ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక విద్య నుంచి ఆంగ్ల మాధ్యమ అమలుపై ప్రపంచ తెలుగు రచయితల మహాసభల్లో తెలుగుదేశం పార్టీకి చెందిన కొందరు మేథావులు చేసిన వ్యతిరేక వ్యాఖ్యలు వారి అహంకార మనస్తత్వాన్ని చాటుతున్నాయని వైయస్సార్‌సీపీ రాష్ట్ర అ్యధికార ప్రతినిధి జూపూడి ప్రభాకర్‌రావు ఆక్షేపించారు. దురహంకారంతో వ్యవహరిస్తున్న కొందరు మేథావులు ప్రపంచ తెలుగు రచయితల మహా సభల వేదిక సాక్షిగా, గవర్నమెంట్ స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియమ్‌లో బోధనపై వైయస్సార్‌సీపీ ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పు బట్టడం ఏ మాత్రం సరికాదని జూపూడి చెప్పారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా ఇంగ్లీష్ మీడియమ్‌లో చదువుకుని, తమ పిల్లలతో సమానంగా ఎదుతారన్న విషయాన్ని జీర్ణించుకోలేని కొందరు, ప్రభుత్వ నిర్ణయంపై కోర్టుకెక్కారు.



గవర్నమెంట్ స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియమ్‌పై తొలి నుంచి విషం చిమ్ముతున్న కూటమి పార్టీలు, అధికారంలోకి రాగానే.. రాష్ట్రంలో విద్యా వ్యాపారం చేస్తున్న కార్పొరేట్ స్కూళ్లకు మేలు చేసే విధంగా, గ్రామీణ విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియమ్ దూరం చేసే కుట్రకు నాంది పలికాయి. ఆ ప్రక్రియలో భాగంగా ముందుగా సీబీఎస్ఈ సిలబస్ తొలగించారు. టోఫెల్ శిక్షణ రద్దు చేశారు. గ్రామీణ విద్యార్థులు కేవలం తెలుగు మీడియమ్‌కే పరిమితమయ్యేలా చర్యలు మొదలుపెట్టారు.

విజయవాడలో జరిగిన ప్రపంచ తెలుగు రచయితల మహాసభల్లో తెలుగుదేశంకు చెందిన కొందరు మేధావులు ఇంగ్లీష్ మీడియమ్‌పై విషం చిమ్మారు. తెలుగు భాషను జగన్‌గారు చంపేస్తున్నారంటూ మొసలి కన్నీరు కార్చారు. ఆ మేధావులను సూటిగా ప్రశ్నిస్తున్నాం.

ఆనాడు తెలుగును ఉద్ధరించిన నన్నయ్య, తిక్కన వంటి వారు మరణించారు. మరి తెలుగుభాష వారితోనే మరణించిందా? అసలు మాతృభాషకు మరణం ఉంటుందా? దాన్ని ఎవరైనా నిర్మూలించగలరా?.

ఇవన్నీ తెలిసి కూడా ఆ మేధావులు గ్రామీణ విద్యార్థులకు ప్రభుత్వ స్కూళ్ళలో ఇంగ్లీష్ మీడియమ్‌లో బోధించడంపై ఎందుకు రగిలి పోయారు? అంటే వారి నిజమైన బాధ.. గ్రామీణ విద్యార్థులు తమ పిల్లలతో సమానంగా అవకాశాలు అందుకోకూడదు. వారికి ఆంగ్లభాషపై పట్టు ఉండకూడదు. వారు ఎప్పటికీ తమకు సేవ చేసే వర్గంగానే మిగిలిపోవాలనేది ఆ మేధావుల అసలు ఉద్దేశం.

తెలుగుపై అమితమైన అభిమానం కనబర్చిన వారి వారసులు ఏ మాధ్యంలో చదువుతున్నారో చెప్పాలి. అంతెందుకు రామోజీ రావుకు చెందిన రమాదేవి పబ్లిక్ స్కూల్‌లో తెలుగు మాధ్యంలోనే బోధన జరుగుతోందా? ఆంగ్ల మాధ్యాన్ని తొలగిస్తామని వారు చెప్పగలరా?.

సీఎం చంద్రబాబు సైతం ఆంగ్లభాషలో నైపుణ్యం లేక బట్లర్ ఇంగ్లీష్ మాట్లాడుతున్నారు. కానీ ఆయన కుమారుడు, మనవడు మాత్రం ఆంగ్లంలో చక్కగా మాట్లాడగలరు. మరి వారు తెలుగులో కనీసం ఒక పేరా అయినా రాయగలరా? తెలుగు గురించి మాట్లాడిన తెలుగుదేశం మేధావులు, రచయితల అసలు లక్ష్యం గ్రామీణ విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడకూడదు. వారి జీవితాల్లో ఎప్పటవికీ వెలుగులు రాకూడదు.

మేం దళితులం. మా చిన్నతనంలో తెలుగు మీడియమ్‌లో చదువుకుని, ఉస్మానియా యూనివర్సిటీలో చేరినప్పుడు అక్కడ ఇంగ్లీష్‌లో బోధనను అర్థం చేసుకునేందుకు ఎంతో ఇబ్బంది పడ్డాం. అటువంటి పరిస్థితి ఏర్పడకుండా, గ్రామీణ పిల్లలకు చిన్నతనం నుంచే ఇంగ్లీష్ మీడియమ్‌లో బోధించాలని జగన్ చారిత్రక నిర్ణయం తీసుకున్నారు.

నిజానికి ఆంగ్లభాష ప్రాధాన్యతను ఆనాడు బీఆర్ అంబేద్కర్, పెరియార్ వంటి సంఘ సంస్కర్తలు చాలా స్పష్టంగా చెప్పారు. ఆంగ్లంతోనే గొప్ప అవకాశాలను అందుకుంటారని వారు ఆనాడే వెల్లడించారు. నేడు ప్రపంచ దేశాల్లో మన దేశం కూడా దూసుకుపోతోంది అంటే దానికి కారణం ఎక్కువ భాషలను నేర్చుకోవడమే. అంత మాత్రాన మాతృభాషను చంపేస్తున్నారని విమర్శలు చేయడం దుర్మార్గం.

కుట్రతో గ్రామీణ విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియమ్‌ను దూరం చేస్తారా? మీకు నిజంగా తెలుగు భాషపై ప్రేమ ఉంటే, రాష్ట్రంలోని అన్ని కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఇంగ్లీష్ మీడియమ్‌ను తొలగించాలి. అలా మీ చిత్తశుద్ధి నిరూపించుకోవాలి. అందుకే దురహంకార వైఖరితో గ్రామీణ విద్యార్థులకు అన్యాయం చేసేలా తెలుగుదేశం మేధావులు, రచయితలు చేసిన విమర్శలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. గ్రామీణ విద్యార్థులకు కూడా ఇంగ్లీష్‌లో బోధన కొనసాగేలా వైయస్సార్‌సీపీ పోరాడుతుందని జూపూడి ప్రభాకర్‌రావు తెలిపారు.



## బీసీల పక్షపాతి సీఎం చంద్రబాబు

- సీఎస్‌గా విజయానంద్ నియామకంపై మంత్రి సుభాష్ హర్షం

రామచంద్రపురం, మహానాడు: రాష్ట్రంలో బీసీల పట్ల తనకున్న నిబద్ధతను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరోసారి చాటుకున్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శి(సీఎస్)గా బీసీ సామాజిక వర్గానికి చెందిన విజయానంద్ ను నియమించినందుకు సీఎం చంద్రబాబుకు మంత్రి సుభాష్ ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర చరిత్రలోనే బీసీ వర్గానికి చెందిన వ్యక్తిని సీఎస్‌గా నియమించడం గర్వకారణమన్నారు. తెలుగుదేశం పార్టీ(టీడీపీ) ఆవిర్భావం నుంచి బీసీలకు పెద్దపీట వేస్తూ వస్తోందన్నారు. టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు, అందరి అన్నగా పిలుచుకునే దివంగత నందమూరి తారక రామారావు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బడుగు, బలహీన వర్గాల వారిని రాజ్యాధికారంలో భాగస్వాములను చేస్తూ వస్తున్నారన్నారు. కీలకమైన పదవుల్లో బీసీలకు సముచిత స్థానం కల్పిస్తూ శాసనసభ స్పీకర్, డీజీపీ, టీటీడీ చైర్మన్, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రివర్గంలోనూ స్థానం కల్పించిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకి దక్కుతుందని మంత్రి సుభాష్ కృతజ్ఞతలు తెలిపారు. జగన్ ఐదేళ్ల పాలనలో బీసీలను గుర్తించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | మంగళవారం 31, డిసెంబర్ 2024



ప్రతిష్టాత్మక పారాలింపిక్స్‌లో కాంస్య పథకంతో చరిత్ర సృష్టించిన రాష్ట్ర యువ అథ్లెట్ జీవాంజి దీప్తి ప్రతిభకు తగిన గుర్తింపు లభించిందని చిరంజీవి అన్నారు. సోమవారం పుల్లెల గోపీచంద్ బ్యాట్మెంటన్ అకాడమీలో దీప్తికి సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం భారత్ బాడ్మింటన్ చీఫ్ కొచ్ పుల్లెల గోపీచంద్ అధ్యక్షతనలో జరిగింది.

# ప్రజాభిప్రాయానికి తగ్గట్టే రాష్ట్రంలో పాలన

(మొదటిపేజీ తరువాయి..)

సచివాలయంలో రియల్ టైమ్ గవర్నెన్స్‌పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్షించారు. ఇకపై ప్రతి సోమవారం రియల్‌టైమ్ గవర్నెన్స్‌పై సమీక్ష ఉంటుందన్నారు. ఉచిత ఇసుక విధానం సక్రమ అమలుకు రీచ్‌ల్లో సీసీ కెమెరాలు, వాహనాల జీపీఎస్ ద్వారా పర్యవేక్షణ జరగాలని, ఇసుక విధానంపై ఎప్పటికప్పుడు ఐవీఆర్ఎస్ ద్వారా ప్రజల నుంచి అభిప్రాయాన్ని సేకరించాలని ముఖ్యమంత్రి అధికారులకు చెప్పారు.



## ఆర్టీసీ, దేవాలయాలు, ఆసుపత్రుల్లో క్యూఆర్ కోడ్

దేవాలయాలకు వెళ్లే భక్తులు, ఆర్టీసీ ప్రయాణికులు, ఆసుపత్రులకు వచ్చే రోగుల నుంచి కూడా వారికి అందుతున్న సేవలపై అభిప్రాయం తెలుసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని బస్ స్టేషన్లు, ఆర్టీసీ బస్సుల్లో క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేయడం ద్వారా ప్రయాణికుల అభిప్రాయాలను వేగంగా తెలుసుకుని తదనుగుణంగా ఆర్టీసీ పనితీరు మెరుగుపరుకోవచ్చన్నారు. బస్సు సమయానికి వచ్చిందా లేదా.? బస్సు డ్రైవర్, కండక్టర్లు, సమాచార, ఇతర సిబ్బంది ప్రవర్తన సంతృప్తిగా ఉందా లేదా అనే దానిపై ఈ క్యూఆర్ కోడ్‌ల ద్వారా అభిప్రాయాన్ని తెలుసుకోవచ్చన్నారు.

రాష్ట్రంలోని దేవాలయాల్లో కూడా క్యూఆర్ కోడ్‌లు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ముందుగా ఏడు పెద్ద దేవాలయాల్లో ప్రయోగాత్మకంగా ఈ క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేసి, అక్కడి పరిసరాల పరిశుభ్రత, మౌలిక సదుపాయాలు, నిర్ణీత వేళకు దర్శనం, క్యూలైన్ల నిర్వహణ, ప్రసాదాల నాణ్యత ఎలా ఉందనే అంశాలపై భక్తుల నుండి అభిప్రాయాలు తెలుసుకోవాలన్నారు. ఆసుపత్రుల్లో కూడా క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేసి రోగులకు అందే సేవలపై అభిప్రాయ సేకరణ చేయాలన్నారు.

ముఖ్యంగా వైద్యులు అందుబాటులో ఉన్నారా, మందులు ఆసుపత్రిలో ఇచ్చారా లేక బయట కొనుగోలు చేశారా, ఆసుపత్రిలో పరిశుభ్రత ఎలా ఉంది అనే ప్రశ్నల ద్వారా అభిప్రాయాలను సేకరించాలని ఆదేశించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఒక్క ఆరోగ్య విభాగానికే ఎప్పుడూ లేనివిధంగా బడ్జెట్‌లో రూ.18 వేల కోట్లు కేటాయించామని, ఆ స్థాయిలోనే ప్రజలకు సంతృప్తికరమైన సేవలు అందించాలన్నారు.

## రోడ్ల మరమ్మతులపైనా అభిప్రాయ సేకరణ

రాష్ట్రంలో రూ.860 కోట్లతో జరుగుతున్న రోడ్ల మరమ్మతుల పైనా స్థానిక ప్రజల అభిప్రాయాలను సేకరించాలన్నారు. తద్వారా ఏవైనా ఫిర్యాదులు, అసంతృప్తి ఉంటే దానికి గల కారణాలను విశ్లేషించి పనులు మెరుగుపరచాలన్నారు. ఇప్పటి వరకు 6,228 కి.మీ మేర రహదారులపై గుంతలు పూడ్చినట్లు అధికారులు సీఎంకు వివరించారు. దీపం పథకం, ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి కూడా లబ్ధిదారుల నుంచి అభిప్రాయాలను తీసుకోవాలన్నారు. పింఛను పంపిణీలో కూడా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛను ఇస్తున్నారా లేదా అనేది జీపీఎస్ అనుసంధానం ద్వారా తెలుసుకోవాలన్నారు. బెల్టు షాపులు ఎక్కడైనా ఉన్నాయా అన్న సమాచారాన్ని ప్రజల నుంచి తీసుకుని కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశించారు.

## ప్రభుత్వ సామాజిక ఆస్తులకు జీఐఎస్

రాష్ట్రంలోని ప్రభుత్వ సామాజిక ఆస్తులను జీఐఎస్ ద్వారా గుర్తించే ప్రక్రియ కొలిక్కి వచ్చిందని అధికారులు తెలిపారు. 15,425 పంచాయతీలకు గాను 2,044 పంచాయతీల్లో ఇప్పటికే ఈ ప్రక్రియ పూర్తయ్యిందని, మిగిలనవి కూడా జనవరిలోపు పూర్తి చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో 47,34,097 మంది పౌరులకు సంబంధించిన సమాచారం లేదని, అందులో ఇప్పటికే కొంతమంది డేటాను సేకరించామని ఇంకా మిగిలిన 31.17 లక్షల మంది డేటా జనవరి నెలాఖరులోపు సేకరిస్తామన్నారు.

అలాగే 6 ఏళ్ల వయసులో పున్న 10.23 లక్షల మంది చిన్నారులకు ఆధార్ లేదని, వాళ్లకు కూడా ఆధార్ ఇస్తామని అధికారులు తెలిపారు. 17 శాఖలకు సంబంధించి డేటా అనుసంధాన ప్రక్రియ వేగంగా జరుగుతోందని చెప్పారు. డ్రోన్ల సేవలు రాష్ట్రంలో ఎవరికి అవసరం ఉందో ఆ సమాచారాన్ని సేకరించాలని ముఖ్యమంత్రి సూచించారు. రైతులకు డ్రోన్లు వినియోగం అందుబాటులోకి తెస్తే వారికి సమయంతో పాటు అదనపు ఖర్చు తగ్గుతుందని అన్నారు.

ఇకనుంచి టెక్నాలజీ ఇంటిగ్రేషన్‌తో పాటు ఆడిట్ కూడా ఉంటుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కొత్త సంవత్సరం నుంచి పాలనలో గేరు మార్చబోతున్నామని, వేగం పెంచుతామని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ వేగానికి తగ్గట్టు అధికారులంతా పనిచేయాలని చెప్పారు.

# ఫిబ్రవరి 1వ తేదీ నుండి భూమి రిజిస్ట్రేషన్ విలువలు పెంపు

(మొదటిపేజీ తరువాయి..)

రెవెన్యూ కూడా అవసరమని, ఈ నేపథ్యంలోనే రిజిస్ట్రేషన్ విలువలు పెంచాలని నిర్ణయించినట్లు చెప్పారు.


అయితే ఎక్కడెక్కడ గ్రోత్ కారిడార్లు ఉన్నాయో, ఎక్కడ భూమి రేట్లు బాగా పెరిగాయో అక్కడ మాత్రమే రిజిస్ట్రేషన్ విలువలను పెంచుతామని చెప్పారు. గత ప్రభుత్వం రిజిస్ట్రేషన్ విలువల పెంపును శాస్త్రీయ పద్దతిలో కాకుండా ఇష్టానుసారంగా చేసుకుంటూ వెళ్లిందని, దీంతో చాలా చోట్ల భూమి విలువల కంటే రిజిస్ట్రేషన్ విలువలు అధికంగా ఉన్నాయని తమ పరిశీలనలో తేలిందన్నారు. అటువంటి అన్ని చోట్ల రిజిస్ట్రేషన్ విలువలను తగ్గిస్తామని చెప్పారు.

ఇలా విలువలు తగ్గించడం చరిత్రలో ఇదే మొదటిసారని చెప్పారు. విలువలు పెరిగే చోట సగటున 15 శాతం నుండి 20 శాతం వరకు పెంపుదల ఉంటుందని చెప్పారు. రాష్ట్రంలో వస్తున్న ఫిర్యాదుల్లో అత్యధికంగా రెవెన్యూ శాఖలోనే వస్తుండగా, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖలోనూ 10 శాతం వరకు గ్రీవెన్స్ వస్తున్నాయని చెప్పారు. వీటిన్నంటి పరిష్కరించే దిశగా తాము చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. గత ఏడాదితో పోల్చితే గత ఆరు నెలల్లో ఒక్క సెప్టెంబర్ మాసంలో తప్ప మిగిలిన అన్ని నెలల్లోనూ అదనపు ఆదాయమే వచ్చిందన్నారు.

ఈ ఆర్థిక సంవత్సరానికి తాము టార్గెట్ గా పెట్టుకున్న 9,500 కోట్ల రూపాయల లక్ష్యాన్ని సునాయాసంగా చేరుకుంటామని చెప్పారు. గత ప్రభుత్వంలో జగన్ రెడ్డి తన స్వార్థం కోసం రియల్ ఎస్టేట్ వ్యాపారులను చాలా ఇబ్బందులు పెట్టారని, కానీ తమ ప్రభుత్వం వారితో స్నేహ పూర్వకంగా ఉంటూ సమస్యలన్నీ పరిష్కరిస్తుందని చెప్పారు.

భూ వివాదాలను పూర్తి స్థాయిలో పరిష్కరించేలా రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని, ఇప్పటికి లక్షా 70 వేల ఫిర్యాదులు రాగా 11 వేల ఫిర్యాదులను అక్కడిక్కడే పరిష్కరించినట్లు చెప్పారు. అయితే ఇలా పరిష్కరించిన సమస్యలను ముందుగానే ఎందుకు చేపట్టలేదంటూ సంబంధిత అధికారులను కూడా ప్రశ్నిస్తున్నట్లు మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. విలేకరుల సమాశంలో మంత్రి అనగాని సత్యప్రసాద్ తోపాటు రెవెన్యూ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సిసోదియా, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ ఐజీ శేషగిరిబాబు కూడా పాల్గొన్నారు.

# నాయుడు కాదు.. నాయకుడు!




వేరే ఎవరన్నా ప్రెస్‌మీట్ పెట్టి ఇవన్నీ చెప్పి వుంటే నవ్వేసే వాడిని. కానీ స్లైడ్స్ వేసి, తెలుగుతల్లికి జలహారతి అని ప్రాజెక్టుకు నామకరణం చేసి, గోదావరి టు గేట్వే ఆఫ్ రాయలసీమ బనకచర్ల వరకు నదులు అనుసంధానం చేసి, రిజర్వాయర్లు కూడా అనుసంధానం చేసి, వరద నీటిని, వాటాల నీటిని, లిఫ్టులు, టన్నెల్లు, గ్రావిటీల ద్వారా జల వికేంద్రీకరణ చేసి, ప్రతి పొలం తడిసేలా, ప్రతి గొంతు తాగేలా, ఎన్ని పరిశ్రమలు వస్తే అన్నిటికీ సరిపోయేలా.. అందులోనే పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ జనరేషన్ చేయవచ్చు, వరదలను నియంత్రించవచ్చు.. రిజర్వాయర్లను బ్యాల న్సింగ్ చేయవచ్చు వరకు మాత్రమే చెప్పి ఆపేసి వుంటే.. వరల్డ్ క్లాస్ వాటర్ ప్రాజెక్టు సినిమా కథ అనుకొనేవాడిని.

ప్రాజక్టులో మూడు స్టేజ్‌లు చూపిస్తూ, లెఫ్ట్ రైట్ కెనాల్ స్కెచ్చులు, ఆంధ్రా మ్యాపులో మార్కింగ్, ప్రాజెక్టు ఫ్లో డయాగ్రాం, ప్రాజెక్టు వర్క్‌ఫ్లో, ప్రాజక్టులో ఫీచర్స్, ప్రాజ క్టుకు కావాల్సిన స్థలం, నిధులు, కరెంటు లాంటి రిక్వై ర్మెంట్స్, లీస్ట్ కాస్ట్ మోడెల్, సెంట్రల్, స్టేట్, హైబ్రిడ్ మోడెల్, 80,112 కోట్లు అవుతుంది అని లెక్కగట్టి, ఆంధ్రా గురించి అణువణువూ ఆకళింపుజేసుకొన్న పరిశోధకుడిలా.. ఎత్తుపల్లాల గురించి చెబుతూ.. వివరిస్తుంటే.. ముక్కుమీద వేలుసుకొని ఆశ్చర్యపోయిన మీడియా ప్రతి నిధుల లెక్కన నాకు కూడా కాసేపు మైండ్ బ్లాంక్ అయ్యింది.

తేరుకొని మీడియా వారు కురిపించిన ప్రశ్నల వర్షానికి పులకరిస్తూ.. ఎంతో ఉత్సాహంతో.. ఉద్వేగ భరితంగా.. ఉత్కంఠంగా.. నవ్వుతూ.. సహనంతో వివరింగా చెబుతుంటే.. నా మెదడు పనిచెయ్యడం ప్రారంభించింది. దేశంలో ఏ నాయకుడైనా ఇలాంటి ప్రాజెక్టు తయారు చెయ్యించి, అర్థం చేసుకొని, స్లైడ్స్ చెయ్యించి, ఇంత బాగా అర్థం అయ్యేలా ధైర్యంగా మీడియాను ఆహ్వానించి వివరించగలడా.. ఇలాంటి ఆలోచనలు వస్తాయా.. వస్తే ఎలా వస్తాయి.. కలలో కూడా రావే.. ఇది ఎలా.. ఈయనకే సాధ్యమా?

ఇలా ఎన్నో ప్రశ్నలు?

నేను నవ్వను. హైటెక్ సిటీ.. జీనోం వ్యాలీ వరకే కాదు, ఈ మధ్య పట్టి సీమ విషయంలో కూడా నవ్వి నవ్వి నేనే పశ్చాత్తాప పడ్డాను.

బురదలో బస్సు దిగబడిన చోట, నవ్విన వారికి కసిగా తాత్కాలిక అసెంబ్లీ, సచివాలయం కట్టి ఇన్నేళ్లుగా అమరావతి నుండే పాలించేలా చేసిన పరిపాలకుడు, నాయకుడు ఆయన.

తెలుగు తల్లికి జలహారతి
మన నేలకు జలధార
ఆంధ్రాకు జీవనధార


గోదావరి-బనకచర్లతో
పొలాలన్నీ బంగారాలే

నదులకు కొత్త నడకలు
ప్రతి రిజర్వాయరుకూ ప్రవాహాలు
త్రాగు, సేద్య, పరిశ్రమలకు సమృద్ధిగా నీరు
ఆంధ్రాలో అభివృద్ధి పరవళ్లు

ఒక ఆంధ్రుడిగా పుట్టినందుకు ఆ అద్భుత ఆలోచనలు వింటూ.. చూస్తూ.. గర్వపడుతూ ఎంత వేగంగా అయితే అంత వేగంగా నాయుడి ఆలోచనలన్నీ సాకారం అవ్వాలని మనసావాచా కోరుకొంటున్నాను.

# వర్గీకరణతోనే న్యాయం

**- మంద కృష్ణ మాదిగ**



**గుంటూరు, మహానాడు:** ఏకసభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రాకు మంద కృష్ణ మాదిగ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణ మాదిగ మీడియాతో మాట్లాడారు. ఐక్యత ముసుగులో మాదిగల వాటా దోచుకుంటామంటే సహించం. లోకూర్ కమిషన్ మొదలు అన్ని రాష్ట్రాల్లో నివేదికలు ఒకటే చెప్పాయి. వర్గీకరణతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుంది. వెనుకబడిన అన్ని వర్గాలకు న్యాయం జరగాలని కోరుతున్నాం. మాల, మాదిగ పల్లెలు పక్కపక్కనే ఉన్నా ఇచ్చిపుచ్చుకోవటం లేదు.

రిజర్వేషన్ ఫలాలు ఎక్కువగా మాలలు పొందుతున్నారు. తాజాగా మాదిగల సంఖ్యను తగ్గించే కుట్ర జరుగుతోంది. కృష్ణ, ప్రకాశం జిల్లాలో ప్రస్తుతం మాదిగలకు క్రైస్తవ మాల అని ధ్రువపత్రాలు ఇస్తున్నారు. సచివాలయంలో జరుగుతున్న కుట్రను నిలిపివేయాలి. వర్గీకరణ మాదిగల పక్షమే కాకుండా అందరికీ న్యాయం జరగాలని కోరుతున్నా. త్వరితగతిన వర్గీకరణ ప్రక్రియ చేసి అన్ని వర్గాలకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

# జనసేనలో చేరిన జయమంగళ వెంకటరమణ

**మంగళగిరి:** వైసీపీకి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసిన కైకలూరు నియోజకవర్గం నేత జయమంగళ వెంకటరమణ నేడు పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. ఆయనతో పాటు ఆప్కో మాజీ చైర్మన్ గంజి చిరంజీవి, ఆయన అర్ధాంగి రాధ కూడా



జనసేనలో చేరారు. వారికి పవన్ కల్యాణ్ జనసేన కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీకి తగిన విధంగా సేవలు అందించాలని సూచించారు. మంగళగిరిలోని జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్సీ పి.హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని కార్యక్రమాల్లో ప్రభుత్వ భాగస్వామిగా ఉంటాం

(మొదటిపేజీ తరువాయి..)

హైదరాబాద్‌లోని సత్య నాదెళ్ల నివాసంలో ఆయనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని బృందం సోమవారం భేటీ అయింది. ఈ సందర్భంగా నైపుణ్యాభివృద్ధి, భవిష్యత్ అవసరాలకు తగినట్లు మౌలిక సదుపాయాలను మెరుగుపర్చే విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దార్శనికతను సత్యనాదెళ్ల ప్రశంసించారు. నైపుణాభివృద్ధి, మెరుగైన మౌలిక వసతులే ఆర్థికాభివృద్ధికి దోహదపడి హైదరాబాద్‌ను ప్రపంచంలోని టాప్ 50 నగరాల్లో ఉంచగలవని సత్యనాదెళ్ల అభిప్రాయపడ్డారు.



హైదరాబాద్‌లోని తొలి సాంకేతిక సంస్థల్లో మైక్రోసాఫ్ట్ ఒకటని, ప్రస్తుతం 10,000 మందికి ఉపాధి కల్పిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సత్య నాదెళ్లకు తెలిపారు. రాష్ట్రంలో 600 మెగావాట్ల సామర్థ్యం కలిగిన డేటా సెంటర్ లోనూ మైక్రోసాఫ్ట్ పెట్టుబడి పెట్టిందని, హైదరాబాద్‌తో పాటు తెలంగాణవ్యాప్తంగా మైక్రోసాఫ్ట్ పెట్టుబడులు పెంచుతూ పోతున్నందుకు సత్య నాదెళ్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

హైదరాబాద్‌ను టెక్నాలజీ డొమైన్‌లో ప్రపంచంలోనే అగ్రగామి నగరంగా నిలిపివేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టిసారిస్తున్న ఏఐ, Gen AI, క్లౌడ్‌తో సహా వివిధ సాంకేతిక అవసరాలకు అనుగుణమైన వ్యవస్థను అభివృద్ధి చేసేందుకు మైక్రోసాఫ్ట్ మద్దతుగా నిలవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డ, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సత్యనాదెళ్లకు విజ్ఞప్తి చేశారు. రీజినల్ రింగ్‌రోడ్డు, రేడియల్ రోడ్లు, ఫ్యూచర్ సిటీ, కొత్త మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్ల అభివృద్ధి, రాష్ట్రంలో మౌలిక వసతులు కల్పనకు అమలు చేస్తున్న ప్రణాళికలు, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ వంటి సంస్థల ద్వారా పరిశ్రమలకు అవసరమైన ప్రతిభావంతులను అందుబాటులో ఉంచేందుకు తాము చేస్తున్న కృషిని సత్య నాదెళ్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. సమావేశంలో రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి,రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్,ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి పాల్గొన్నారు.

10

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | మంగళవారం 31, డిసెంబర్ 2024

**తన సోదరుడు నాగబాబుకు ఎమ్మెల్సీ ఇవ్వడం వెనక బంధుప్రీతి లేదని, కేవలం పార్టీకి కష్టపడ్డారన్న కోణంలోనే కేటాయించానని జనసేన దళపతి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఆయన కూడా తనతోపాటు కష్టపడ్డా నన్నారు. కలసి కష్టపడేవారికి న్యాయం చేస్తే అది బంధుప్రీతి ఎందుకు అవుతుందన్న పవన్... జగన్ బంధుప్రీతిపై ప్రశ్నించని మీడియా తనను మాత్రమే ఎందుకు ప్రశ్నిస్తుందన్నారు. తనకు మంత్రి దుర్గేష్ , ఎమ్మెల్సీ హరిప్రసాద్ కులమేమిటో కూడా తెలియదన్న పవన్.. ఇటీవల హైదరాబాద్ సంధ్య థియేటర్‌లో పుష్ప సినిమా షో రోజు జరిగిన ఘటనలో, హీరో అల్లు అర్జున్‌ను ఒంటరివాడిని చేశారని వ్యాఖ్యానించారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి చట్టప్రకారమే వ్యవహరించారని, అందులో పోలీసుల తప్పులేదన్న పవన్.. థియేటర్ వద్ద అల్లు అర్జున్ ప్రేక్షకులకు ఓపెన్‌టాప్‌లో నిలబడి అభివాదం తప్పు లేదని సమర్ధించారు. తన పార్టీ కార్యకర్తలు, ప్రజలను కలుసుకోవాలని ఉన్నా, కలవలేకపోతున్నాననే బాధ తనకూ ఉందన్న పవన్.. పాలనా, రాజకీయాలు, ఇతర అంశాలపై మీడియాతో తొలిసారి పిచ్చాపాటీగా మాట్లాడారు.**

# అల్లు అర్జున్‌ను ఒంటరిని చేశారు

- అల్లు అర్జున్‌ను ఒంటరి చేయడం కరెక్ట్ కాదు
- సినిమా అంటే టీం వర్క్
- రేవంత్ రెడ్డి చట్టం అందరికీ సమానమే అనే గౌరవం కాపాడారు
- రేవంత్‌రెడ్డి చేసింది రైటే
- అర్జున్ బయటకొచ్చి అభివాదం చేయడం తప్పపట్టను
- పుష్ప థియేటర్ ఎపిసోడ్‌లో మానవతాకోణం లోపించింది
- అందులో పోలీసుల తప్పేమీ లేదు
- సంధ్య థియేటర్ ఘటన తరవాత బాధిత కుటుంబానికి అండగా ఉన్నామని చెప్పాల్సింది
- గోటితో పోయేది గొడ్డలి వరకు వచ్చిందనిపించింది
- నాగబాబు పనితీరు ప్రామాణికంగానే పదవి
- నెలలో 14 రోజులు పేషీతో సహా జిల్లాల్లో పర్యటన
- సమస్యలకు సత్వర పరిష్కారం.. భిన్న పరిస్థితులపై అధ్యయనం
- మొదటి ఆరునెలల్లో పాలనపై పట్టు పెంచుకున్నాం
- గత అయిదేళ్లలో పట్టుతప్పిన కార్యనిర్వాహక వ్యవస్థ సమస్యలు తీర్చి.. గాడిలో పెడుతున్నాము
- మహిళలను వివాదాల్లోకి లాగే ప్రభుత్వం మాది కాదు
- సెక్యులరిజం అంటే అన్ని మతాలకు సమన్యాయం ఉండాలన్నదే నా ఆకాంక్ష
- పార్టీ నాయకుల్ని కలుసుకోలేకపోతున్నాననే బాధ నాలోనూ ఉంది
- బంధుప్రీతి విషయంలో మీడియా ప్రతినిధులు ఎప్పుడూ జగన్‌ను ఎందుకు ప్రశ్నించలేదు?
- మంగళగిరిలో విలేకరులతో ఇష్టాగోష్టిలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**మంగళగిరి,మహానాడు:** 'పుష్ప – 2 సినిమా విడుదల సందర్భంగా సంధ్య థియేటర్‌లో జరిగిన దుర్ఘటన దురదృష్టకరం. ఈ విషయంలో హీరో అల్లు అర్జున్ని సినిమా బృందం అంతా ఒంటరిని చేశారనిపించింది. దుర్ఘటన జరిగిన వెంటనే హీరో లేదా ఆ సినిమా టీం బాధితుల కుటుంబం దగ్గరకు వెళ్లి మేమున్నామని, జరిగిన సంఘటన బాధాకరమని ఓదార్పును ఇవ్వాల్సింది. అలా చేసి ఉంటే విషయం పెద్దది అయ్యేదే కాదు. అయితే ఆ పని జరగలేదు. తర్వాత ఒక్కొక్కటిగా జరిగిన విషయాలన్నీ గోటితో పోయేది గొడ్డలి వరకు తెచ్చారు 'అనిపించిందనిఉప ముఖ్యమంత్రి, జనసేనాధిపతి పవన్‌కల్యాణ్ వ్యాఖ్యానించారు. సోమవారం ఉదయం మంగళగిరిలోని డిప్యూటీ సీఎం క్యాంపు కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టి నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు పవన్ కళ్యాణ్ సూటిగా స్పందించారు. సినిమా హీరో తన సినిమాను ప్రత్యక్షంగా తిలకించడానికి థియేటర్‌కు వెళ్లాలని అనుకోవడం తప్పు కాదు. అయితే పోలీసులు చెప్పిన భద్రతా విషయాలు పాటించాలి. అల్లు అర్జున్ సిబ్బంది అయినా జరిగిన దుర్ఘటన గురించి ఆయనకు వెంటనే చెప్పాల్సింది. అదీ జరగలేదు. అల్లు అర్జున్ థియేటర్ బయట ప్రేక్షకులకు అభివాదం చేయడాన్ని తప్పు పట్టను. ఓ సినిమా హీరో అభిమానులకు, ప్రజలకు అభివాదం చేయకపోతే పొగరు.. లేదా అహంకారం అనుకునే ప్రమాదం ఉంటుంది. అభిమానులు కూడా తమ హీరో అభివాదం చేస్తే ఆనందపడతారు.

పోలీసులను కూడా ఈ ఘటన విషయంలో తప్పు పట్టలేను. భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తూ, వారు ఎప్పటికప్పుడు వీఐపీలను హెచ్చరిస్తూ ఉంటారు. అది వారి విధుల్లో భాగం. సంధ్య థియేటర్ దుర్ఘటన జరిగినపుడు కూడా పోలీసులు తమ విధులను నిబద్ధతతో నిర్వర్తించారు. ఇక చట్టం అందరికీ ఒకేలా పనిచేస్తుంది అనేలా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహరించారు. ఆయన గత వైసీపీ ప్రభుత్వం వ్యవహరించినట్లుగా, ఎప్పుడూ అప్రజాస్వామికంగా వ్యవహరించలేదు. సినీ పరిశ్రమకు పూర్తిగా ప్రాధాన్యం ఇచ్చారు. దీంతోనే సినిమాల కలెక్షన్లు హైదరాబాద్ లో పెరిగాయి.

పుష్ప వివాదంలో ఆయన వ్యక్తిగత, రాజకీయ అంశాల జోలికి వెళ్లలేదు. అల్లు అర్జున్ మామగారు కూడా కాంగ్రెస్ నాయకుడే. కానీ ఇలాంటి విషయాల్లో అల్లు అర్జున్ కు మినహాయింపు నిస్తే, తర్వాత చాలామందికి చట్టం పనితీరు విషయంలో సమాధానం చెప్పుకోవల్సి ఉంటుందనే కోణంలోనే అరెస్ట్ చేశారని నేను భావిస్తాను. ఈ మొత్తం వ్యవహారంలో అల్లు అర్జున్ ను ఒంటరి చేశారనిపించింది. సినిమా టీం సమష్టిగా బాధ్యత వహించాల్సిందిపోయి, కేవలం అల్లు అర్జున్ ను మాత్రమే ముందు పెట్టారనిపించింది. ఈ మొత్తం వ్యవహారం గమనిస్తే ఎక్కడో మానవతా దృక్పథం లోపించడం వల్లనే ఈ విషయం గోటితో పోయేది గొడ్డలి వరకు వచ్చిందనిపించింది.

## నాగబాబు పని తీరే ప్రామాణికంగా తీసుకున్నాం

రాజకీయాల్లో పని తీరే ప్రామాణికం. మనతోపాటు కలిసి పనిచేసిన వారిని గుర్తించాల్సిన బాధ్యత మనపై ఉంటుంది. నాగబాబు నా సోదరుడు కాకపోయినా, నాదెండ్ల మనోహర్ వేరే కులానికి చెందిన వ్యక్తి అయినా నేను తీసుకుంటాను. మనోహర్, హరిప్రసాద్ మొదటి నుంచి పార్టీ కోసం పని చేశారు. అలాగే నాగబాబు నాతో పాటు సమానంగా పార్టీ కోసం పనిచేశారు. వైసీపీ నేతలతో తిట్లు తిన్నారు. పార్టీ కోసం అండగా నిలబడ్డారు. ఇక్కడ కులం, బంధుప్రీతి అని కాదు.. పనిమంతుడా కాదా? అన్నది చూడాలి. నాకు నిజంగా బంధుప్రీతే కనుక ఉంటే హరిప్రసాద్ కి కాదని నాగబాబు కే మొదట ఎమ్మెల్సీ పదవి ఇచ్చేవాడిని.

హరిప్రసాద్ ఏ కులమో నాకు తెలియదు. నాతోపాటు కలిసి పని చేశారా? లేదా? అని మాత్రమే చూస్తాను. సెంట్రల్ యూనివర్సిటీలో చదువుకున్న పెదపూడి విజయ్ కుమార్ విద్యార్థి నాయకుడిగా పార్టీలో జాయిన్ అయ్యారు. ఇప్పుడు ఆయన మాల కార్పొరేషన్ ఛైర్మన్ అయ్యారు. ఎవరికి ప్రతిభ ఉందో చూసి, వాళ్లకు పదవులు ఇస్తాం.

నాగబాబుని ఎంపీ అభ్యర్థిగా ప్రకటించి, మళ్లీ తప్పించాం. కూటమి పొత్తులో భాగంగా గెలిచే సీటును బీజేపీకి వదులుకున్నాం. ఆయన త్యాగం గుర్తించి రాజ్యసభకు అనుకున్నాం కుదరలేదు. కాబట్టి ఎమ్మెల్సీ అనుకున్నాం. నాగబాబు ఎమ్మెల్సీగా ఎంపికవుతారు. మంత్రి పదవి విషయంలో తర్వాత



చర్చ చేస్తాం. బంధుప్రీతి విషయంలో మీడియా ప్రతినిధులు ఎప్పుడూ జగన్‌ను ఎందుకు ప్రశ్నించలేదు? కేవలం పవన్‌కల్యాణ్‌ను మాత్రమే ఎందుకు అడుగుతున్నారు? మాకు బ్యాక్‌గ్రౌండ్ లేకున్నా అన్నయ్య సొంతంగా ఎదిగారు. ఇప్పుడు మా తర్వాత తరం పిల్లలకు ఒక బ్యాక్‌గ్రౌండ్ ఉంది. మనతో ప్రయాణం చేసి, పనిచేసిన వారిని నేను గుర్తించాలి. కందుల దుర్గేష్ ఏ కులమో నాకు తెలియదు. ఆయన పని తీరు నచ్చి మంత్రి పదవి ఇచ్చాను. రాజకీయాల్లో కులం కాదు.. పని తీరే ప్రామాణికం. ఏజెన్సీ ప్రాంతానికి వెళ్తే చెప్పులతో నడిచే పరిస్థితులు కూడా లేక బురదలో వెళ్లాల్సి వచ్చింది... నేను నడిచి చూపిస్తే క్షేత్ర స్థాయిలో అధికారులు కూడా అంతే బాధ్యతగా పని చేస్తారనిపించిందన్నారు. రాష్ట్రంలో ఇంకా అనేక ప్రాంతాల్లోని సమస్యలు, అక్కడి ఇబ్బందులను తెలుసుకొనేందుకు నేను నా పేషీతో సహా జిల్లాల్లో కూర్చోవడం అవసరం అనిపించిందని పేర్కొన్నారు. ఇందుకోసం నెలలో 14 రోజులు జిల్లాల్లో పర్య టనలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. క్షేత్రస్థాయిలో ఉంటేనే ప్రజల సమస్యలను నేరుగా అర్థం చేసుకొని, వాటికి సత్వర పరిష్కారం చూపగలనని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. దీనిద్వారా అధికార యంత్రాంగం పనిలో నాణ్యత ఉండాలని కోరుకుంటున్నానని పునరు ద్ఘాటించారు.

## ఆరు నెలల్లో పాలనా విషయాలపై పట్టు

"నేను ఎప్పుడూ ప్రజల మధ్య ఉండే మనిషిని. వీధుల్లో తిరగడం అలవాటు అయిపోయింది. ఇప్పుడు కార్యాలయంలో కూర్చుని పని చేయడం అలవాటు చేసుకుంటున్నాను. ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల కాలంలో పరిపాలన గురించి చాలా విషయాలు తెలుసుకున్నాను. విధానపరమైన నిర్ణయాలు తీసుకునే సమయంలో ఉన్న ఇబ్బందులు తెలుసుకున్నాను. ఆఫీసుల్లో కూర్చుని సమస్యలకు పరిష్కారాలు వెతకలేము. నేను ఎక్కువ ప్రజల్లో తిరిగి ప్రతి సమస్యను అర్థం చేసుకోవడం వల్ల పాలనా అనుభవం లేకపోయినా పరిష్కారాలు వెతకడం తేలిక అయ్యింది. ప్రజల సమస్యలు తెలుసుకోవాలన్నా, వాటి పరిష్కార మార్గాలు వెతకాలన్నా ప్రజల మధ్యకే వెళ్లాలి. ప్రజలే తమ సమస్యకు పరిష్కార మార్గాలు కూడా చూపుతారు. అధికారిక వ్యవహారాలకు సంబంధించిన భాష కూడా అర్థమైంది.

## ఒక దాని వెంటే 100 సమస్యలు

2008 నుంచి రాజకీయాల్లో ఉన్నాను. 2014లో పార్టీ స్థాపించాను. సుమారు దశాబ్దన్నర కాలం ప్రజా జీవితంలో ఉన్నాను. అధికారంలోకి వచ్చిన తర్వాత నాకు ఉన్న సమయం సరిపోవడం లేదు. ఒక సమస్య పరిష్కారం చేసేలోపు వంద దరఖాస్తులు వచ్చిపడుతున్నాయి. మన దగ్గరకు వచ్చే సమస్యలను పరిశీలించి బాధితుల వేదన తీర్చాలని ప్రయత్నిస్తున్నా. రాష్ట్రంలో ఎక్కువ మంది ప్రజలు గ్రామాల్లోనే ఉంటారు. నా శాఖల ద్వారా ఎక్కువ అభివృద్ధి చేయవచ్చు. క్షేత్ర స్థాయి పర్యటనల వల్ల మంచి ఫలితాలు వస్తాయి. మొన్న గాలివీడులో ఎంపీడీఓ మీద దాడి జరిగినప్పుడు కడప, అన్నమయ్య జిల్లాలో పర్యటించాల్సి వచ్చింది. కేవలం అధికారుల మీదనే కాదు.. క్లాస్ ఫోర్ ఉద్యోగి మీద దాడి జరిగినా నా స్పందన అలాగే ఉంటుంది.

## అధికారుల్లో స్పందించే గుణం తగ్గిపోయింది

సినిమా, రాజకీయాలు ఇప్పుడు నా జీవితం లో భాగం అయిపోయాయి. సద్వినియోగం చేసుకోవడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయి. నాకు ఇప్పుడు అసలు సమయం దొరకడం లేదు. నేను 365 రోజులు పని చేయడానికి సిద్ధమే... అయితే శని, ఆదివారాలు కూడా క్షేత్ర స్థాయిలో పని అంటే ఉద్యోగులు ఇబ్బందులుపడతారన్న ఆలోచన ఉంది. పనిలో నాణ్యత రావాలి అంటే సెలవులు తీసుకోవచ్చు. గత ప్రభుత్వ తీరు వల్ల అధికారుల్లో స్పందించే గుణం తగ్గిపోయింది. జిల్లాలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఓ యువకుడు బ్రెయిన్ డెడ్ అయ్యారు. అంత బాధలోనూ ఆ యువకుడి అవయవాలు దానం చేశారు. ప్రమాదానికి కారణమైనవారిపై చర్యలు కోరుతూ పోలీస్ స్టేషన్ కు వెళ్ళిన మృతుల కుటుంబ సభ్యులపై పోలీసులు వ్యవహరించిన తీరుసరిగా లేదు. ఈ విషయం మా కార్యాలయం దృష్టికి వస్తే జిల్లా ఎస్పీతో మాట్లాడితే ఆయన కూడా మానవత్వంతో స్పందించలేదు. పాలనలో మానవీయత ఉండాలని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఇటీవల కలెక్టర్ల సమావేశంలో చెప్పారు. అధికారులు, పోలీసులు ప్రజల పట్ల బాధ్యతతో వ్యవహరించాలి.

## కార్యనిర్వాహక వ్యవస్థను అట్టడుగుకు దిగజార్చారు

ముఖ్యమంత్రి తరచూ మానవతాదృక్పథంతో పని చేయా లని చెబుతారు. మానవతా దృక్పథం లేని ప్రభుత్వం ఉండి ఏం లాభం? గత ఐదేళ్లలో బ్యూరోక్రసీ అట్టడుగుకు దిగజారిందని కేంద్రం నుంచి ఓ అధ్యయన నివేదిక వచ్చింది. గతంలో ప్రతి శుక్రవారం, శనివారం నిర్మాణంలో ఉన్న రోడ్ల నాణ్యతను అధికారులు పరిశీలించేవారు. గత ఐదేళ్లలో అది కూడా జరగలేదు.

## కూటమి ప్రభుత్వంలో పారదర్శకత పాటించాం

అధికార యంత్రాంగాన్ని పటిష్టపరచడంతోపాటు వారి సమస్యలపై కూడా దృష్టి సారించాలన్నది మా ఉద్దేశం. అధికారుల మీద దాడి జరిగితే మనోస్థైర్యం నింపడానికి కడప వెళ్లాను. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అవినీతి లేకుండా బదిలీలు, ప్రమోషన్లు ఇచ్చాం. కొంత మంది అధికారులు ఆర్డర్ వచ్చాక మాదేనా అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. జాబితా చూసిన తర్వాత మెరిట్ ఆధారంగా వచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంతో పోలిస్తే కూటమి ప్రభుత్వం గొప్పగా పని చేస్తుంది.

గత ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలను చిందరవందర చేశారు. తప్పు జరుగుతున్నప్పుడు ఎందుకు మాట్లాడలేకపోయారని కలెక్టర్ల సమావేశంలో అడిగితే ఎవరూ నోరు మెదపలేక పోయారు.

## ఆరు నెలల పాలన బేరీజు వేయండి

గత ప్రభుత్వం వచ్చిన తర్వాత తొలి ఆరు నెలల పాలనతో మా కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆరు నెలల పాలన బేరీజు వేయండి. ఆర్థికపరంగా ఇబ్బందులు ఉన్నాయి. పక్కాగా యంత్రాంగాన్ని నిర్లక్ష్యం చేశారు. ఆర్థికంగా రాష్ట్రాన్ని నలిపేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ఇక్కడి వరకు తీసుకు వచ్చామంటే గొప్ప విషయం. నెలలో ఒకటో తేదీన జీతాలు ఇవ్వగలుగుతున్నాం. సామాజిక పింఛన్లు సమయానికి ఇవ్వగలుగుతున్నాం. గత ప్రభుత్వ కుంభకోణాలు బయట పెట్టాం. వైసీపీ ఆరు నెలలతో పోలిస్తే కూటమి ప్రభుత్వానికి ఆకాశానికి భూమికి ఉన్నంత తేడా ఉంది. మొదటి ఆరు నెలలు పరిపాలనాపరమైన అంశాలు, అధికారుల పని తీరు, ప్రజల నుంచి వస్తున్న సమస్యలపై దృష్టి సారించాం. వచ్చే ఆరు నెలలు నేరుగా ప్రజల్లోకి వెళ్లి క్షేత్ర స్థాయి పరిస్థితులపై తెలుసుకుంటాం.

## వాక్ స్వాతంత్ర్యపు హక్కును గౌరవిస్తాం

భారత రాజ్యాంగం కల్పించిన వాక్ స్వాతంత్ర్యపు హక్కును సంపూర్ణంగా గౌరవిస్తాం. అయితే మనిషిపై మానసికంగా దుష్ప్రభావం చూపించే మాటలను మాత్రం అంగీకరించం. ఇష్టానుసారం మాట్లాడి సమాజంలో అశాంతి, హింసను ప్రోత్సహించే వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండటానికే రాజ్యాంగం మనకు హక్కులను కల్పించింది. ఏదైనా విషయంపై చర్చ లేదా నిరసన చాలా హుందాగా, గౌరవంగా ఉండాలి. దాన్ని పక్కన పెట్టి అసభ్య పదజాలం వాడుతాం.. అడ్డువచ్చిన వారిపై దాడులు చేస్తాం.. దానికి వాక్ స్వాతంత్ర్యం అని పేరుపెడతాం అంటే మాత్రం చట్టం తన పని తాను చేసుకొని వెళ్తుంది.

## పేర్ని జయసుధపై కక్ష కట్టాల్సినఅవసరం ప్రభుత్వానికి లేదు

గత ప్రభుత్వంలో వైసీపీ నాయకులు వ్యవహరించినట్లుగా ఇంట్లోని ఆడవారిని బూతులు తిట్టడం మేం చేయం. సాక్షాత్తూ మాజీ ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు భార్యను నోటికొచ్చినట్లు మాట్లాడిందే వాళ్ళు. పౌరసరఫరాల శాఖ పరిధిలో బియ్యం నిల్వ గోదాములో భారీగా బియ్యం మాయమయ్యాయి. అక్రమాలు జరిగిన గోదాము పేర్ని జయసుధ పేరు మీద ఉంది.అప్పుడు చట్టపరంగా కేసులో జయసుధ పేరు పెట్టాల్సి ఉంటుంది. తప్పు జరిగిందని తెలిసే గోదాము యజమానులుగా వారు ఒప్పుకొని అప్పటికప్పుడు రూ.1.7 కోట్ల జరిమానా కట్టడానికి ముందుకు వచ్చారు. మరి తప్పు జరిగినప్పుడు దోషులుగా వారి పేరు పెట్టడంలో తప్పేముంది. దీనిలో కక్ష సాధింపు ఎక్కడుంది..?

## పంతం నానాజీ వివాదంలో వెంటనే స్పందించాం.. క్షమాపణ చెప్పించాం

కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ ఓ దళిత అధికారిపై దూకుడు వ్యవహరించిన ఘటన జరిగిన వెంటనే నేను 15 నిమిషాల్లో స్పందించాను. జరిగిన విషయాన్ని తెలుసుకున్నాను. కేసు కూడా నమోదు చేశారు. సదరు అధికారికి ఆ ఎమ్మెల్యే గంటల్లోనే బేషరతుగా క్షమాపణ చెప్పారు. ఏం జరిగిందో వీడియోలు తెప్పించుకొని మరీ పరిశీలించాను. ఎమ్మెల్యే కోపంలో అప్పటి పరిస్థితుల్లో కాస్త దూకుడుగా వ్యవహరించారని అనిపించింది. వెంటనే ఎమ్మెల్యే పశ్చాత్తాపపడి సదరు వైద్యుడికి క్షమాపణలు చెప్పారు. ఏదైనా అనుకోని సంఘటన జరిగినపుడు వెంటనే ప్రజా ప్రతినిధులు, నాయకులు తగు విధంగా స్పందించి బాధితులకు సాంత్వన చేయడం కంటే పెద్ద ఊరట ఏముంటుంది..?

# 11 సీట్లు వచ్చినా.. వైసీపీది అదే రౌడీయిజం

వైసీపీ నాయకులు రౌడీల్లా వ్యవహరిస్తున్నారు. అన్నమయ్య జిల్లాలో ఎంపీడీవోపై దాడి చేశారు. ఇలాంటి చర్యలను ప్రజలు ఉపేక్షించరు. 11 సీట్లు వచ్చాక కూడా వారిలో మార్పు రాలేదు. వారి పార్టీ నేతలను జగన్ ఎందుకు ఆపడం లేదు? ప్రభుత్వ అధికారులపై దాడులు చేస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవు. ప్రజలు క్రిమినల్ పాలిటీషన్లను సహించరు. ఇలాంటి రాజకీయాలను ఉపేక్షించరు.

## పార్టీ నాయకుల్ని కలవలేకపోతున్నామనే బాధ ఉంది

అధికారంలోకి వచ్చాకా పార్టీ గెలుపు కోసం కష్టపడ్డవారిని కలవలేకపోతున్నామనే బాధ నాలో ఉంది. ప్రజా సమస్యలు తీర్చడంలోనే సమయం గడిచిపోతోంది. పార్టీ బలోపేతంపై దృష్టిపెడతాం. అలాగే మార్చి 14 పార్టీ ఆవిర్భావ సభ కోసం జనవరి 4వ తేదీ నుంచే పనులు మొదలుపెడుతున్నాం. ఏ జనం అయితే నాకోసం కష్టపడ్డారో వారందరినీ కలుస్తాను.

## జగన్ గుణం.. భయపెట్టడం

ప్రతి వ్యక్తిలో ఒక గుణం ఉంటుంది. ఎవరిని ఎలా భయపెట్టాలో జగన్ దగ్గర నుంచి నేర్చుకోవచ్చు. అధికారంలో లేకపోయినా అధికారులను ఎలా భయపెట్చొచ్చో నేర్చుకోవచ్చు. అది నెగిటివ్ అనుకోండి. చాలా మందిలో చాలా పాజిటివ్ అంశాలు ఉంటాయి. చేగువేరా నుంచి నేను నేర్చుకుంది ఏంటంటే... మానవ హక్కులకు ఉల్లంఘన జరిగినప్పుడు మనం దేశం, మన ఖండం కాకపోయినా స్పందించాలి అనేది నేర్చుకున్నాను. మనిషికి అన్యాయం జరిగినపుడు సాటి మనిషిగా స్పందించాలనే గొప్ప నాయకుడి లక్షణం చేగువేరాది. మానవత్వం తాలుకా రాజకీయానికి ఆయనే ఆదర్శం.

## లౌకిక వాదం ముసుగులో...

దేశంలో సెక్యులరిజం అనేది కేవలం హిందువులకే వర్తిస్తుంది. హిందువు అనే వాడు తన మతాన్ని తాను పాటిస్తూ ఇరత మతాలను గౌరవిస్తున్నాడు. ఇతర మత గ్రంథాలను తన మత గ్రంథంతో సమానంగా గౌరవిస్తుంటే... హిందు మత గ్రంథాలకు ఆ గౌరవం దక్కడం లేదు. సెక్యులరిజం ముసుగులో చాలా మంది చాలా రకాల కామెంట్లు చేస్తున్నారు. 15 నిమిషాలు పోలీసులు కళ్లు మూసుకుంటే హైదరాబాద్ లో హిందువులు ఉండరని కొందరు ప్రకటన చేస్తే ఒక్క కమ్యూనిస్టు లీడర్ కూడా దాని మీద మాట్లాడలేదు. అదే ఇతర మతాల వారి మనోభావాలను దెబ్బ తీస్తే మాత్రం వామపక్షవాదులు హిందువుల మీద పడిపోతారు.

దేశంలో సెక్యులరిజం అంటే అన్ని మతాలకు సమానంగా ఉండాలి. ఏ మతానికి, దాన్ని ఆచరించే వారి మనోభావాలకు ఇబ్బంది కలిగినా ఒక విధమైన స్పందన అందరిలో ఉండాలి. దేశంలో జనభా తక్కువ ఉన్నారని ఒక న్యాయం. ఎక్కువున్నారని మరో న్యాయం కాకుండా ఎవరి మనోభావాలకు, ఎవరి మత ఆచారాలకు భంగం కలిగినా ఒకే రకమైన స్పందన ఉండాలని నా భావన.

ప్రతిసారి సెక్యూలరిజం పేరుతో హిందువుల మనోభావాలను దెబ్బతిన్నా ఎందుకు మాట్లాడటం లేదు అనే ఆవేదనతోనే సనాతన ధర్మం గురించి, హిందువుల ఐక్యత గురించి మాట్లాడాను. నేను ఇప్పటికీ కూడా నా మతాన్ని ఆచరిస్తూ ఇతర మతాలను గౌరవించే సంస్కారం ఉన్నవాడినే.

మత మార్పిడిల విషయంలో దాని మూలం వెతకాలి. ప్రజలు ఏ అంశం ఆధారంగా మతం మారుతున్నారో మూలాలు వెతికి పరిష్కారం దిశగా ప్రయత్నించాలి. అప్పుడే మత మార్పిళ్లు ఆగుతాయి. మతం తాలుకా మూల సిద్ధాంతం తెలుసుకుని ప్రజలు దానిని ఆచరించడానికి వెళుతున్నారా? లేదా అనేది కూడా క్షేత్రస్థాయిలో పరిశీలన అవసరం.

## సంక్రాంతికి పనులు పూర్తవుతాయి

గ్రామ సభల్లో తీర్మానం చేసిన పనులు దాదాపు పూర్తవుతున్నాయి. రోడ్ల విషయానికి వస్తే 78 శాతం పూర్తయ్యాయి. సంక్రాంతికి దాదాపు పూర్తవుతాయి. జలజీవన్ మిషన్ నిధులు పెంచమని కేంద్రాన్ని అడిగాం. వాళ్లు సానుకూలంగా స్పందించారు.

## ఆరు నెలల్లో సంతృప్తిని ఇచ్చినవి ఏమిటంటే..

ఆరు నెలల అధికారంలో నాకు సంతృప్తినిచ్చిన విషయాలు చాలా ఉన్నాయి. మొదటి క్యాబినెట్ మీటింగ్ అయిపోయాక తిరిగి వస్తుండగా ఒక మహిళ– నా కుమార్తె కనిపించడం లేదని కన్నీరు పెట్టింది. పోలీసులకు చెప్పిన వారం రోజుల్లోనే ఆమె జాడ కనుగొన్నారు. అలాగే ఏజెన్సీ ఏరియాకు వెళ్లినప్పుడు, ఆ మట్టిలో నడిచినప్పుడు అధికారం చేతిలో ఉంది, వీళ్ల కోసం ఇంకా పనిచేయాలి అనిపించింది.

ప్రస్తుతం చేస్తున్న మూడు సినిమాలకు నేను ఇచ్చిన సమయానికి వారు పూర్తి చేయలేకపోయారు. సినిమాలకు సంబంధించి ప్రత్యేకంగా సమయం ఇచ్చాను. ఆ సమయం దాటి చేయలేను అని ముందే చెప్పాను. చెప్పిన సమయం కంటే ఎక్కువ రోజులే చేశాను. ఉస్తాద్ భగత్ సింగ్ కి చెప్పిన స్క్రిప్ట్ లో మార్పులు చేస్తున్నారు. ఓజీకి సంబంధించి నా పాత్రలేని భాగం మొత్తం పూర్తి చేయమని చెప్పాను. హరి హర వీర మల్లు మరో ఏడు ఎనిమిది రోజుల షెడ్యూల్ ఉంది.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com


డిజిటల్ న్యూస్ పేపర్ | మంగళవారం 31, డిసెంబర్ 2024



## 'సంక్రాంతికి వస్తున్నాం' బ్లాక్ బస్టర్ పొంగల్ సాంగ్

విక్టరీ వెంకటేష్, బ్లాక్‌బస్టర్ మెషిన్ అనిల్ రావిపూడి, ప్రతిష్టాత్మక శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ సక్సెస్ ఫుల్ కొలాబరేషన్ లో హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'సంక్రాంతికి వస్తున్నాం' మొదటి రెండు పాటలు చార్ట్ బస్టర్ కావడంతో థర్డ్ సింగిల్ పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. కాన్సెప్ట్ వీడియో, ప్రోమో థర్డ్ సింగిల్ కోసం చాలా క్యురియాసిటీని క్రియేట్ చేసింది.

ఫైనల్ గా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఫెస్టివ్ బ్యాంగర్ థర్డ్ సింగిల్ బ్లాక్ బస్టర్ పొంగల్ సాంగ్ ని మేకర్స్ రిలీజ్ చేశారు. భీమ్స్ సిసిరోలియో కంపోజ్ చేసిన ఈ ట్రాక్ పొంగల్ స్ఫూర్తిని క్యాప్చర్ చేసింది. వెంకటేష్, మైపిలో రోహిణి సోరట్, భీమ్స్ సిసిరోలియో ఎనర్జిటిక్ వోకల్స్ తో అదరగొట్టారు. భీమ్స్ డి.జె. అవతార్ ఆలాపనతో పాట ప్రారంభమైయింది, జనవరి చలి వాతావరణం, రంగోలీల వంటి సంక్రాంతికి ముందు జరిగే ఉత్సవాలతో సీన్ ని అద్భుతంగా సెట్ చేసింది. వెంకటేష్, ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి పండుగను ఘనంగా జరుపుకుంటూ ఫ్రేమ్‌లోకి అడుగుపెట్టినప్పుడు ఎనర్జీ అదిరిపోయింది. ఈ పాట రూరల్ పొంగల్ వేడుకలను అందంగా ప్రజెంట్ చేసింది. సరస్వతీపుత్ర రామజోగయ్య శాస్త్రి సాహిత్యం పండగ ప్రాముఖ్యతను, ఐక్యత, వేడుకలను అద్భుతంగా వర్ణించింది.



## కన్నప్పలో ప్రీతి ముఖుంధన్

డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' నుంచి ప్రతీ సోమవారం ఒక అప్‌డేట్ వస్తుందని ప్రకటించిన సంగతి తెలిసిందే. చెప్పినట్టుగానే ఈ భారీ ప్రాజెక్టు నుంచి ప్రతీ సోమవారం ఓ కీలక అప్‌డేట్ వదులుతున్నారు. సినిమాలోని విభిన్న పాత్రలను పోషించిన దిగ్గజ నటీనటుల పోస్టర్‌లను రిలీజ్ చేస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి మోహన్ బాబు, మోహన్ లాల్, మధుబాల, శరత్ కుమార్, దేవరాజ్ వంటి వారు పోషించిన పాత్రల పోస్టర్స్ రిలీజ్ చేసి అంచనాలు పెంచిన కన్నప్ప టీం.. తాజాగా మరో బ్యూటిఫుల్ పోస్టర్ వదిలింది. ఈ సినిమాలో హీరోయిన్ ప్రీతి ముఖుంధన్ రోల్ ఎలా ఉండబోతుందో తెలుపుతూ తాజాగా బ్యూటిఫుల్ పోస్టర్ రిలీజ్ చేశారు. కన్నప్పలో ఆమె నెమలిగా కనిపించబోతుంది. అందంలో సహజం, తెగింపులో సాహసం, ప్రేమలో అసాధారణం, భక్తిలో పారవశ్యం, కన్నప్పను సర్వస్వం, చెంచు యువరాణి నెమలి అంటూ తాజాగా వదిలిన ఈ పోస్టర్ పై రాసిన పదాలు ఈ క్యారెక్టర్ పట్ల క్యూరియాసిటీ పెంచుతున్నాయి. విడుదల చేసిన కాసేపట్లోనే ఈ పోస్టర్ వైరల్ గా మారింది.



## వండర్ బుక్ ఆఫ్ రికార్డ్సు'లో చోటు

రామ్ చరణ్ 256 అడుగుల భారీ కటౌట్ కు 'ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్సు'లో చోటు లభించింది. దీనికి సంబంధించిన ధ్రువపత్రాన్ని ఆ సంస్థ విజయవాడ కోఆర్డినేటర్ పెద్దేశ్వర్.. దిల్ రాజు, రామ్ చరణ్ యువశక్తి ప్రతినిధులు, మెగా ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రతినిధులకు అందించారు. ఈ సందర్భంగా హెలికాప్టర్ ద్వారా భారీ కటౌట్ పై పూల వర్షాన్ని కురిపించారు. అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

# 2024 వెండితెరపై చీకటి వెలుగులు

- 2024 టాలీవుడ్‌కి ఎలా ఉంది ?
- టాప్ హిట్స్ ఏంటి - డిజాస్టర్ లు ఏంటి ?
- ఏ హీరో కి ఈ ఇయర్ బాగా ప్లస్ - ఏ స్టార్ కి ఈ ఇయర్ బిగ్ మైనస్
- టాలీవుడ్‌లో జరిగిన గుడ్ ఈవెంట్స్ ఏంటి - బాడ్ ఇన్సిడెంట్స్

టాలీవుడ్‌లో 2024లో స్ట్రెయిట్ సినిమాలు చాలానే రిలీజయ్యాయి. సంఖ్యా పరంగా బాగుంది. అలాగే ఈ ఇయర్ లో రెండు సినిమాలు వెయ్యి కోట్లు కలెక్ట్ చేసి టాలీవుడ్ స్థాయిని పెంచేసాయి అల్లు అర్జున్ పుష్ప 2 – 1400 కోట్లకి పైగా కలెక్ట్ చేసి కొత్త రికార్డు లు క్రియేట్ చేసింది , ప్రభాస్ కల్కి 2898 ఏ డి – దాదాపు 1200 కోట్లు కొల్లగొట్టింది అలాగే – . ఎన్టీఆర్ దేవర 521 కోట్లు వసూలు చేసింది. తేజ




సజ్జ హను మాన్ 350 క్రోర్స్ కలెక్ట్ చేసింది , మహేష్ బాబు గుంటూరు కారం 172 కోట్లు , సిద్దు జొన్నల గడ్డ టిల్లు స్క్వేర్ 135 కోట్లు , దుల్కర్ సల్మాన్ లక్కీ భాస్కర్ 106 క్రోర్స్ , నాని సరిపోదా శనివారం 100 కోట్లు వసూలు చేశాయి , ఏ ఎక్సపెకటషన్స్ లేకుండా కిరణ్ అబ్బవరం క – 53 కోట్లు కలెక్ట్ చేసి అందరిని ఆశ్చర్య పరిచింది . ఇక నాగార్జున నా సామి రంగ 40 క్రోర్స్ కలెక్ట్ చేసి టాప్ టెన్త్ ప్లేస్ లో నిలిచింది.

2024 జనవరిలో 20 సినిమాలు రిలీజ్ అయ్యాయి – వీటిలో గుంటూరు కారం , హను మాన్ , నా సామి రంగ హిట్స్ గా నిలిచాయి ఫిబ్రవరి లో 22 సినిమాలు విడుదలయ్యాయి వీటిలో అంబాజీ పేట మ్యారేజ్ బ్యాండ్ మంచి రివ్యూస్ అందుకుంది . ఇక మార్చ్ లో 32 సినిమాలు రిలీజ్ అయ్యాయి – వీటిలో విశ్వక్సేన్ గామీ మంచి రివ్యూస్ అందుకుంటే – సిద్దు జొన్నల గడ్డ టిల్లు స్క్వేర్ కలెక్షన్ ల పరంగా మెప్పించింది , ఏప్రిల్ లో 16 సినిమాలు విడుదల అయ్యాయి – వీటిలో ఏ ఒక్క సినిమా కూడా విజయం సాదించ లేదు . మే నెలలో 23 సినిమాలు రిలీజ్ అయ్యాయి – ఏ ఒక్క సినిమా కూడా ఆడియన్స్ ని ఎంటర్‌టైన్ చెయ్యలేదు. జూన్ నెలలో 24 సినిమాలు విడుదల అయ్యాయి – వీటిలో మ్యూజిక్ షాప్ మూర్తి మంచి రివ్యూస్ అందుకుంటే – ప్రభాస్ కల్కి 2898 ఏ డి వెయ్యి కోట్లకు పైగా వసూలు చేసింది. ఇక 2024 సెకండ్ హాఫ్ లో జులై నెలలో 11 చిత్రాలు విడుదల అయ్యాయి – వీటిలో పేకమేడలు మంచి రివ్యూస్ అందుకుంది, ఆగస్టు లో 32 చిత్రాలు విడుదల అయ్యాయి. వీటిలో కమిటీ కుర్రాళ్ళు, ఆయ్, మారుతి నగర్ సుబ్రహ్మణ్యం మంచి హిట్స్ గా నిలిచాయి – నాని సరిపోదా శనివారం వంద కోట్లు వసూలు చేసింది. సెప్టెంబర్ నెలలో 14 సినిమాలు రిలీజ్ అయ్యాయి – వీటిలో 35 ,మత్తు వదలరా 2 – మంచి రెవ్యూస్ తో హిట్ గా నిలిచాయి , ఎన్టీఆర్ – కొరటాల కాంబినేషన్ లో వచ్చిన దేవర పార్ట్ 1 మంచి కలెక్షన్స్ సాధించింది. అక్టోబర్ లో 25 మూవీస్ ఆడియన్స్ ముందుకు వచ్చాయి – వాటిలో కిరణ్ అబ్బవరం క , దుల్కర్ సల్మాన్ లక్కీ భాస్కర్ కలెక్షన్స్ కొల్లగొట్టాయి. నవంబర్ లో 18 సినిమాలు విడుదల అయ్యాయి సత్యదేవ్ జీబ్రా మంచి రెస్పాన్స్ అందుకుంది. ఇక 2024 చివరిలో.. అంటే డిసెంబర్ లో 12 చిత్రాలు రిలీజ్ అయ్యాయి – వీటిలో అల్లు అర్జున్ సుకుమార్ ల పుష్ప 2 – 1400 కి పైగా కలెక్షన్స్ కొల్లగొట్టి వావ్ అనిపించింది.

### 2024 ఏ స్టార్‌కి కలిసొచ్చింది ?

### ఈ ఇయర్ లో ఏ స్టార్ ఎన్ని ఫ్లాప్ లు మూటగట్టుకున్నారు ?

### ఈ ఇయర్ అస్సలు ఒక్క సినిమా కూడా రిలీజ్ చెయ్యకుండా ఫాన్స్‌ని ఆడియన్స్‌ని డిస్సపాయింట్ చేసిన స్టార్‌లు ఎవరు?

విక్టరీ హీరో వెంకటేష్ సైంధవ, రవితేజ ఈగల్ , మిస్టర్ బచ్చన్ , గోపీచంద్ భీమా , విశ్వాసం , వరుణ్ తేజ్ – ఆపరేషన్ వాలెంటైన్ , మట్కా , రామ్ – డబల్ ఇస్మార్ట్ , విజ్జయి దేవరకొండ – ఫామిలీ స్టార్ , రాజ్ తరుణ్ – పురుషోత్తముడు , తిరగబడ్డారు సామి , భలే ఉన్నాడే , శ్రీ విష్ణు – ఓం భీం బుష్ , స్వాగ్, విశ్వక్సేన్ – మెకానిక్ రాఖీ








లాంటి ఫ్లాప్ లు మూటగట్టుకున్నారు. సుహాస్ తనకు వచ్చిన ప్రత్యేకమైన క్రేజ్ ని కాష్ చేసుకునే ప్రయత్నంలో చేసిన మూడు సినిమాలు అంతగా ఆదరణకు నోచుకోలేదు.

### 2024లో ఒక్క సినిమా కూడా రిలీజ్ చెయ్యని హీరోల లిస్ట్

మెగాస్టార్ చిరంజీవి, బాలకృష్ణ, రాంచరణ్ లాంటి టాప్ స్టార్స్ ఉన్నారు . ఇక నెక్స్ట్ బంచ్ అఫ్ హీరోలలో ముందుగా వచ్చే హీరో నాగ చైతన్య – అయన ఈ ఇయర్ ఒక్క మూవీ కూడా రిలీజ్ చెయ్యలేదు , అయన తండేల్ సినిమా 2025 ఫిబ్రవరి 7 న రిలీజ్ కానుంది . హీరో నితిన్ రాబిన్ హుడ్ కూడా 2025 కి పోస్ట్ పోన్ అయింది – అడవి శేష్ నెక్స్ట్ ఇయర్ –జి 2 , డెకాయిట్ మూవీస్ తో అలరించడానికి రెడీ అవుతున్నాడు. 2024 లో ఒక్క సినిమా



కూడా రిలీజ్ చెయ్యని స్టార్ ల లిస్ట్ లో కళ్యాణ్ రామ్ , నాగ సౌర్య, బెల్లంకొండ శ్రీనివాస్, నవీన్ పోలిశెట్టి, అఖిల్, తదితరులు చేరిపోయారు.

### 2024 లో టాలీవుడ్ కి మెమరబుల్ మూమెంట్స్...

ఈ ఇయర్ లో తెలుగు చిత్ర పరిశ్రమలో జరిగిన అపశ్రుతులు ఏంటి...

2024లో ఆనందకరమైన సందర్భాలలో ఎన్టీఆర్ వజ్రోత్సవం ప్రథమ స్థానం సంపాదించుకుంది. ఎన్టీఆర్ తొలిచిత్రం మన దేశం 1949 నవంబర్ 24 న రిలీజయింది – ఆ శుబారంభానికి 75 ఇయర్స్ కంప్లీట్ అయ్యాయి – ఈ







సందర్భంగా ఒక చక్కని వేడుక నిర్వహించారు – ఈ వేడుకలో భాగంగా సీనియర్ జర్నలిస్ట్ భగీరథ రచించిన తారకరామం పుస్తకావిష్కరణ జరిగింది . ఇదే సంవత్సరం హీరో బాలకృష్ణ తన సినీ ప్రస్థానం 50 వసంతాలు పూర్తి చేసుకున్నారు . ఈ సందర్భంగా చక్కని వేడుక నిర్వహించారు.

ఇవి కాక నాగ చైతన్య – శోభిత ధూళిపాళ పెళ్లి , బాయ్ ఫ్రెండ్ తో కీర్తి సురేష్ మ్యారేజ్ సంతోషాన్ని పంచాయి.

ఈ ఏడాది పలు వివాదాలు టాలీవుడ్‌ను కుదిపివేశాయి. అల్లు అరెస్ట్ నుంచి జానీ మాస్టర్ నేషనల్ అవార్డ్ రద్దు వరకు పలు సంఘటనలు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి.

పుష్ప 2 అరెస్ట్ చేయడం హాట్ టాపిక్‌గా మారింది. పుష్ప 2 పెయిడ్ ప్రీమియర్స్ సందర్భంగా హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర వద్ద జరిగిన తొక్కిసలాటలో ఓ మహిళా అభిమాని మృతి చెందింది. ఈ ఘటనకు సంబంధించి అల్లు అర్జున్‌పై పోలీసులు కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. బెయిలు ఇచ్చినా – చెంచల్ గూడా జైల్లో ఒక రాత్రి ఉండాల్సి వచ్చింది.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144